


న్యూస్-9 ®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 147 | వెల : 4 | సోమవారం 12 మే 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12



## ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్:మే11:** తెలంగాణలో టిజి ఎప్‌సెట్ 20 25 ఫలితాల విడుదల చేశారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేశారు. ఎప్‌సెట్ లో విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితా నేరుగా వారి సెల్‌ఫోన్లకు పంపించారు. ఏప్రిల్ 29 నుంచి ఈ నెల 4వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో ఎప్‌సెట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఇంజనీరింగ్ విభాగం పరీక్షలకు 2,07,190 మంది విద్యార్థులు హాజరుకాగా, అగ్రికల్చర్, ఫార్మా విభాగం పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 81,198 మంది విద్యార్థులు హాజరయ్యారు.

# పిఓకెపై మోడీ సంచలన వ్యాఖ్యలు..

## - జెడి వాన్స్‌కు ప్రధాని స్పష్టం



**న్యూఢిల్లీ:మే11:** పాకిస్తాన్ మళ్లీ దాడి చేస్తే.. భారత్ ప్రతిస్పందన మరింత వినాశకరమైనదిగా, బలంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్‌తో చెప్పినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలను తగ్గించే ఒప్పందంపై జరిగిన చర్చల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆదివారం జెడి వాన్స్ ఫోన్ చేసి మాట్లాడారు.పాకిస్తాన్ భారతదేశంపై దాడి చేస్తే, ఈసారి మరింత బలంగా దాడి చేస్తామని మోడీ చెప్పినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కాశ్మీర్‌పై భారత్ వైఖరి స్పష్టంగా ఉందని, పాకిస్తాన్ నుండి పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకె) తిరిగి తీసుకురావడం మాత్రమే మిగిలి ఉందని ప్రధాని తెలిపారు. భారత్-పాకిస్తాన్ మధ్య ఎవరూ మధ్యవర్తిత్వం వహించాలని మేం కోరుకోవడం లేదని.. ఆపరేషన్ సిందూర్ ముగియలేదని చెప్పారు. పాకిస్తాన్ కాల్పులు జరపకపోతే, భారత్ కూడా సంయమనం పాటిస్తుందని ప్రధాని, జెడి వాన్స్ తో చెప్పినట్లు తెలుస్తోంది.



## ఘోర ప్రమాదం

### - లోయలో పడ్డ బస్సు.. 21 మంది దుర్మరణం

**/కొలంబో:మే11:** శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. కోట్మలేలోని కరండీ ఎల్లా నుంచి 78 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తు లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోగా.. 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్లడం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనస్థలికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిని చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తీసుకువెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచానికి సందేశం ఇచ్చాం: యోగి



## సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ దుష్ప్రచారం: హరీష్ రావు





## భారత్-పాకిస్థాన్ మధ్య మరోసారి శాంతి చర్చలు

**న్యూఢిల్లీ:మే11:**పహల్గామ్ ఉగ్రవాడికి ప్రతీకరంగా భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ దాడి తర్వాత ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. అయితే అమెరికా కలుగజేసుకొని రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిర్చింది. అయినప్పటికీ పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మార్చుకోలేదు. సరిహద్దుల వెంబడి కాల్పులు ప్రారంభిచది. వీటిని భారత్ సమర్థవంతంగా తిప్పకొడుతోంది.అయితే ఈ క్రమంలో కాల్పుల విరమణ, తదనంత పరిస్థితిపై భారత్, ఫాకిస్థాన్ మధ్య చర్చలు జరుగనున్నాయి. సోమవారం మధ్యాహ్నం మధ్యాహ్నం 12 గంటలకు హాట్‌లైన్‌లో ఇరుదేశాల డిజిఎంఒలు మాట్లాడు కోనున్నారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, వాటిని తగ్గించేకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఈ కాల్‌లో మాట్లాడుకోనున్నారు.

# ఆపరేషన్ సిందూర్‌పై చర్చ పెట్టాలి..

## - ప్రధానికి రాహుల్, ఖర్గే లేఖ



**న్యూఢిల్లీ:మే11:**పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖలు రాశారు. పహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్ వంటి అనేక అంశాలపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించాలని ప్రధాని మోడీని కోరారు."తాజా పరిణామాల దృష్ట్యా, పహల్గామ్ ఉగ్రవాదం, ఆపరేషన్ సిందూర్, మొదట వాషింగ్టన్ డిసి నుండి, తరువాత భారత్, పాకిస్తాన్ ప్రభుత్వాలు కాల్పుల విరమణ ప్రకటనలు చేయడం, ఆ తర్వాత పరిస్థితులపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలనే అన్ని ప్రతిపక్ష పార్టీల ఏకగ్రీవ

వివరాలు 2లో

# ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకే ఆపరేషన్ సిందూర్: డిజిఎంఓ



**/న్యూఢిల్లీ:మే11:** ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించినట్లు డిజిఎంఓ రాజీవ్ ఘాయ్ తెలిపారు. ఆదివారం ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ సంయుక్త మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ ఘాయ్ మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబసభ్యుల ఆవేదనను దేశం మొత్తం చూసిందని.. ప్రతీకారంగా ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేశామని చెప్పారు. ఉగ్రవాద శిబిరాలను మాత్రమే టార్గెట్ చేశామని.. అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ లాంటివారికి శిక్షణ ఇచ్చిన ప్రాంతాలపై దాడి చేశామని తెలిపారు."ఉగ్రవాద శిబిరాలపై దాడిని వీడియో తీసి విడుదల చేశాం. 9 ఉగ్రవాద శిబిరాల్లో వంద మందికిపైగా ఉగ్రవాదులు చనిపోయారు. పాకిస్తాన్ మాత్రం సామాన్యులు, ప్రార్థనా స్థలాలు, స్కూళ్లను టార్గెట్ చేసింది. నిన్న పాక్ డిజిఎంఓ నాతో మాట్లాడి కాల్పుల విరమణకు ప్రతిపాదిం చారు. కాల్పుల విరమణ అంగీకారం కుది రాక కూడా నిన్న రాత్రి పాక్ ఉల్లంఘనలకు పాల్పడింది. దానిపై పాక్ డిజిఎంఓ వివరణ అడిగాం.. మరోసారి కాల్పుల విరమణను ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇవాళ కనుక పాక్ దాడులకు దిగితే.. వాటిని ఎదుర్కొనేందుకు ఫ్రీహ్యాండ్ ఇచ్చారు" అని రాజీవ్ ఘాయ్ తెలిపారు.



## సుపరిపాలనలో సాంకేతికత పరివర్తన శక్తిని పెంపొందిస్తున్నాం: చంద్రబాబు

**/అమరావతి:మే11:** సాగు నుంచి ఎఐ వరకు.. సాంకేతికత జీవితాలను మారుస్తోందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. సుపరిపాలనలో సాంకేతి కత పరివర్తన శక్తిని పెంపొందిస్తున్నామని సిఎం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా ఆవిష్కరణ స్ఫూర్తి కొనసాగిస్తామని చెప్పారు. ఆవిష్కరణలు పురోగతికి ఇంజిన్.. మానవాళి సాంకేతికత దాని ఇంధనమని తెలియజేశారు. మానవాళి అతిపెద్ద సవాళ్లను పరిష్కరిస్తోందని, క్వాంటం వ్యాలీతో సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం: రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ:మే11:**ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు గట్టి జవాబు ఇచ్చామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆదివారం ఉత్తర్ ప్రదేశ్ లో బ్రహ్మోస్ తయారీ యూనిట్ ను రాజ్‌నాథ్ సింగ్ వర్చువల్ గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నామని చెప్పారు. కేవలం పాకిస్తాన్ సరిహద్దే కాదు.. రావల్పిండి పైనా దాడి చేశామన్నారు. బ్రహ్మోస్ క్షిపణితో శత్రువుకు మన శక్తిని తెలియజేశామని అన్నారు. 40 నెలల్లోనే బ్రహ్మోస్ ప్రొడక్షన్ యూనిట్‌ను పూర్తి చేశారని ఇంత తక్కువ సమయంలో ఈ యూనిట్ సిద్ధం చేసిన వారికి అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు.కాగా.. దాదాపు

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆపరేషన్ సిందూర్‌పై చర్చ పెట్టాలి..

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థనను లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు ఇప్పటికే మీకు మళ్ళీ లేఖ రాశారు. రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడిగా, నేను ఈ అభ్యర్థనకు మద్దతుగా లేఖ రాస్తున్నాను" అని మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు."పహల్గామ్ ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సిందూర్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదట ప్రకటించిన కాల్పుల విరమణ గురించి ప్రజలు, ప్రజా ప్రతినిధులు చర్చించడం చాలా ముఖ్యం. ఇది రాబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి మన సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించడానికి కూడా ఒక అవకాశం అవుతుంది. మీరు ఈ డిమాండ్‌ను త్వరగా పరిశీలిస్తారని నేను విశ్వసిస్తున్నాను" అని రాహుల్ గాంధీ అన్నారు.కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత ఆర్మీ దాడి చేసింది. తర్వాత పాకిస్తాన్ భారత్ పై దాడులు చేసింది. భారత్ ఆర్మీ కూడా తిరిగి దాడులు చేసింది. అనంతరం కాల్పుల విరమణకు ఇరుదేశాలు అంగీకరించిన సంగతి తెలిసిందే.ద

## ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచానికి సందేశం ఇచ్చాం: యోగి



/లక్నో మే11: ఆపరేషన్ సింధూర్ వేళ అందరూ బ్రహ్మోస్ శక్తిని చూసుంటారు అని యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. ఆదివారం లక్నోలో బ్రహ్మోస్ క్షిపిణి తయారీ కేంద్రం ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నిరు. ఈ కేంద్రాన్ని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. అనంతరం యోగి మాట్లాడుతూ.. బ్రహ్మోస్ శక్తి గురించి తెలియాలి అంటే.. పాక్ ప్రజలను ఆడగాలని చమత్కరించారు.ఏ ఉగ్రదాడినైనా.. యుద్ధ చర్యగా పరిగణిస్తామని ప్రధాని ప్రకటించిన విషయాన్ని యోగి గుర్తు చేశారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా అణచివేసే వరకూ సమస్య పరిష్కారం కాదని అన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలంటూ.. మోదీ నాయకత్వంలో అందరూ ఏకగ్రీవంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి భారత్ సందేశం ఇచ్చిందని పేర్కొన్నారు.

## సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ దుష్ప్రాచారం: హరీష్ రావు



/హైదరాబాద్:మే11: సీతారామ ప్రాజెక్టుకు జలవనరుల సంఘం అనుమతులు ఉన్నాయని బిఆర్ ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. అబద్ధాలతో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందని, అదే అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని హరీష్ రావు ధ్వజమెత్తారు. సీతారామ ప్రాజెక్టుపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్య లను ఆయన ఖండించారు. సీతారామ ప్రాజెక్టు పై కాంగ్రెస్ దుష్ప్రాచారం చేస్తుందని, ఉత్తమ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బిఆర్ ఎస్ హయా ంలోనే 90 శాతం పనులు పూర్తి చేశామని హరీష్ రావు పేర్కొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం: రాజ్‌నాథ్ సింగ్

(మొదటి పేజీ తరువాయి)

రూ.300 కోట్ల ఖర్చుతో బ్రహ్మోస్ ప్రొడక్షన్ యూనిట్ ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికోసం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఉచితంగా 80 హెక్టార్ల స్థలాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగీ మాట్లాడుతూ.. బ్రహ్మోస్ క్షిపణి పనితీరు ఎలా ఉంటుందో పాకిస్తాన్‌ను అడగండని చమత్కరించారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి భారత్ సందేశం ఇచ్చిందని చెప్పారు.



# విద్యుత్ షాక్ తో ఇద్దరు దుర్మరణం


జడ్చర్ల,మే11: విద్యుత్ షాక్‌తో ఇద్దరు దుర్మరణం పాలైన ఘటన ఇది. వ్యవసాయ పొలంలో కరెంట్ స్తంభాలు పాతుతుండగా విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ ఘటన జడ్చర్ల మండల పరిధిలోని కావేరమ్మ పేటలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. కావేరమ్మపేటకు చెందిన రైతు ఆంజనేయులు తన వ్యవసాయ పొలంలో విద్యుత్ స్తంభం కింద పడడంతో రైతు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. విద్యుత్ స్తంభా ల మరమ్మతు కోసం ప్రైవేట్ కరెంట్ ఉద్యోగి అయిన బండమీద పల్లి గ్రామానికి చెందిన మనీష్ కుమార్ విద్యుత్ స్తంభాలను మరమ్మతులు చేస్తున్నాడు. అతడికి సహాయం చేద్దామని రైతు ఆంజనేయులు ట్రాక్టర్ దగ్గరకు వెళ్ళాడు. ఈ క్రమంలోనే వీరు సరి చేస్తున్న స్తంభానికి విద్యుత్ సర ఫరా కావడంతో రైతు ఆంజనేయులుతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగి అయిన మనీష్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందారు. అదే సమయంలో అక్క డే ఉన్న ఇరుగు పొరుగు



వ్యవసాయ పొలాల రైతులు ట్రాక్టర్‌ను ముట్టుకునే క్రమంలో వారికి అర్థింగ్ రావడంతో వాళ్లు వదిలించుకొని చూసే లోపే ఇద్దరు కింద పడిపోయారని ప్రత్యక్ష సాక్షులైన రైతులు

వెల్లడించారు.కాగా విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేసిన గాని మరమ్మతు చేస్తున్న విద్యుత్ స్తంభాలకు విద్యుత్ సరఫరా ఎలా అవుతుందని మృతుల కుటుంబ సభ్యులు, స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే రెండు ప్రాణాలు బలి అయ్యాయని ఇలాంటి పనులు విద్యుత్ శాఖ అధికారులతో పాటు కాంట్రాక్టర్ దగ్గరుండి చేయించాల్సింది పోయి ఇష్టానుసారంగా వ్యవహరించడం ద్వారానే ఈ ఘటన చోటుచేసుకుందని స్థానికులు ఆరోపించారు. ఈ విష యం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ సరఫరా గల కారణాలను ప్రమాదం జరిగిన తీరును పంచనామా నిర్వ హించారు. కాగా ఈ ఘటన జరిగి రెండు గంటలైనా కూడా విద్యుత్ శాఖ అధికారులు ఘటనా స్థలానికి రాకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి రెండు ప్రాణాలు బలి రావడంతో పాటు రెండు కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చింది.

# ఈ నెల 13న పాలిసెట్ పరీక్ష



హైదరాబాద్:మే11:రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం(మే 13) పాలిటెక్నిక్ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ -2025కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులలో హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట పెన్సిల్, ఏరాజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని, వ్యవసాయం, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని తెలిపారు.

## మురళీనాయక్ కుటుంబానికి రూ. 50 లక్షల ఆర్థిక సాయం: పవన్ కళ్యాణ్



/అమరావతి:మే11: మురళీనాయక్ కుటుంబానికి వ్యక్తిగత సాయం చేస్తానని ఎపి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చానన్నారు. మురళీనాయక్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. మురళీ నాయక్ పార్థివదేహానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ నివాళు లర్పించారు. అనంతరం మురళీ నాయక్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మురళీనాయక్ కుటుంబానికి రూ. 50 లక్షల ఆర్థిక సాయం చేస్తానని తెలిపారు. మురళీనాయక్ కుటుంబానికి ఐదెకరాలు, 300 గజాల ఇంటి స్థలం కేటాయించామని, మురళీనాయక్ కుటుంబానికి రూ.25 లక్షల వ్యక్తిగత సాయం చేస్తానని పవన్ హామీ ఇచ్చానని తెలియజేశారు. మురళీ కుటుంబానికి ఎలాంటి సాయం కావాలన్నా 3 పార్టీలు సిద్ధమని అన్నారు. మురళీ నాయక్ కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## లైక్స్ కోసం ప్రాణాలతో చెలగాటమా..: సజ్జనార్ సీరియస్



/హైదరాబాద్:మే11: సోషల్‌మీడియాలో లైక్స్, వ్యూస్ పెంచుకొనేందుకు ఎంత పిచ్చి పని చేయడానికైనా.. వెనుకాడటం లేదు కొందరు నెటిజన్లు. లైక్స్, వ్యూస్ మోజులో పడి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చాలానే జరిగాయి. లైక్స్ కోసం సాహసాలు చేయవద్దని చెప్పినా.. కొందరు ఆ మాటలను పెడచెవిన పెడుతున్నారు. తాజాగా ఇలాంటి ఓ వీడియోని ఆర్టిసి ఎండి సజ్జనార్ 'ఎక్స్' పోస్ట్‌లో పోస్ట్ చేశారు.ఈ వీడియోలో ఓ యువకుడు ట్రైన్ వస్తుండగా.. పట్టాల మధ్యలో పడుకొని ఆ రైలు వెళ్లిపోయాక లేస్తాడు. పైకి లేచి ఏదో ఘన కార్యం సాధించిన వాడిలా కేకలు వస్తాడు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. దీన్ని షేర్ చేసిన సజ్జనార్ "ఫేమస్ కోసం ఇలా ప్రాణాలతో చెలగాటం ఆడటం పిచ్చితనం! సోషల్ మీడియాలో వ్యూస్, లైక్స్ కోసం విలువైన ప్రాణాలను పణంగా పెట్టాలా!? ఏదో ఘనకార్యం వెలగబెట్టినట్లు ఆ పట్టరాని సంతోషం ఎందుకు.. ఇలాంటివి మీకు సరదాగా అనిపించొచ్చు.. కానీ జరగరాని ప్రమాదం జరిగితే ఏమవుతుందో ఆలోచించండి" అంటూ పోస్ట్ చేశారు.

## జీవన్ రెడ్డినే అసలైన కాంగ్రెస్ వాది.. మంత్రి దామోదర రాజనర్సింహ సంచలన వ్యాఖ్యలు

జగిత్యాల :మే11: కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అని, అసలైన కాంగ్రెస్ వాది ఆయనే అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.రెండు రోజుల జగిత్యాల జిల్లా పర్యటన నిమిత్తం శనివారం రాత్రి ధర్మపురి విచ్చేసిన మంత్రి రాజనర్సింహ్ ఆదివారం ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్య సేవలు, ఆసుపత్రుల బలోపేతంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికి ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్‌లతో కలిసి మంత్రి రాజానర్సింహ చేరుకొని కొంత సేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా విలేకరులు జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల మధ్య వార్ నడుస్తుందన్న ప్రశ్నలకు మంత్రి రాజానర్సింహ సమాధానమిస్తూ మేము జీవన్ రెడ్డి అన్న శిష్యులం, ఆయన కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కు, పెద్ద అసెట్ అంటూ వ్యాఖ్యానించారు. అసలు, సిసలైన కాంగ్రెస్ వాది జీవన్ రెడ్డి, మేము ఆయన శ్రేయోభిలాషులం. పార్టీలో అందరికంటే సీనియర్ నాయకులు, పార్టీకి మంచి సలహాలు, సూచనలు ఇస్తారు. మంచి ఆలోచనపరుడని జీవన్ రెడ్డి గురించి మంత్రి రాజానర్సింహ మాట్లాడారు. మేము ఆయన కంటే పార్టీలో జూనియర్లమని స్పష్టం చేశారు. జీవన్ రెడ్డి గురించి పార్టీ ఆలోచిస్తుందని, ఆయనకు మంచి జరగాలనే ప్రయత్నం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, నక్క జీవన్, రఘువిర్ గౌడ్, గుండా మధు, గిరిధర్, బొల్లి శేఖర్, నాగరాజు, తదితరులున్నారు.



## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరిస్తాం: సీతక్క

/హైదరాబాద్:మే11: పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రీ సీతక్క, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. సీతక్క మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం అందరికీ తెలుసునని, ప్రభుత్వ పథకాలను కార్యదర్శులు ప్రజల దగ్గరకు చేర్చాలని సూచించారు. గతంలో గ్రామాలలో విఆర్ఎ, విఆర్ఒలు ఉండేవారని, వాళు చేసే పనులు కూడా పంచాయతీ కార్యదర్శులపై పడడంతో పని ఒత్తిడి పెరిగిందన్నారు. పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరిస్తామని, కొంచెం సమయం పడుతుందని సీతక్క తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖలో చిక్కులు ముడులు లేకుండా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నెలలో రెండో, నాలుగో శుక్రవారం అధికారులతో సమావేశాం ఏర్పాటు చేస్తామని సీతక్క వివరించారు. ఈ నెల 25 వరకు రెగ్యులరైజేషన్, ప్రమోషన్, నాలుగు సంవత్సరాల సర్వీసు గురించి అధికారులతో తాము చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు - కాంగ్రెస్ పార్టీ కీ ఉపాధి అడ్డాలు

**మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్**



**ఖానాపూర్, మే 11,(న్యూస్ 9):** ఖానాపూర్ మండలంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోల పట్టి రైతుల పొట్ట కొడుతున్నారు అనిమాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గతంలో గత ప్రభుత్వ హయాంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అర్హత గల సొసైటీ ద్వారా,ఎఫ్ పి ఓ, పరపతి సంఘాలకు ద్వారా వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను కేటాయించడం జరిగేవి.కానీ నేడు అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు వారంలో సంఘం పేరు పెట్టి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సిఫారసు లెటర్ తో జిల్లా స్థాయి అధికారులపై ఒత్తిడి తెచ్చి, కొనుగోలు సెంటర్ల పేరుతో మిల్లర్లతో కుమ్మక్కై రైతులను తరుగు పేరుతో మోసం చేస్తున్నారు. అందుకు నిదర్శనం ఐదుగురు బాలు తండా రైతుల వరి ధాన్యం ను ,సెంటర్ ఇన్చార్జీలు నాలుగు కిలోలు అదనంగా తూకం వేసేటట్టుగా బలవంతం పెట్టి సంఘం లెటర్ హెడ్ పై 44 కిలోలకు బలవంతంగా రైతుల ద్వారా సంతకాలు పెట్టించుకున్నారు.
ఈ విషయంపై తండాలోని స్థానిక రైతులు న్యాయం జరగక మమ్మల్ని సంప్రదించడం కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసాలకు నిదర్శనమని చెప్పారు. ఈ విషయం ఎంక్వేరికై మిల్లులలో అధికారులు రావడం జరిగింది.సహకార సంఘాలు, ఎఫ్ పి ఓ ల లో ఉన్నటువంటి కార్యవర్గాన్ని బెదిరించి సంఘాన్ని కాంగ్రెస్ పార్టీ అనుకూల వర్గాన్ని కార్యవర్గంగా పెట్టుకొని కొనుగోలు సెంటర్ సాంక్షన్ చేసుకొని రైతులను తరుగు పేరా దోపిడీ చేస్తున్నారు.వ్యాపారం చేసే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడికి కొనుగోలు సెంటర్, మండల పార్టీ అధ్యక్షుడికి కొనుగోలు సెంటర్, యూత్ నాయకుడికి కొనుగోలు సెంటర్, గ్రామ పార్టీ అధ్యక్షులకు కొనుగోలు సెంటర్ మంజూరు చేసి రైతుల కడుపు కొట్టి కార్యకర్తలకు జేబు నింపుతున్న స్థానిక ఎమ్మెల్యే.అర్హత గల సహకార సంఘాలకు, మ్యాక్స్ కి, ఎఫ్ పి ఓ సాంక్షన్ చేయకుండా అధికార పార్టీ నాయకులకు కట్టబెట్టి దోచుకోమని గ్రామాలపై వదిలేయడం ఎమ్మెల్యే కు రైతుల గోస తగులుతుందన్నారు. రైతుల పండించిన వరి ధాన్యాన్ని త్వరగా కొనుగోలును వేగవంతం చేసేటట్టు స్థానిక అధికారులు రైతులకు సహకరించాలన్నారు . ఇట్టి కొనుగోలు సెంటర్ల పై జిల్లా యంత్రాంగం స్పందించి అర్హత లేని సంఘాలను వెంటనే రద్దు చేస్తూ అర్హత గల సంఘాలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్కే మౌలానా, పరుచూరి నరేంద్ర, రెడ్డి నాగార్జున రెడ్డి, ఆబోతు అశోక్, బుస అశోక్, బంధారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బి.సి. చైతన్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా వంగ అరుణ్ కుమార్ గౌడ్ నియామకం



**హైదరాబాద్, మే 11(న్యూస్ 9):** బి.సి. చైతన్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా వంగ అరుణ్ కుమార్ గౌడ్‌ను నియమించినట్లు జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాదులోని బి.సి. సాధికారత సంస్థ భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రాష్ట్ర అధ్యక్షులు వంగ అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బి.సి.లను చైతన్య పరిచి బలమైన బి.సి. ఉద్యమం నిర్మిస్తామని అన్నారు. ఐక్య ఉద్యమాల ద్వారానే బి.సి.లు సామాజికంగా, విద్య, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందగలరని ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం జనగణనలో బి.సి. కుల గణన చేపడతామని ప్రకటించడాన్ని బి.సి. చైతన్య వేదిక స్వాగతిస్తోందని ఆయన తెలిపారు. అలాగే, కులగణనకు సంబంధించి స్పష్టమైన రూట్ మ్యాప్ విడుదల చేయాలని కేంద్రాన్ని కోరారు. తెలంగాణ అసెంబ్లీ విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని, కేంద్ర ప్రభుత్వం దానిని 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ విరుద్ధమైన ఈ.డబ్ల్యూ.ఎస్. రిజర్వేషన్‌ను రాష్ట్రంలో రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్‌తోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో కూడా బి.సి.లకు 42% రిజర్వేషన్ చట్టం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బడ్జెట్‌లో 42% నిధులు కేటాయించాలని, నామినేటెడ్ పదవుల్లో 42% బి.సి.లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్ట సభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ చట్టంలో బి.సి. మహిళలకు సబ్-కోటా కావాలని కేంద్రాన్ని కోరారు. మహాత్మ జ్యోతిబా పూలే సినిమాను సెన్సార్ పేరుతో అడ్డుకోవడం ఆక్షేపణీయమని, బహుజనులు కుటుంబ సమేతంగా సినిమా చూడాలని పిలుపునిచ్చారు. జ్యోతిబా పూలేకు 1888 మే 11న 'మహాత్మ' బిరుదు ఇచ్చారని గుర్తు చేశారు. మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే దంపతులకు 'భారత రత్న' ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. తనను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించిన జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్‌కు వంగ అరుణ్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శులు సింధూ నాగేశ్వర రావు యాదవ్, తన్నీరు రమణయ్య, కుడిపుడి ఉమామహేశ్వర రావు, బి.సి. మేధావుల వేదిక నాయకులు అక్కల బాబు గౌడ్, ప్రజా కవి జన జ్వాలా రాధా కృష్ణ, బి.సి.సి.ఇ. కార్యదర్శి ఇంద్రవెల్లి రమేశ్, బి.ఎస్.ఐ. నాయకులు డివివి సత్య నారాయణ, లాలు నాయక్, రేణుక, దీపాదేవి, ధనుంజయ చారి, వాసంశెట్టి శ్రీనివాస్, వల్లేపు వెంకటేష్, కొప్పుశెట్టి వెంకటేశ్వర రావు, వీరంకి ఆంజనేయులు గౌడ్, బి.సి. చైతన్య వేదిక నాయకులు ఆంజనేయులు గౌడ్, సోమ భాస్కర్, విద్యార్థి నాయకులు ఎలగాని వెంకటేష్, రాజశేఖర్ గౌడ్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్మ సత్యనారాయణ సన్మానించిన పూర్వ విద్యార్థులు



**11 మే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్**
నేను 27 సంవత్సరముల క్రింద మంజీరా హై స్కూల్ టీచర్ గా పని చేశాను. 1999-2000 సంవత్సరం బ్యాచ్ నా స్టూడెంట్స్ 25 సంవత్సరాలు పూర్తి అయినందుకు,సిల్వర్ జూబ్లీ వేడుకలు చేశారు. నా స్టూడెంట్స్ నాకు చిరు సత్కారము చేశారు.

# బీద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన యువజన నాయకుడు నెల కంటి రామ్



**11 మే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్:** మల్లికార్జున నగర్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన పైడి రాజయ్య కూతురు పైడి శ్రావణి వివాహానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నెలకంటి రామ్ వారికి పదివేలు రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పంజా ఆంజనేయులు, వికాస్, వాణి తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో జవాన్ల విజయం కోసం ప్రత్యేక పూజలు



**దమ్మాయిగూడ, మే 11(న్యూస్ 9):** పాకిస్థాన్‌తో పోరాడుతున్న భారత జవాన్ల విజయం కోసం, అలాగే అమరులైన జవాన్ల ఆత్మశాంతి కోసం దమ్మాయిగూడ ఓల్డ్ విలేజ్‌లోని సీతారామ శివాంజనేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు బాపి రెడ్డి ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు మోర నాగ మల్లారెడ్డి, సీనియర్ నాయకులు భరత్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రశాంతి, గోవర్ధన్, శ్రావణ్, బలరాం సింగ్, సురేష్, శాంతి, ఆంజనేయులు, శ్రీపాల్ రెడ్డి, అర్జున్ చారి, సాయికుమార్, చక్రపాణి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈతకోట జెడ్పిపాఠశాలలో 2001-2002 సంవత్సరంలో చదువుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**రావులపాలెం :** 23 సంవత్సరాల తర్వాత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుని అపూర్వ కలయికతో ఆనాటి రోజులను గుర్తు చేసుకున్న విద్యార్థులు. రావులపాలెం జెడ్పి పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఆదివారం నాడు ప్రధానోపాధ్యాయులు కె ఎస్ వి కృష్ణారెడ్డి అధ్యక్షతనతో 2001-2002 టెన్త్ బ్యాచ్‌పూర్వం విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశాన్ని నిర్వహించుకున్నారు పదోతరగతి చదువుకున్న విద్యార్థులు అందరు గెట్ టు గెదర్ తో పూర్వ విద్యార్థులందరు పాఠశాల వేదికగా కలిశారు 2001-02 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు 23 సంవత్సరాల తరువాత గెట్ టు గెదర్ అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుని ఉదయం నుండి సాయంత్రం వరుకు పూర్వ విద్యార్థులు కలయికలతో ఒకరిని ఒకరు పలకరించుకుని చదువుకున్న ఆరోజులను ఆనాటి విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు ఒక్కొక్క రంగంలో రాణిస్తూ ఈ కలయికతో ఆనందంగా అప్పుడు చదువుకున్న రోజులను అనుభవాలను పంచుకున్నారు విద్యను నేర్పిన తమ గురువులయిన అప్పన శాస్త్రిని , వీర వెంకట సత్యనారాయణ డ్రాయింగ్ మాస్టారుని పాఠశాల వేదికపై పూర్వ విద్యార్థులంతా కలిసి పాదాభివనందనాలతో నమస్కరించుకుని పూలమాలలను వేసి సాల్వాలతో ఘనంగా సత్కరించారు గురువులు విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకుని తమ ఆనందాలను వ్యక్తం చేసుకున్నారు

# చర్లపల్లి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి కృషి



**ఉప్పల్, మే 11(న్యూస్ 9):** చర్లపల్లి డివిజన్‌లోని రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ, కృష్ణ నగర్, ఎంఆర్‌ఆర్ కాలనీలలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలంలో నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జైళ్ల డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రాను కలిశారు. సౌమ్య మిశ్రా సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వారం రోజుల క్రితం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తాను కలవగా, ఆయన వెంటనే సౌమ్య మిశ్రాకు సమస్య పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు డప్పు గిరి బాబు, నేమూరి మహేష్ గౌడ్, ఎంకిర్యాల నర్సింహా, ఆనంద్ రాజు గౌడ్, పర్షు రామ్, సాయి బాబా కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఖానాపూర్, మే11, ( న్యూస్ 9)** ఖానాపూర్ మండల కేంద్రం లోని గ్రామం కొత్తూరు రంగాపురం పరిధిలో వారధి రైతు పొదుపు పరపతి మరియు మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంగం లి... ఆధ్వర్యంలో ఆదివారం కొనుగోలు కేంద్రం నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఖానాపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. గ్రామం కొత్తూరు రంగాపురం రైతులు ఎటువంటి ఇంబ్బందులు లేకుండా దళారులను నమ్మి మోస పోవద్దు, కాంగ్రెస్ ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి రూపాయలు 2320,౦500 రూపాయలు బోనస్ కల్పిస్తుంది. తెలిపారు వరి ధాన్యంలో మట్టి పెళ్లలు రాళ్లు చెత్తాచెదారం తేమ తాలు లేకుండా మిషన్ల ద్వారా శుభ్రపరచాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వరి ధాన్యము కొనుగోలు కేంద్రం సంగం అధ్యక్షులు గుగులోతు వెంకన్న,ఉపాధ్యక్షులు దొంతురబోయిన రవి, కార్యదర్శి,నాంచారి కుమారస్వామి, కోశాధికారి భూక్య వెంకన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగా సింగరుట్ల శ్రీలక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**కారంపూడి మండలం, పేటసన్నిగండ్ల పరిధిలోని సింగరుట్లలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం ఆదివారం కన్నుల పండుగా సాగింది. స్వామివారి దేవస్థానంలో ప్రత్యేక హోమం కార్యక్రమాలు చేపట్టారు.స్వామి వారి కళ్యాణం చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా ఇతర మండల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణంలో నిండిపోయింది. వివిధ ప్రాంతాల నుండి ప్రతి ఏటా వచ్చే భక్తులకు స్వామివారి కళ్యాణంలో పాల్గొనేందుకు ఆలయ అధికారులు అవకాశం కల్పించారు. అనంతరం స్వామి కళ్యాణం విశిష్టతను వివరిస్తూ, తెల్లవారుజామున వరకు మహోత్సవం సాగింది. అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయం ప్రాంగణంలో సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా 2009- 2010 పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్లో 2009 - 2010 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా విద్యార్థులు వివిధ రకాల స్థాయిలో ఉండటం మాకు చాలా గర్వకారణం ఉంది అని ఇంకా ముందు రోజుల్లో మరింత స్థాయికి ఎదిగేలా ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో 2009 - 2010 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెనుగాలులు!.. ఆ రెండు రోజులకు ఆరెంజ్ అలర్ట్..

**12, 13 తేదీల్లో 60 కి.మీ. వేగంతో వీచే ప్రమాదం**




**హైదరాబాద్ :** రాష్ట్రంలో పెనుగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.
సోమవారం, మంగళవారం రెండు రోజులు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే ప్రమాదం ఉందని పేర్కొంది. పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్టు జారీ చేసింది. సోమవారం సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో, మంగళవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఆరెంజ్ అలర్టు జారీ చేసింది.
ఆయా జిల్లాల్లో గంటకు 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. మిగతా జిల్లాల్లో 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. ఈదురుగాలులతో పాటు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాగా, శనివారం నుంచి నాలుగు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. సిటీలో రెండు రోజుల పాటు ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. గురువారం మూడు జిల్లాల్లో 41 డిగ్రీలకన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో 41.7, ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 41.2, సూర్యాపేట జిల్లా పెద్దవీడులో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 19 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకన్నా తక్కువగా నమోదయ్యాయి.

# భాదిత కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



**ములుగు :** ములుగు మండలం పందికుంట (భూపాల్ నగర్ ) కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ యాదగిరి తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల కోమల్ రెడ్డి అనారోగ్యం తో బాధపడుతుండగా వారిని



పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు ములుగు మండలం కొత్తూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రావు గారి తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది వాయుసేన కీలక ప్రకటన



**ఢిల్లీ :**పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని సైన్యం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ విషయంలో కేంద్రం నుంచి వచ్చే ఆదేశాలను తాము తూ.చ. తప్పకుండా పాటిస్తున్నట్లు తెలిపింది. అయితే.. ఈ క్రమంలో సోషల్ మీడియాలో వచ్చే వార్తలను విశ్వసించవద్దని, తామే దీనిపై బ్రీఫింగ్ ఇస్తామని సైన్యం ప్రకటించింది.వాస్తవానికి శనివారం సాయంత్రం 5 గంటల తర్వాత భారత్ పాక్ లు కాల్పుల విరమణ అవగాహనకు వచ్చినట్టు ఇరు దేశాలు ప్రకటించాయి. మరోవైపు తాము మధ్యవర్తిత్వం చేశామని.. ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని అగ్రరాజ్యం అమెరికా ప్రకటించింది. అయితే.. ఇది జరిగిన నాలుగు గంటల తర్వాత.. అనూహ్యంగా పాక్ వైపు నుంచి కవ్వింపులు ప్రారంభమయ్యాయి.ఈ నేపథ్యంలోనే స్పందించిన వాయుసేన... ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని తెల్లిపింది. అద్భుతమైన నైపుణ్యాలతో, అత్యంత కచ్చితత్వంతో తమకు అప్పగించిన బాధ్యతను పూర్తి చేసినట్లు పేర్కొంది. అయితే.. ఆపరేషన్స్ ఇంకా కొనసాగుతున్నందున అధికారికంగా వివరాలు వెల్లడిస్తామని.. అప్పటి వరకూ తప్పుడు సమాచారాని దూరంగా ఉండాలని ఎక్స్ లో పోస్ట్ పెట్టింది.ఇక, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. ఆదివారం ఉదయం 10 గంటలకు అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. భారత్ - పాక్ సరిహద్దుల వెంబడి ఉన్న ప్రస్తుత పరిస్థితులు.. అమెరికా జోక్యం.. భవిష్యత్తు వ్యూహాలు.. వంటి కీలక విషయాలపై వర్చించినట్లు తెలుస్తోంది. భారత సైన్యానికి ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన దరిమిలా.. ప్రధాని నిర్వహించిన సమావేశం కీలకంగా మారింది.అయితే.. దీనిలో ఏయే విషయాలు చర్చించారన్నది తెలియాల్సి ఉంది. మరోవైపు.. తాము సర్వసన్నద్ధంగా ఉన్నామని వైమానిక దళం అధికారులు కూడా ప్రకటించారు! అయితే.. మళ్లీ పాక్ కవ్వింపులకు పాల్పడినట్లు ఎక్కడా ఎలాంటి సంఘటనా తెరపైకి రాలేదు. ఏది ఏమైనా... కాల్పుల విరమణకు అంగీకరించామంటూనే ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని సైన్యం చెప్పడంపై మరింత స్పష్టత రావాల్సి ఉందని అంటున్నారు

## భారత్ చేతిలో చైనా క్షిపణి గుట్టు ఏమిటీ పీఎల్15 స్పెషల్




**పంజాబ్ :**భారత్ పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు ఉన్న ఈ నెల 8వ తేదీన పాకిస్థాన్ తన వద్ద ఉన్న జే-10, ఎఫ్-16, జేఎఫ్-17 యుద్ధ విమానాలను భారత గగనతంలోకి పంపింది. అయితే వాటన్నింటినీ భారత గగనతల రక్షణ వ్యవస్థ గాల్లోనే నిర్వీర్యం చేసింది! వీటి మధ్యలో భారత జెట్ లపైకి 'ఎల్-15ఈ' క్షిపణిని ప్రయోగి ంచింది. అయితే... దాని శకలాలు దొరికాయిఅవును... భారత్ లోని లక్ష్యాలపై దాడి చేయ డానికి చైనా తయారీ 'పీఎల్-15ఈ' దీర్ఘశ్రేణి క్షిపణి ఉపయోగించామని పాకిస్థాన్ వాయుసేన అంగీకరించింది. ఈ సమయంలో వీటికి సంబంధించిన క్షిపణి శకలాలు పంజాబ్ లో దొరికాయి. పైగా వీటిలో ఒక క్షిపణి.. ఏమాత్రం చెక్కుచెదరలేదన్నట్లుగా దొరికింది. దీంతో.. భారత భద్రతా బలగాలు దాన్ని స్వాధీనం చేసుకున్నాయి.ఇప్పుడు దాన్ని విడగొట్టి, ఇందులో వాడిన పరిజ్ఞానాల గుట్టును భారత్ ప్రత్యక్షంగా తెలుసుకోనుంది. వీటి సాయంతోనే రఫేల్, సుఖోయ్-30ఎంకేఐ వంటి భారత్ యుద్ధవిమానాలను కూల్చినట్లు పాకిస్థాన్ ప్రచారం చేసుకుంది. అయితే.. అదంతా పచ్చి అబద్ధమని, ఫేక్ ప్రచారమని భారత్ కొట్టిపారేసింది. భారత్ పడగొట్టిన క్షిపణిని, పాక్ రివర్స్ లో చెప్పుకుందని అంటున్నారుఏమిటీ పీఎల్-15 స్పెషల్?:పీఎల్-15 అనే దీర్ఘశ్రేణి అస్త్రాన్ని చైనాలోని 607 ఇనిస్టిట్యూట్ అభివృద్ధి చేసింది. చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ ఇండస్ట్రీ కార్పొరేషన్ దీన్ని ఉత్పత్తి చేస్తోంది. ఇందులో రెండు వేరియంట్లు ఉన్నాయి. అందులో ఒకదాని పేరు 'పీఎల్-15' కాగా.. మరికటి పీఎల్-15ఈ. ఇందులో పీఎల్-15ఇ ని పాకిస్థాన్ కు చైనా ఇచ్చింది. దీని రేంజ్ 145 కిమీ కాగా... పీఎల్-15 పరిధి 200 నుంచి 300 కిలోమీటర్లు.ఇక ధన ఇందనంతో నడిచే డ్యూయెల్ పల్స్ రాకెట్ మోటార్ కలిగి ఉన్న ఇవి.. ధ్వని కంటే సుమారు ఐదు రెట్లు అధిక వేగంతో దూకుకెళ్తాయి. వీటిలో 20 నుంచి 25 కిలోల హై ఎక్స్ ప్లోజివ్ ఫ్రాగ్మెంటేషన్ వార్ హెడ్ ఉంది. ఇది భారత్ లో ఉన్న "అస్త్ర", అమెరికాకు చెందిన "ఏఐఎం-120 అమ్రామ్" కు పోటీదారు అని చెబుతున్నారు.

## తెలంగాణ ఫలితాలు విడుదల టాపర్ ఎవరో తెలిస్తే షాక్




**హైదరాబాద్ :**విద్యార్థులకు అలెర్ట్. తెలంగాణ ఫలితాలు విడుదలయ్యాయి. ఎప్ సెట్ ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్.. తన నివాసంలో ఫలితాలు విడుదల చేశారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో సీట్ల భర్తీ కోసం తెలంగాణ ప్రభుత్వం ఎప్ సెట్ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. ఇక విద్యార్థులు ఎప్ సెట్ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు.తెలంగాణ ఎప్ సెట్ పరీక్షలు ఏప్రిల్ 29, 30 తేదీల్లో, మే 2, 3, 4 తేదీల్లో జరిగాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ఎంట్రాన్స్ పరీక్షను నిర్వహించారు. మే 2, 3, 4 తేదీల్లో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షను నిర్వహించారు. %జీమీఖ% ఆధ్వర్యంలో ఎప్ సెట్ పరీక్షలు జరిగాయి. సుమారు 3 లక్షల మంది విద్యార్థులు ఈఏపీ సెట్ పరీక్షలకు హాజరు అయినట్లు సమాచారం.ఇంజినీరింగ్ విభాగంలో ఏపీలోని మన్యం జిల్లా పార్వతీ పురానికి చెందిన పల్లా భరత్ చంద్ర 150.058 మార్కులతో రాష్ట్ర టాపర్ గా నిలిచాడు. ఆదివాసీల జిల్లా నుంచి వచ్చిన విద్యార్థి తెలంగాణ టాపర్ గా నిలవడంతో అతనికి ప్రశంసలు దక్కుతున్నాయి. రంగారెడ్డి జిల్లా శేరిలింగం పల్లికి చెందిన ఉడగండ్ల రామ చరణ్ రెడ్డి 148.284 మార్కులతో రెండో స్థానంలో నిలిచాడు. ఏపీలోని విజయనగరం జిల్లాకు చెందిన పమ్మిన హేమ సాయి సూర్య కార్తిక్ 147.085 మార్కులతో మూడో ర్యాంకు సాధించాడు. హైదరాబాద్ నాచారంకు చెందిన లక్ష్మీ భార్గవ్ మెండే నాలుగో ర్యాంకు, శేరిలి ంగంపల్లికి చెందిన మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్ ఐదో ర్యాంకు సాధించాడు.ఇక అగ్రికల్చర్ విభాగంలో మేడ్చల్ కు చెందిన సాకేత్ రెడ్డి పెద్దక్కగారి 141.688 మార్కులతో తొలి స్థానం సాధించాడు. కరీంనగర్ లోని వావిళ్ల రామ్ రెడ్డి నగర్ కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్యా 140.477 మార్కులతో రెండో ర్యాంక్ సాధించాడు. వరంగల్ కు చెందిన చంద్ర అక్షిత్ మూడో ర్యాంకు కైవసం చేసుకున్నాడు. వనపర్తి జిల్లా కొత్తకోటకు చెందిన పెద్దింటి రచ్చల సాయినంద్ కు నాలుగో ర్యాంకు వచ్చింది. మాదాపుర్ కు చెందిన బ్రాహ్మణి రెండ్లకు ఐదో ర్యాంకు వచ్చింది.

## కాణిపాకం వెళ్లే భక్తులకు బిగ్ అలర్ట్



**చిత్తూరు :**తెలుగు రాష్ట్రాల్లోని మహిమాన్విత క్షేత్రాల్లో ఏపీలోని చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం ఒకటి. నిత్యం వేల సంఖ్యలో భక్తులు ఈ క్షేత్రాన్ని దర్శించుకుంటూ ఉంటారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వచ్చి దర్శిస్తారు. ఇక వేసవి సెలువుల్లో అయితే రద్దీ ఎక్కువగా ఉంటుంది. అయితే ఈ ఆలయానికి వెళ్లే భక్తులకు బిగ్ అలర్ట్.కాణిపాకం ఆలయంలో పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ యంత్రాంగం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో భక్తులు అధికంగా తరలి వస్తున్నారు. ఈ క్రమంలో ఆలయ అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే తాజాగా కాణిపాకం ఆలయానికి వచ్చే భక్తులకు అధికారులు కీలక సూచన చేశారు. వీఐపీ దర్శనం టికెట్ ధరను రూ.300 లకు పెంచాలని నిర్ణయించారు.కాణిపాకం ఆలయంలో వీఐపీ దర్శనం టికెట్ ధరను రూ.300 లకు పెంచాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. దీనికి సంబంధించిన అనుమతి కోసం కమిషనర్‌కు ఆలయ కమిటీ సభ్యులు ప్రతిపాదనలు పంపారు. అలాగే.. సిఫార్సులతో వచ్చే భక్తులకు ఇకపై టికెట్ తప్పనిసరి చేసింది. ఆలయ ఉద్యోగులు కూడా టికెట్లు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ఆలయ ఈవో పెంచల కిషోర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. వేసవి సెలవుల రద్దీ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.
ఇక కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ప్రస్తుతం సర్వదర్శనం టికెట్స్ రూ.100, రూ.150 భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నారు. సిఫార్సులపై వచ్చే భక్తులకు ఆలయ ఉత్తర భాగంలోని వీఐపీ ద్వారం వద్ద రూ.150 టికెట్ ఇస్తున్నారు.

## పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు





**ములుగు మండలం :** ములుగు మండలం లోని పలు గ్రామాలలో జరిగిన - ములుగు మండలం లోని వేంకటేశ్వర్ల పల్లి గ్రామానికి భూక్యా విజయ సదన్ లాల్ కుమారుడి రిసెప్షన్ కు - ములుగు మండలం భూపాల్ నగర్



(పందికుంట) గ్రామానికి చెందిన రుద్రోజు వినోద వెంకటాచారి కూతురి వివాహానికి - ములుగు మండలం సర్వపూర్ గ్రామం జగ్గన్న గూడేనికి చెందిన గుమ్మడి మారయ్య కుమారుడి వివాహానికి - ములుగు మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన తాటి కవిత సంపత్ ల కూతురి వివాహానికి తాడ్వాయి మండల కేంద్రానికి గోవిందరావుపేట మండలం





యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి గారి కుమారుడి దొంతి ఫంక్షన్ కు హాజరై ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క గారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



## అంతా 'సోషల్' యుద్ధమే నిజానికి జరిగింది ఇదీ




**హైదరాబాద్ :**గత నాలుగు రోజుల పాటు భారతదేశం - పాకిస్తాన్ మధ్య నెలకొన్న సైనిక ప్రతిష్టంభన, వాస్తవానికి ఒక పరిమిత స్థాయి సంఘర్షణగానే మిగిలిపోయింది. ఈ స్వల్ప వ్యవధిలో ఇరు దేశాల సైనిక అధికారులు రోజువారీ పత్రికా ప్రకటనలు.. విలేకరుల సమావేశాల ద్వారా సమాచారాన్ని అందించారు.అయితే ఈ సమయంలో సోషల్ మీడియా వేదికలు పరిస్థితిని తీవ్రంగా వక్రీకరించి, పూర్తిస్థాయి యుద్ధం చెలరేగిందనే భ్రమని కలిగించాయి. వాస్తవాలకు , కట్టుకథలకు మధ్య తేడాను గుర్తించడం అనేకసార్లు సవాలుగా మారింది.
పాకిస్తానీ సోషల్ మీడియా ఛానెల్స్ ఇండియన్ జెట్‌లు , ఎయిర్‌స్ట్రిప్‌లు ధ్వంసమయ్యాయని పెద్దఎత్తున ప్రచారం చేశాయి. అయితే అలాంటి సంఘటనలు ఏవీ వాస్తవంగా జరగలేదు. అదేవిధంగా, ఇండియన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు కరాచీ పోర్ట్‌పై బాంబు దాడి జరిగిందని , రావల్పిండిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని నిరాధారమైన వార్తలను వ్యాప్తి చేశాయి. దీనికి ప్రతిస్పందనగా, పాకిస్తానీ మీడియా ఆయా ప్రదేశాల నుండి ప్రత్యక్ష ప్రసారాలను అందించి, ఈ వార్తలను ఖండించింది.
నిజానికి జరిగింది ఏమిటంటే, ఈ సంఘటనలో భారత వైపు దురదృష్టవశాత్తు పౌర ప్రాణనష్టం సంభవించింది. పాకిస్తాన్ వైపున, ఉగ్రవాదులు మరణించారు. ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం చేయబడ్డాయి. ఇది గతంలో 26 మంది అమాయక పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఊచకోతకు భారత సైన్యం నుండి లభించిన ప్రత్యక్షమైన, తగిన ప్రతిస్పందనగా పరిగణించబడింది."ఆపరేషన్ సింధూర్" పేరుతో జరిగిన ఈ చర్యలో భారత సాయుధ దళాలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు , త్వరితగతిన ప్రతిస్పందనకు భారత పౌరులు ఎల్లప్పుడూ కృతజ్ఞులై ఉంటారు. ఈ సంఘటన పాకిస్తాన్‌కు ఒక గట్టి హెచ్చరికగా నిలుస్తుంది. భారత గడ్డపై ఎటువంటి ఉగ్రవాద చర్యకైనా నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుందని ఇది స్పష్టం చేసింది.తాను కూడా ఉగ్రవాదానికి బాధితురాలినని తరచుగా చెప్పుకునే పాకిస్తాన్, తన సరిహద్దులలోని ఉగ్రవాద శక్తులను నిర్మూలించడానికి ఖచ్చితమైన చర్యలు తీసుకోవడం ఇప్పుడు అత్యంత ముఖ్యం. ఇది దాని పౌరుల భద్రతకు, భారతదేశ పౌరుల భద్రతకు అవసరం. ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి నెలకొనడానికి ఇది నిజమైన.. ఆచరణీయమైన అడుగు అవుతుంది.

## మత్తు వైద్యులు కాదు.. 'మత్తు'లో వైద్యులు

**హైదరాబాద్ :**'మత్తు'.. ఇది ఎంతకైనా దారితీస్తుంది. ఒక్కసారి అలవాటైతే అంత తొందరగా వదలదు.. జీవితాన్ని నాశనం చేసేవరకు తీసుకెళ్తుంది.. అది మద్యం అయినా ధూమపానం అయినా.. డ్రగ్స్ అయినా.. ఇప్పుడు సమాజంలో మద్యం, ధూమపానం కంటే డ్రగ్స్ వ్యసనం అధికం అయింది.తాజాగా హైదరాబాద్ కు చెందిన కేవలం 34 ఏళ్ల వయసున్న ఓ యువ వైద్యురాలు డ్రగ్స్ కు బానిస కావడం.. ఏడాదిలో రూ.70 లక్షల డ్రగ్స్ కొన్నట్లు వస్తున్న కథనాలు అత్యంత సంచలనం రేపుతున్నాయి. పైగా ఈమె ఓ పెద్ద ఆస్పత్రి ఓనర్ కుమార్తె. ఆంకాలజీలో ఎండీ చేసిన ఆమె.. ఎంబీఏ కోసం స్పెయిన్ కు వెళ్లి సందర్భంలో డ్రగ్స్ కు బానిస అయినట్లు తెలుస్తోంది.
హైదరాబాద్ కు వచ్చాక వైద్యురాలికి డ్రగ్స్ వ్యసనం మరింత తీవ్రమైంది. ముంబైకి చెందిన వ్యక్తి ద్వారా డ్రగ్స్ కొంటూ పట్టుబడింది. ఆమె ఉదంతం తర్వాత చూస్తే.. హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా రెండేళ్లలో 20 మంది వైద్యులు డ్రగ్స్ కు బానిస అయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో కొందరు రిహాబిలిటేషన్ సెంటర్ ల ద్వారా మత్తు వ్యసనం నుంచి బయటపడ్డారు.కొందరు వైద్యులు ప్రైవేటు హాస్పిటల్స్ దగ్గర మెడికల్ షాప్ లు ఏర్పాటు చేసి.. సర్జరీలకు వాడే మత్తు



ఇంజక్షన్లు, నొప్పులతో బాధపడే వారికి ఇచ్చే మత్తు ఇంజక్షన్లను మత్తు బానిసలకు విక్రయిస్తున్నట్లు తేలింది.హైదరాబాద్ ధూల్ పేట పెడ్లర్ వద్ద 10 మంది మెడికోలు గంజాయి కొంటున్నట్లు కూడా ఆ మధ్య బయటపడింది. వీరంతా చదువుల ఒత్తిడి, ఫ్రెండ్స్ ప్రభావం, అప్పటివరకు అనుభవించని స్వేచ్ఛ హాస్టల్ లో లభించడంతో తాము డ్రగ్స్ కు అలవాటైనట్లు చెప్పారు.హైదరాబాద్ లో ఓ వైద్యుడు అయితే తాను పని ఒత్తిడి నుంచి ఉపశమనానికి డ్రగ్స్ తీసుకుంటున్నట్లు చెప్పాడు. డ్రగ్స్ వాడుతున్న ప్రైవేటు ఉద్యోగులు, ఐటీ నిపుణులు కూడా పని ఒత్తిడినే సాకుగా చూపుతుండడం గమనార్హం.ఇక మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండాలని, మత్తు బానిసలకు వైద్యం చేసే వైద్యులే మత్తుకు బానిసలు కావడం సంచలనం రేపుతోంది.యోగా, ధ్యానం, స్పోర్ట్స్ అసలైన 'మత్తు' ఇది..
పని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి మత్తును ఆశ్రయించడం కంటే పొరపాటు ఇంకోటి లేదు. రేపు మరింత పని ఒత్తిడి ఉంటే మరింత మత్తు తీసుకుంటారా? అనేది ఆలోచించాలి. అంతేకాదు.. మత్తు శరీరాన్ని నిస్సత్తువ చేస్తుంది. ప్రొడక్టివిటీని తగ్గించేస్తుంది. జీవితంలో మధుర క్షణాలను అనుభవించకుండా చేస్తుంది. చివరకు రోగిని చేస్తుంది.. మరి ఒత్తిడి నుంచి రిలీఫ్ ఎలా అంటారా? యోగా, వ్యాయామం, స్పోర్ట్స్, ధ్యానం, గార్డెనింగ్ ఇలా చాలా మార్గాలు ఉన్నాయి. ఇవి మంచి చేసే 'మత్తు' అన్నమాట. కాకపోతే అలవాటు కావడానికి చాలా సమయం పడుతుంది. ఒక్కసారి అలవాటైతే వదలరు.ముఖ్య విషయం..: యోగా, స్పోర్ట్స్, వ్యాయామం చేసేవారిని చూడండి.. 90 శాతం మంది వ్యసనాలకు దూరంగా ఉంటారు. ఒకవేళ దురలవాట్లు ఉన్నా.. చాలా పరిమితంగానే. అందుకే ఏది మంచో ఏది చెడో గమనించండి.

## కరెంటే కాదు.. దాని బిల్లు కూడా షాక్ కొట్టుద్ది



**ఉత్తరప్రదేశ్:**ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌లో విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. కేవలం రూ.1100 బిల్లు చెల్లించలేదని ఓ మహిళతో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, ఆమె ఇంటి విద్యుత్ మీటర్‌ను తీసుకెళ్లడంతో షాక్‌కు గురైన ఆ మహిళ ప్రాణాలు కోల్పోయింది. పేదరికంతో పోరాడుతున్న ఆ తల్లిని విద్యుత్ సిబ్బంది మానవత్వం లేకుండా చేసిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.ఫిరోజాబాద్‌లోని థానా ఉత్తర్‌కు చెందిన నగ్లా కరణ్ సింగ్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రేమలత (41) విద్యుత్ సిబ్బందితో జరిగిన వివాదం తర్వాత మరణించింది. ఆమె భర్త గతంలోనే మరణించాడు. ప్రేమలత ఒంటరిగా తన ఐదుగురు పిల్లలను గాజుల తయారు చేసి తద్వారా పోషించుకుంటుందని స్థానికులు తెలిపారు. శనివారం పురుషోత్తమ్ విహార్ విద్యుత్ ఫీడర్ నుంచి కొంతమంది సిబ్బంది ఆమె ఇంటికి వచ్చారు. గత రెండు నెలలుగా బకాయి ఉన్న రూ.1100 బిల్లు గురించి ఆమెతో దురుసుగా మాట్లాడటం మొదలుపెట్టారు.ఆ తర్వాత వారు ఆమె ఇంటి విద్యుత్ మీటర్‌ను తీసుకెళ్లాలని అన్నారు. మీటర్‌ను తీసుకెళ్లవద్దని ప్రేమలత విద్యుత్ సిబ్బందిని చాలా ప్రాధేయపడింది. కానీ వారు వినిపించుకోలేదు. చాలాసేపు వారిని వేడుకుంటూ కొన్ని రోజుల గడువు కోరింది. కానీ వారు వినకుండానే మీటర్‌ను తీసుకెళ్లారు. తన పరువు పోయిందని ఆ మహిళ ఏడుస్తూ స్పృహ తప్పి నేలపై పడిపోయింది. వెంటనే ఆమెను దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి తర్వాత ఆగ్రాకు రెఫర్ చేశారు.చికిత్స పొందుతూ మృతిఆగ్రాలో చికిత్స పొందుతూ ప్రేమలత మరణించింది. ఈ ఘటన తర్వాత ఆమె పిల్లలు అనాథలు అయ్యారు. ఈ విషయం గురించి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఆ మహిళ తన ఇంటి చివరి విద్యుత్ బిల్లును డిసెంబర్ 2023లో చెల్లించిందని తెలిపారు. ఐదు నెలల క్రితం ఆమె ఇంటి నుండి స్మార్ట్ మీటర్ కనెక్షన్ తొలగించారు. ఆ తర్వాత కూడా ఆమె బిల్లు వెళ్లిందని చెప్పారు.

## పెళ్లైన రెండ్రోజులకే భర్తను సరిహద్దుకు పంపిన వధువు

**మహారాష్ట్ర :**ఒక హృదయానికి హత్తుకునే ఓ ఘటన మహారాష్ట్రలో చోటుచేసుకుంది. పెళ్లైన రెండో రోజే భర్త దేశసేవ కోసం సరిహద్దుకు వెళ్లాల్సి రావడంతో, ఆ నవ వధువు చేసిన ఒక పని దేశవ్యాప్తంగా అందరినీ కదిలించింది. తన సింధూరాన్నే దేశ రక్షణకు పంపుతున్నానంటూ ఆమె చేసిన భావోద్వేగపూరిత వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇంతకీ ఆ కొత్త పెళ్లికూతురు ఏం చేసిందో, ఆమె మాటల్లో ఎంతటి దేశభక్తి నిండి ఉందో తెలుసుకుందాం.మహారాష్ట్రలోని ఒక చిన్న గ్రామంలో మనోజ్ జ్ఞానేశ్వర్ పాటిల్ అనే ఆర్మీ జవాన్‌కు యామినితో మే 5న సంప్రదాయబద్ధంగా వివాహం జరిగింది. ఇప్పుడిప్పుడే వారి కొత్త జీవితం ఆరంభమవుతున్న తరుణంలో, ఊహించని



పిలుపు వచ్చింది. భారత్-పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతుండడంతో.. సైన్యం తన సిబ్బందిని వెంటనే విధుల్లోకి రావాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో మనోజ్‌కు పెళ్లైన కేవలం మూడు రోజులకే తన భార్యను విడిచి వెళ్లక తప్పలేదు.భార్యాభర్తలు ఇద్దరూ పచోరా రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. మనోజ్ రైలు ఎక్కుతుండగా, యామిని కళ్లలో దుఃఖం నిండినా కూడా గట్టిగా నిలబడింది. ఆమె తన భర్తకు వీడ్కోలు చెబుతూ దేశ ప్రజలందరి హృదయాలను తాకే ఒక మాట అందింది: "నేను నా సింధూరాన్ని దేశాన్ని రక్షించడానికి పంపుతున్నాను." ఆమె పలికిన ఈ పవర్ ఫుల్ పదాలు, ఆమె చూపించిన అచంచలమైన ధైర్యం క్షణాల్లో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఆ వీడియోలో యామిని ఏ మాత్రం దుఃఖం లేకుండా, గర్వంగా నిలబడి కనిపించింది. ఆమె కళ్లలో భర్తను విడిచి వెళ్తున్న బాధ ఉన్నప్పటికీ కనిపించాయి.

# మోడీకి అసదుద్దీన్ మూడు ప్రశ్నలు

**హైదరాబాద్ :**భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలు శనివారం సాయంత్రంతో 5 గంటల తరువాత అధికారికంగా ముగిసిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందం జరిగిన అనంతరం భిన్నాభిప్రాయాలు వ్యక్తమ వుతున్న సంగతి తెలిసిందే. ఇది భారత్ చేసిన వ్యూహాత్మక తప్పిందం అని ఒకరంటే.. ఇలాంటి నిర్ణయాల వల్లే చరిత్ర పునరావృతం అవుతుందని మరొకరు అంటున్నారు.ఇదే సమయంలో.. అసలు ఈ విషయాన్ని మరో దేశ అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం ఏమిటని మరికొందరు పెదవి విరుస్తున్నారు. మరోవైపు ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని... భారత్ పై తాము సాధించిన విజయం అని పాకిస్థాన్ ప్రధాని చేసిన వ్యాఖ్యలను చాలా మంది జీర్ణించుకోవడం లేదని చెబుతున్నారు. ఈ సమయంలో ఒవైసీ స్పందించారు.అవును... భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ జరిగినప్పటి నుంచీ.. అందుకు గల కారణాలు, ఒప్పందాలపై తీవ్ర చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నా, లేకపోయినా ఉగ్రవాదులను విడిచి పెట్టొద్దని స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రవాదులకు శిక్ష పడాల్సిందేనన్నారు.బయట శక్తులు ఎప్పుడు దేశంలోకి ప్రవేశించినా భారత ప్రభుత్వానికి, ఆర్మీకి మద్దతుగా



ఉంటానని అన్నారు. యుద్ధ సమయంలో ఆర్మీ చూపించిన తెగువకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సమయంలో.. యుద్ధ సమయంలో మరణించిన సైనికుడు మురళీ నాయక్, ఏడీడీసీ రాజ్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు.ఈ కాల్పుల విరమణ సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు కొంత ఉపశమనం కలిగిస్తుందని తాను ఆశిస్తున్నట్లు చెప్పిన అసదుద్దీన్... గత రెండు వారాలుగా జరిగిన విషయాలపై భారతీయులు, భారత రాజకీయ పార్టీలు కొన్ని పాఠాలు నేర్చుకుంటాయని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు.

అంతా ఐక్య ంగా ఉంటే భారత్ బలంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా తనవద్ద నాలుగు సందేహాలు ఉన్నాయని.. ప్రభుత్వం వాటిని నివృత్తి చేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

1. "ప్రధాని నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు... కాల్పుల విరమణ గురించి ప్రకటించాల్సింది ఆయనే.. పరాయి దేశ అధ్యక్షుడు కాదు! సిమ్లా ఒప్పందం (1972) నుంచి మనం మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని వ్యతిరేకిస్తున్నాము.. అలాంటప్పుడు దీన్ని మనం ఎందుకు అంగీకరించాము?""అసలు కాశ్మీర్ సమస్య అంతర్జాతీయ వేదిక వరకూ వెళ్లదని నేను ఆశిస్తున్నాను. ఎందుకంటే ఇది మన అంతర్గత విషయం!"2. "మనం మూడో స్థానంలో చర్చలు జరపడానికి ఎందుకు అంగీకరించాము? ఈ కాల్పుల విరమణ వెనకున్న ఎజెండా ఏమిటి? పాకిస్థాన్ ఇకపై తన గడ్డను ఉగ్రవాదానికి ఉపయోగించదని అమెరికా ఏమైనా హామీ ఇస్తుందా?"3. "భవిష్యత్తులో ఉగ్రవాద దాడుల నుంచి పాకిస్థాన్ ను నిరోధించాలనే లక్ష్యాన్ని మనం సాధించామా? ట్రంప్ మధ్యవర్తిత్వంలో కాల్పుల విరమణ తీసుకురావడమా.. లేక, పాకిస్థాన్ ను మరో దాడి గురించి కలలో కూడా ఊహించలేని స్థితిలో ఉంచడమా.. మన లక్ష్యం ఏమిటి?"4. "పాకిస్థాన్ ను "ది ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్.ఏ.టీ.ఏ)" గ్రే లిస్ట్ లో ప్రచారాన్ని మనం కొనసాగించాలి

# రైలు పట్టాలపై పండంటి బిడ్డ జబల్‌పూర్ స్టేషన్‌లో అద్భుతం



**మధ్యప్రదేశ్ :**మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ రైల్వే స్టేషన్‌లో శనివారం ఒక అద్భుతమైన దృశ్యం ఆవిష్కృతమైంది. బెంగళూరు నుంచి దానాపూర్ వైపు వెళ్తున్న సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్ రైలులోని ఒక బోగీలో ప్రయాణిస్తున్న మహిళ ప్రసవ వేదనతో బాధపడుతుండగా, అక్కడి సిబ్బంది, వైద్య సిబ్బంది మానవత్వం చాటుకున్నారు. రైలు ఆగగానే ప్లాట్‌ఫారమ్‌పైనే ఆమెకు సురక్షితంగా ప్రసవం చేశారు. పండంటి బిడ్డ పుట్టగానే అక్కడున్న వారంతా చప్పట్లు కొట్టి అభినందించారు.బీహార్‌లోని మోతిహారికి చెందిన మీనా కుమారి బెంగళూరు నుంచి సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తుంది. ప్రయాణంలో ఉండగానే ఆమెకు ప్రసవ నొప్పి మొదలైంది. నొప్పి ఎక్కువ కావడంతో వెంటనే కుటుంబ సభ్యులు కోచ్ అటెండర్‌కు సమాచారం అందజేశారు. ఆ తర్వాత కోచ్ అటెండర్ తర్వాత రైల్వే స్టేషన్ అయిన జబల్‌పూర్‌కు విషయాన్ని చేరవేశాడు. రైలు స్టేషన్‌కు చేరుకునే సమయానికి అంబులెన్స్ రెడీగా ఉంది.ప్లాట్‌ఫారమ్‌పై ప్రసవంరైలు ఆగగానే రైల్వే సిబ్బంది వెంటనే మహిళను బోగీ నుంచి కిందకు దించారు. అయితే అప్పటికే ఆమె పరిస్థితి విషమంగా మారింది. దీంతో 108 అంబులెన్స్‌కు చెందిన డాక్టర్ అమర్‌నాథ్, అతని బృందం అక్కడికక్కడే ఒక తెర చాటును ఏర్పాటు చేశారు. అనంతరం ప్లాట్‌ఫారమ్‌పైనే మహిళకు సేఫ్?గా ప్రసవం చేశారు. మహిళ ఒక ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాత అంబులెన్స్ సహాయంతో తల్లి, బిడ్డను రాణి దుర్గావతి ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఇద్దరి పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.చప్పట్లతో స్వాగతంజీఆర్‌పీ సబ్-ఇన్‌స్పెక్టర్ సంజీవని రాజ్‌పుత్ మాట్లాడుతూ.. ప్రజల సహకారం, సంయమనం వల్లే మహిళకు సురక్షితంగా ప్రసవం చేయగలిగామని తెలిపారు. మహిళను రైలు నుంచి దించిన చాలాసేపటి వరకు రైలు స్టేషన్‌లోనే ఆగి ఉంది. ప్రసవం తర్వాత మహిళను ఆసుపత్రికి తరలించిన వెంటనే రైలు కూడా తన గమ్యస్థానానికి బయలుదేరింది. మహిళకు సురక్షితంగా ప్రసవం జరగడంతో రైలు ప్రయాణికులు చప్పట్లు కొట్టి అభినందించారు.. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని దేవుడిని ప్రార్థించారు. ఈ విధంగా మానవత్వం చూపినందుకు ప్రయాణికులు, రైల్వే సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# 1971, 99 లోనే చేసుకున్నప్పుడు ఇదొక లెక్కా షరీఫ్

**ఇస్లామాబాద్ :ఢిల్లీ :**గత మూడు రోజులుగా జరిగిన భారత్ పాకిస్థాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలకు శనివారం సాయంత్రం తెరపడిన సంగతి తెలిసిందే. దీనిపై ఇరు దేశాలు క్లారిటీ ఇచ్చాయి. ఈ సందర్భంగా స్పందించిన పాక్ ప్రధాని... ఇది తమ చారిత్రక విజయమని అన్నారు. దీంతో.. 1971, 1999 పేపర్ కటింగ్స్ గుర్తు చేస్తూ.. పాక్ కు ఇది ఒక లెక్కా అని స్పందిస్తున్నారు నెటిజన్లు!అవును... ఇస్లామాబాద్ లో పేలుళ్లతో ఒక్కసారిగా ఉలిక్కిపడిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సేఫ్ హౌస్ కి తరలివెళ్లినట్లు కథనాలొచ్చిన సంగతి తెలిసిందే. అయితే.. కాల్పుల విరమణ అనంతరం ఆయన మీడియా ముందు ప్రత్యక్షమయ్యారు. ఈ సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన ఆయన.. భారత్ తో యుద్ధంలో తాము విజయం సాధించామని.. ఇది చారిత్రక విజయమని అన్నారు.ఇదే సమయంలో... తమ దేశాన్ని, తమ పౌరులను రక్షించుకోవడానికి తాము ఏం చేసేందుకైనా వెనుదిరిగేది లేదని.. పాకిస్థాన్ ను ఎవరైనా సవాల్ చేస్తే వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని పాక్ ప్రధాని చెప్పుకొచ్చారు. అక్కడితో ఆగని ఆయన... భారత్ కు తగిన బుద్ధి చెప్పామని, తమ జోలికి వస్తే




ఏం చేయగలమో చేసి చూపించామని చెప్పుకుంటున్నారుఈ నేపథ్యంలోనే గతంలో భారత్ చేతిలో పాక్ చిత్తు చిత్తు అయినప్పటి సంఘటనలు గుర్తు చేస్తూ.. అప్పుడు కూడా అక్కడి పత్రికల్లో వచ్చిన కథనాలను జ్ఞప్తికి తెస్తున్నారు నెటిజన్లు. ఇందులో భాగంగా... ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో జరిగిన 1971 యుద్ధంలో పాక్ ను భారత సైన్యం చిత్తు చిత్తు చేసింది. దీంతో.. పాక్ సైన్యం తలవంచింది.ఆ యుద్ధంలో గెలిచిన భారత్.. బంగ్లాదేశ్ కు స్వాతంత్రం వచ్చేలా చేసింది. ఈ సమయంలో మరో దేశమైతే దలదించుకుని ఉండేదేమో.. లేక, ఓటమిని స్వదేశంలోనూ ఒప్పుకునేదేమో! కానీ పాకిస్థాన్ మాత్రం అక్కడి పత్రికల్లో... "విజయం సాధించే వరకూ యుద్ధమే" అని రాసుకుంది. ఆ విజయం ఏమిటో.. యుద్ధం ఎవరిపైనో వారికే తెలియాలి!

ఇక 1999 కార్గిల్ యుద్ధం విషయానికొస్తే... పాక్ ను మరోసారి భారత్ చిత్తు చేసింది. అప్పుడు కూడా పాక్ వ్యవహారశైలి ఇలానే ఉంది. భారత్ లో తల వంచడం.. స్వదేశానికి వెళ్లి కాలర్ ఎగరేయడం అక్కడి నేతలకు పరిపాటిగా మారింది! ఇక తాజాగా భారత్ బలహీనతో, అమెరికా చాణక్యమో, పాక్ వ్యూహమో తెలియదు కానీ.. యుద్ధం ఆగింది!దీంతో.. ఇప్పుడు కూడా అదే తరహా ప్రకటనలు చేస్తుంది పాక్! ఇందులో భాగంగా... తమకు భయపడే భారత్ సీజ్ ఫైర్ చేసుకుందని కూస్తుంది. ఇదే సమయంలో... తమ ఆపరేషన్ మతోన్మాదానికి వ్యతిరేకంగా జరిగిందని, ఇది తమ సూత్రాల విజయమని.. ఇది సాయుధ దళాలకు మాత్రమే కాదు.. మొత్తం దేశానికే విజయమని షరీఫ్ చెప్పుకుంటున్నారు!

# ఏపీ పోలీసులతో పోరాడిన విడదల రజినీ



**అమరావతి:**వైయస్సార్సీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజిని ఆంధ్రప్రదేశ్ పోలీసులతో వాగ్వాదానికి దిగిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తన కారులో ప్రయాణిస్తున్న తన అనుచరుడు శ్రీకాంత్ రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని అడ్డుకునే క్రమంలో రజిని పోలీసులతో తీవ్రంగా వాగ్వాదానికి దిగారు.పోలీసులు విడదల రజిని వాహనాన్ని అడ్డుకొని శ్రీకాంత్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి ప్రయత్నించారు. అసలు ఏ కారణంతో అరెస్ట్ చేస్తున్నారని రజిని పోలీసులను గట్టిగా ప్రశ్నించారు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన రజిని కారు దిగి, డోర్ బలంగా వేసి, తనను అడ్డుకోవడానికి ప్రయత్నించిన ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను దాదాపుగా తోసేశారు. పోలీసుల తీరుపై మండిపడ్డారు. చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, అరెస్ట్ చేయడానికి సరైన కారణం చెప్పాలని నిలదీశారు. అరెస్ట్‌ను అడ్డుకుంటే తనపై కూడా కేసు నమోదు చేయాల్సి వస్తుందని ఒక అధికారి హెచ్చరించగా, "చేసుకోండి చూద్దాం ఏం చేస్తారో" అంటూ రజిని సవాల్ విసిరారు. చివరకు పోలీసులు విడదల రజినిని పక్కకు తప్పించి, కారులో ఉన్న శ్రీకాంత్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు.కాగా, విడదల రజిని రాజకీయ ప్రస్థానం తెలుగుదేశం పార్టీతో ప్రారంభమైంది. 2019 ఎన్నికలకు ముందు ఆమె వైయస్సార్సీపీలో చేరారు. చిలకలూరిపేట నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్యాబినెట్‌లో ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేశారు. మంత్రిగా ఆమె పదవీకాలంలో అనేక వివాదాలు తలెత్తాయి. ప్రస్తుతం ఆమెపై ఏసీబీ కేసులు నమోదయ్యాయి. ఒక స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి డబ్బు వసూలు చేశారనే ఆరోపణలపై నమోదైన ఈ కేసులో రజిని ఏ1 నిందితురాలిగా ఉండగా, ఆమె బావమరిది గోపినాథ్‌ను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరుకావాలని హైకోర్టు ఇటీవల రజినిని ఆదేశించింది. ఇలాంటి సమయంలో అనుచరుడి అరెస్ట్ విషయంలో పోలీసులతో ఆమె వ్యవహ రించిన తీరు ప్రాధాన్యతను సంతరించుకుంది.ఈ ఘటనపై వైయస్సార్సీపీ నాయకులు స్పందిస్తూ పోలీసుల తీరును ఖండిం చారు. మహిళా మాజీ మంత్రి పట్ల పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించారని ఆరోపించారు. మరోవైపు, టీడీపీ శ్రేణులు విడదల రజిని పోలీసులపై దౌర్జన్యం చేశారని ఆరోపిస్తూ వైరల్ అవుతున్న వీడియోను ప్రచారం చేస్తున్నాయి. శ్రీకాంత్ రెడ్డిని ఏ కేసులో అరెస్ట్ చేశారనే దానిపై తెలియాల్సి ఉంది.

# హతవిధీ యుద్ధం ఆగడానికి ఇదా కారణం

**ఢిల్లీ :**గత కొన్ని రోజులుగా భారత్ - పాక్ మధ్య తీవ్రంగా ఉన్న ఉద్రిక్త పరిస్థితులు శనివారం సాయంత్రం 5 గంటలకు అధికారికంగా చల్లబడ్డాయి. ఈ సమయంలో 'దిస్ ఎంటైర్ క్రెడిట్ గోస్ టు మీ' అంటూ అమెరికా అధ్యక్షుడు స్పందించారు! ఈ సమయంలో.. భారత్ పాక్ మధ్య యుద్ధం ఆగడానికి ఇదే అసలు కారణం అంటూ ఒక విశ్లేషణ అంతర్జాతీయ మీడియాలో వస్తుంది!అవును... భారత్ లోని సుమారు 140 కోట్ల మందిలో మెజారిటీ పౌరులు ఊహించని రీతిలో యుద్ధం ఆగిపోయింది! దీంతో.. మొదలైనప్పుడు మోడీ సర్కార్ పై ఎంతటి ప్రశంసలు, అభినందనలు వచ్చాయో.. ఈ ప్రకటన రాగానే అవన్నీ రివర్స్ అయ్యాయనే చర్చ నెట్టింట మొదలైంది! అయితే... కాల్పుల విరమణకు పాకిస్థాన్ ఒప్పుకోవడానికి ఓ కారణం ఉందంటూ కథనాలొస్తున్నాయి!

ఇందులో భాగంగా... భారత్ వ్యతిరేకించినప్పటికీ పాకిస్థాన్ కు




అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) 1 బిలియన్ యూఎస్ డాలర్లు (భారత కరెన్సీలో సుమారు రూ.8,500 కోట్లు) రుణం ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ మేరకు ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ సహాయన్ని తక్షణం పాకిస్థాన్ కు అందిస్తామని ప్రకటించింది!అయితే... యుద్ధం విషయంలో వెనక్కి తగ్గాలని, కాల్పుల విరమణ ప్రకటించాలని పాకిస్థాన్ కు ఐఎంఎఫ్ నుంచి కీలక దేశాలు (యూఎస్!) కండిషన్ పెట్టాయని.. అందువల్లే పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించిందని కథనాలొస్తున్నాయి. దీంతో... ఇది పాకిస్థాన్ / అమెరికా రాయించుకున్న పెయిడ్ న్యూస్ అయ్యి ఉండొచ్చని అంటున్నారు నెటిజన్లు!ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే... ప్రస్తుతం భారత్ - పాక్, ఇరు దేశాలు ఉన్న పరిస్థితుల్లో యుద్ధం ఆపాల్సిన అవసరం భారత్ కంటే ఎన్నో రెట్లు పాకిస్థాన్ కి ఉంది! అలాంటి పాకిస్థాన్ ను ఆయుద్ధం పకపోతే భారత్ కు ఇబ్బంది అన్నట్లుగా అమెరికా అడ్డొచ్చి, ఐఎంఎఫ్ నిధులు కావాలంటే యుద్ధం ఆపాలని కండిషన్ పెట్టిందని కథనాలు రావడం ఏమిటో అంటున్నారు పరిశీలకులు

# ఏపీలో ఈ జిల్లాలకు తాజా హెచ్చరిక




**అమరావతి:**తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది. ఒక వైపు ఎండ.. మరో వైపు వర్షాలు ప్రభావం చూపుతున్నాయి. కాగా, తాజాగా వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. ఏపీ, తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇదే సమయంలో ఐఎండీ చల్లని కబురు చెప్పింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే కేరళను తాకనున్నాయి. ఈ నెల 27న కేరళకు వస్తాయని ఐఎండీ ప్రకటించింది. 13వ తేదీన దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతం, నికోబార్ దీవులలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని వెల్లడించింది.మారుతున్న వాతావరణంఏపీ, తెలంగాణలో రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నెల 27న రుతు పవనాలు కేరళ తాకనుండటంతో పాటుగా వర్షాలు బాగా కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. గత 20 ఏళ్లలో 2015లో మినహా 2005-2024 మధ్య కేరళకు నైరుతి రుతుపవనాల ఆగమనానికి సంబంధించి ఐఎండీ అంచనాలు తప్పలేదు. తాజా అంచనా ప్రకారం నైరుతి రుతుపవనాలు పురోగమిస్తున్నందున ప్రస్తుత వేసవి ఎండలు, వడగాడ్పుల నుంచి ప్రజలకు త్వరలో ఉపశమనం లభించనున్నది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ 1 నుంచి వారం రోజుల వ్యవధిలో కేరళను తాకనున్నాయి. ఆ తర్వాత వారం, పది రోజుల్లో రాయలసీమ, ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాకు విస్తరిస్తాయి. రుతుపవనాలు కేరళను తాకినప్పటి నుంచి ఏపీలో వాతావరణం మారుతుంది.జూన్ మూడో వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తాయి. ఈ ఏడాది నాలుగు రోజులు ముందే రుతుపవనాలు రానున్నందున వచ్చే నెల రెండో వారం నుంచే వర్షాలు పుంజు కునే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ (104 శాతం) వర్షపాతం నమోదవుతుందని గత నెలలోనే వాతావరణ శాఖ ప్రకటించింది. ఇక, రాష్ట్రంలో ఆదివారం 41-43.5 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది.

## డ్రగ్స్ కొనుగోలు హైదరాబాద్‌లో మహిళా డాక్టర్ అరెస్టు



**హైదరాబాద్:**హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళా డాక్టర్ డ్రగ్స్ కొనుగోలు చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పోలీసులకు చిక్కారు. రూ.5 లక్షల విలువైన మాదకద్రవ్యాలను ఓ కొరియర్ నుంచి తీసుకుంటుండగా డా.నమ్రతా చిగురుపాటిని పోలీసులు అరెస్టు చేశారు. గతంలో ఆమె ఒమెగా హాస్పిటల్స్ సీఈఓగా పనిచేశారు. ఆరు నెలల క్రితం రాజీనామా చేశారు. ముంబైకి చెందిన సప్లయ్యర్ వన్ష్ ధక్కర్ నుంచి కొరియర్ ద్వారా కొకెయిన్ కొనుగోలు చేస్తున్న సందర్భంలో దొరికిపోయారు. డా. నమ్రతతో పాటు ఆమెకు డ్రగ్స్ ఇచ్చిన ధక్కర్ సహాయకుడు బాలకృష్ణను కూడా పోలీసుల అదుపులోకి తీసుకున్నారు.వాట్సాప్ ద్వారా డా. నమ్రత ధక్కర్‌ను సంప్రదించి రూ.5 లక్షల డ్రగ్స్‌కు ఆర్డర్ పెట్టారని పోలీసులు తెలిపారు. ఈ డబ్బును ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేసినట్టు చెప్పారు. "వన్ష్ ధక్కర్‌తో నమ్రతకు ముందే పరిచయం ఉంది. ఆ తరువాత బాలకృష్ణ అనే వ్యక్తి ఆమెకు రాయదుర్గం వద్ద డ్రగ్స్ ఇచ్చేందుకు వచ్చాడు. ఇద్దరినీ ట్రాక్ చేసి పోలీసులు పట్టుకున్నారు. రూ.10 వేల నగదు, 53 గ్రాముల కొకెయిన్, రెండు సెల్ ఫోన్లు వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నాము" అని సీనియర్ పోలీసు ఆఫీసర్ తెలిపారు.నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన వారిని జుడీషియల్ కస్టడీకి పంపినట్టు తెలిపారు. విచారణ సందర్భంగా తాను ఇప్పటివరకూ రూ.70 లక్షలను డ్రగ్స్‌పై ఖర్చు పెట్టినట్టు నమ్రత పోలీసులకు చెప్పినట్టు తెలిసింది. దీంతో, ఈ ఉదంతం ప్రస్తుతం నగరంలో సంచలనంగా మారింది.

## ఆడుకుంటూ బియ్యం డబ్బాలోకి దూరిన బాలుడు



**ఎన్టీఆర్ జిల్లా:** అప్పటివరకూ తల్లిదండ్రుల కళ్లేదుటే ఆడుకున్న చిన్నారి ఒక్కసారిగా అదృశ్యమయ్యాడు. అల్లారుముద్దుగా పెంచు కున్న కుమారుడు కనిపించకుండా పోవడంతో భార్యభర్తలిద్దరూ అల్లాడిపోయారు. బాలుడి కోసం కుటుంబసభ్యులు, బంధువులంతా వెతకసాగారు. అర్ధరాత్రి సమయంలో చిన్నారిని చూసి షాక్‌కు గురయ్యారు. ఎంతో ప్రేమగా చూసుకున్న కుమారుడు విగతజీవిగా పడి ఉండడంతో గుండెలు పగిలేలా రోధించారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన ఉలవపూడి పవన్, సరస్వతి దంపతులు స్థానిక అరుంధతీ నగర్?లో నివాసం ఉంటున్నారు. వారికి వికాస్, వినయ్(7) అనే కవలపిల్లలు ఉన్నారు. వేసవి సెలవులు కావడంతో ఖమ్మం జిల్లా మడుపల్లిలో ఉంటున్న తన అక్క వద్దకు ఇద్దరు పిల్లలను సరస్వతి పంపింది. అయితే ఆధార్ కార్డులో మార్పులు చేయాల్సి ఉండగా చిన్నారులను తిరిగి స్వగ్రామానికి తీసుకొచ్చారు. స్థానికంగా ఉండే పిల్లలంతా కలిసి శనివారం నాడు ఆడుకోవడం మ్నెదలుపెట్టారు. ఈ క్రమంలోనే దొంగ, పోలీస్ ఆట ఆడారు. వినయ్ దాక్కునేందుకు తమ ఇంటిపైకి వెళ్లాడు.

## ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ దూకుడు




**అమరావతి:** ఏపీ మద్యం కుంభకోణం కేసుసిట్ దూకుడు పెంచింది. నిందితులుగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి ధనుంజయరెడ్డి బాలాజీ గోవిందప్పలు ఆది వారం విచారణకు హాజరు కావాలని ఇటీవల అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. విజయవాడ సిట్ కార్యాలయానికి వచ్చి విచారణకు సహకరించాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. అయితే నిందితులు ఇంత వరకు సిట్ కార్యాలయానికి చేరుకోలేదు. అసలు వస్తారా, గైర్హాజరవుతారా అనే అంశాలపై అధికారులల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటి వరకు వారి నుంచి ఎటువంటి సమాచారం రాలేదని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే మద్యం కుంభకోణం కేసులో నిందితులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ముగ్గురి ముందస్తు బెయిల్ పిటీషన్లను సుప్రీంకోర్టు తిరస్కరించింది.ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ 31గా ధనుంజయ రెడ్డి, ఏ 32 కృష్ణ మోహన్ రెడ్డి, ఏ 33 గోవిందప్ప బాలాజీలను సిట్ అధికారులు చేర్చారు. ఇటీవల అరెస్ట్ అయిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణక్య రిమాండ్ రిపోర్ట్‌లో కూడా ఈ ముగ్గురు పేర్లను సిట్ అధికారులు ప్రస్తావించారు. ఈ ముగ్గురి ఆదేశాల మేరకు అప్పట్లో డబ్బులు వసూలు చేశామని, ఈ డబ్బులు వాళ్ల వద్దకు చేరాయని విచారణలో నిందితులు పేర్కొన్నారు. ఈ రిమాండ్ రిపోర్టు ఆధారంగానే వాళ్ల పేర్లు చేర్చినట్లు మెమోలో సెట్ అధికారులు పేర్కొన్నారు.

## సాగర్ ట్రిప్‌కు అందగత్తెలు భారీ బందోబస్తు ఏర్పాటు



**నల్లగొండ :** మిస్‌వరల్డ్-2025 పోటీలకు వచ్చిన ప్రపంచ అందగత్తెలు నాగార్జున సాగర్, బుద్ధవనం తదితర పర్యాటక ప్రాంతాలను సోమవారం సందర్శించనున్నారు. ఈ మేరకు నాగార్జున సాగర్, బుద్ధవనం తదితర పర్యాటక ప్రాంతాలను పోలీసులు అష్టదిగ్బంధం చేశారు. సాగర్ పట్టణాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు సాగర్?లో విస్తృత బందోబస్తు చర్యలను తీసుకున్నారు.ప్రపంచ అందగత్తెల భద్రతా దృష్ట్యా పోలీసులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఏరియా డామినేషన్ బృందాల చేత అడుగడుగునా తనిఖీలు నిర్వహిస్తున్నారు. నాగార్జునసాగర్ లో దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రపంచ సుందరీమణులు బుద్ధ వనాన్ని సందర్శించనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో డ్రోన్ల సంచారంపై పోలీసులు నిషేధం విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## బ్రహ్మోస్ సత్తా ఏమిటో పాక్‌ను అడగండి యోగి




**లక్నో:** ఆపరేషన్ సిందూర్ భారత్ ఉపయోగించిన బహ్మోస్ క్షిపణుల సత్తాను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ ప్రశంసించారు. లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ ఫెసిలిటీని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆది వారం నాడు వర్చువల్‌గా ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌తో బ్రహ్మోస్ పవర్ ఎంటో చాలా స్పష్టంగా అందరికీ తెలిసిందని, ఇంకా ఎవరికైనా అనుమానాలు ఉంటే పాకిస్తాన్ వెళ్లి అక్కడ ప్రజలను అడిగి తెలుసుకోవాలని చమత్కరించారు.''ఉగ్రవాదానికి సంబంధించిన ఎలాంటి చర్యనైనా యుద్ధ చర్యగా భావిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చాలా స్పష్టంగా ప్రకటించారు. ఉగ్రవాదాన్ని సమూలంగా తుదముట్టిస్తే కానీ సమస్య పరిష్కారం కాదు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు సమయం వచ్చింది. ప్రధానమంతి నాయకత్వాన్ని, ఉగ్రవాద నిర్మూలనా సందేశాన్ని చాటి చెప్పేందుకు యావద్దేశం, ఉత్తరప్రదేశ్ ఏకతాటిపై నిలవాలి" అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. ఉగ్రవాదం కుక్కతోక లాంటిదని, దాన్ని సరిచేయాలంటే శాంతి వచనాలు పనిచేయవని, వారి సొంత భాషలోనే సమాధానం ఇవ్వాలని ముఖ్యమంత్రి అన్నారు. అదే బాటలో ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి గట్టి సందేశం ఇచ్చిందని చెప్పారు. బ్రహ్మోస్ క్షిపణి తయారీ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం 200 ఎకరాల భూమిని ఇచ్చిందని, ఇప్పుడు క్షిపణుల తయారీ లక్నోలోనే ప్రారంభమవుతుందని యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. లక్నోలోని ఉత్తరప్రదేశ్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. రూ.300 కోట్లతో ఈ యూనిట్ నిర్మించారు. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఈ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులు 290 నుంచి 400 కిలోమీటర్లను లక్ష్యాలను ఛేదిస్తాయి. ఇండియా, రష్యా జాయింట్ వెంచర్‌తో అభివృద్ధి చేస్తున్న ఈ సూపర్‌సోనిక్ క్షిపణలను భూమిపైన, గాలిలోనూ, సముద్రంలోనూ ప్రయోగించవచ్చు.

## యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షిణ పాల్గొన్న వేలాది మంది భక్తులు



**యాదగిరిగుట్ట :** శ్రీలక్ష్మీ నరసింహస్వామి జయంతి సందర్భంగా యాదగిరిగుట్టలో ఆదివారం ఉదయం ఆలయ నిర్వాహకులు గిరి ప్రదక్షిణ చేపట్టారు. ఆలయ ఈఓ వెంకట్ రావు ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణను ప్రారంభించగా, భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక సంస్థలు, భక్త సమాజాలకు చెందిన వారు ఉత్సాహంగా పాల్గొని గోమాత, జాతీయ పతాకాలతో భక్తులు కొండచుట్టూ ప్రదక్షిణ చేశారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. పాతగుట్ట క్షేత్రంలోనూ నరసింహస్వామి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కొండపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక, సంగీత, భజన, కూచిపూడి ప్రదర్శనలు భక్తులను అలరించాయి.

## కాలిబాట కోసం భక్తులకు "కార్పెట్లు" ఏర్పాటు చేయాలి



**భద్రాచలం(టౌన్), మే 11, :** పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు కావడంతో దక్షిణ అయోధ్య భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య దర్శనానికి భక్తుల రద్దీ పెరిగింది. నిత్యం వేల సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నారు. మే నెల కావడం, ఎండలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దేవస్థానం వారు కేవలం పడమర మెట్ల నుండి అన్నదాన సత్రం వరకే కార్పెట్లు ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో ప్రసాదాల కౌంటర్ నుండి అన్నదాన సత్రం, పడమర మెట్లు వైపుగా నడుచుకుంటూ వెళ్లాలంటే "కాలిబాట నిప్పురవ్వలు" కక్కుతుండడంతో లబోదిబోమంటూ అవస్తులు పడుతున్నారు భక్తులు. వృద్ధులు, చిన్నారుల పరిస్థితులు చెప్పనవసరం లేదు. తక్షణమే రామాలయం అధికారులు స్పందించి భక్తులకు కార్పెట్లు ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు.

## అడవిపంది దాడి.. ఇద్దరికి తీవ్రగాయాలు



**కొత్తగూడ, మే 11 :** అడవిపంది దాడిచేసిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ నుండి నర్సంపేట వెళ్లే దారిలో గువ్వలబోడు సమీపంలో నర్సంపేటకు వెళుతున్న బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి పై అలాగే ఆటోలో ప్రయాణిస్తున్న జాటోత్ లక్ష్మి (40) లపై అడవిపంది దాడి చేయగా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 సహాయంతో నర్సంపేటలోని ఏరియా హాస్పిటల్ కు తరలించారు.

## 'పుల్వామా దాడి మా వ్యూహాత్మక ప్రతిభ' అంగీకరించిన పాక్



**కాశ్మీర్ :** ఏప్రిల్ 22న పహల్గాంలో అమాయకులపై పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన సంగతి తెలిసిందే. అందులో 24 మంది భారతీయ మహిళలు నుదుటన తమ సిందూరాన్ని దూరం చేసుకున్నారు. దీంతో ఆపరేషన్ సిందూర్ స్టార్ట్ చేసింది భారత్! దీంతో... పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రమూకలపై విరుచుకుపడింది.దీనిపై స్పందించిన పాక్... అసలు ఉగ్రవాదులకు తమకూ ఎలాంటి సంబంధం లేదని.. తాము కూడా ఉగ్రవాద బాధితులమే అని బుకాయించడం మొదలుపెట్టింది. మరోపక్క ఆపరేషన్ సిందూర్ దాడిలో మరణించిన ఉగ్రవాదుల అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో జరిపించింది. ఈ సందర్భంగా ఉగ్రవాదుల శవపేటికలపై పాకిస్థాన్ జాతీయ జెండా కప్పింది!దానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు నెట్టింట వైరల్ గా మారాయి. దీంతో... పాకిస్థాన్ కు ఉగ్రవాదులకు ఉన్న సంబంధానికి ఇది తాజా ఉదాహరణ అని మెజారిటీ ప్రపచం మొత్తం అంగీకరించింది! ఆ ఫోటోలు ట్రంప్ %a% కో కూడా చూసి ఉండోచ్చు.. ఆ వీడియోలు మోడీ కో కూడా వీక్షించి ఉండోచ్చు! అయినప్పటికీ కాల్పుల విరమణకు అంగీకరించారుదీంతో... పాకిస్థాన్ లో ప్రజానికం భారత్ పై గెలిచామని సంబరాలు చేసుకుంటున్నారు. వీధుల్లోకి రాకెట్ లాంఛర్ లు, ఏకే-47 తుపాకులు తెచ్చి ర్యాలీలు చేస్తూ సంబరాలు చేసుకుంటున్నారు.

## తమ ల్యాప్‌టాప్‌లకు నిప్పు పెడుతున్న విద్యార్థులు



**హైదరాబాద్ :** ప్రస్తుత ఇంటర్నెట్ ప్రపంచంలో నిత్యం ఏదో ఒక వింత ఛాలెంజ్ ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతూ ఉంటుంది. చాలా మంది వాటిని స్వీకరించి, అద్భుతంగా ప్రదర్శి స్తారు. వారి వీడియోలు కూడా ఇంటర్నెట్‌లో విపరీ తంగా షేర్ అవుతుంటాయి. ఇదంతా లైక్‌లు, వ్యూస్ కోసం కంటిన్యూగా జరిగే తతంగమే. ప్రస్తుతం ఒక వింత, ప్రమాదకరమైన ఛాలెంజ్ వైరల్ అవుతోంది. దీనిలో ప్రజలు తమ సొంత ల్యాప్‌టాప్‌లకు నిప్పు పెడుతున్నారు. ఇంతకీ ఈ వింత ట్రెండ్ ఏమిటి? ప్రజలు ఎందుకిలా చేస్తున్నారు? వివరంగా తెలుసుకుందాం.ఈ కొత్త ఛాలెంజ్‌ను అంటున్నారు. ఇందులో పిల్లలు ఒక ప్రత్యేకమైన స్టంట్ చేస్తున్నారు. వారు తమ ల్యాప్‌టాప్ ఛార్జింగ్ పోర్ట్‌లో కాగితం, పెన్సిల్ లెడ్ లేదా ఫాయిల్ పేపర్‌ను పెడుతున్నారు. దీనివల్ల ల్యాప్‌టాప్, ముఖ్యంగా దాని ఛార్జర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవుతోంది. దీనికి సంబంధించిన అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# 300 కోట్లతో 'బ్రహ్మోస్' ఇక పాక్ కు దబిడదిబిడే




**ఉత్తరప్రదేశ్ :** భారతదేశ రక్షణ రంగంలో మరో కీలక అడుగు పడింది. దేశీయ సైనిక శక్తిని మరింత బలోపేతం చేసే దిశగా, ఉత్తరప్రదేశ్ డిఫెన్స్ కారిడార్‌లోని ఆరు నోడ్‌లలో ఒకటైన లక్నోలో బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి ఉత్పత్తి త్వరలో ప్రారంభం కానుంది. ఇది భారతదేశ వ్యూహాత్మక సామర్థ్యాలకు గణనీయమైన ప్రోత్సాహాన్నిస్తుందని రక్షణ నిపుణులు పేర్కొంటున్నారు.దాదాపు రూ. 300 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించిన బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ మే 11న అధికారికంగా ప్రారంభించబడింది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ద్వారా ఏర్పాటు చేయబడిన ఈ అత్యాధునిక యూనిట్, రక్షణ రంగంలో స్వావలంబన సాధించాలనే భారతదేశ లక్ష్యానికి బలం చేకూరుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కోసం 2021 డిసెంబర్‌లో 80 హెక్టార్ల భూమిని ఉచితంగా కేటాయించడం విశేషం. కేవలం 3.5 సంవత్సరాల స్వల్ప వ్యవధిలోనే ఈ యూనిట్ నిర్మాణం పూర్తయింది. ఉత్తరప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీశ్రీహరి ప్రతాప్ షాహి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ బ్రహ్మోస్ ప్రాజెక్ట్‌కు పూర్తి సహకారాన్ని అందించిందని, భూమిని ఉచితంగా ఇవ్వడమే కాకుండా, నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షించడం వల్లే ఇంత త్వరగా పూర్తయిందని తెలిపారు. లక్నో నోడ్‌లో బ్రహ్మోస్‌తో పాటు ఇతర రక్షణ పరికరాలు కూడా ఉత్పత్తి అవుతాయని, ఇది లక్నోకు.. రాష్ట్రానికి రక్షణ రంగంలో ప్రత్యేక గుర్తింపును తెస్తుందని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ అధికారి ఒకరు మాట్లాడుతూ లక్నోలో బ్రహ్మోస్ క్షిపణి యూనిట్‌ను ఏర్పాటు చేయడం ఒక ప్రధాన వ్యూహాత్మక చర్య అని పేర్కొన్నారు. ఇది దేశ సైనిక బలాన్ని పెంచడమే కాకుండా, జాతీయ భద్రత , రక్షణ ఆధారిత అభివృద్ధికి ఉత్తరప్రదేశ్‌ను కీలక కేంద్రంగా నిలుపుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఇది రాష్ట్రంలోనే మొట్టమొదటి అత్యాధునిక, హైటెక్ రక్షణ తయారీ యూనిట్ అని, ఇది ఏరోస్పేస్ పరిశ్రమ అభివృద్ధికి దోహదపడుతుందని, ఆధునిక తయారీ సాంకేతికతలను రాష్ట్రానికి తీసుకువస్తుందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఇప్పటికే ఉత్తరప్రదేశ్‌లో ఉన్న ఏరోస్పేస్ కంపెనీలకు అనేక అవకాశాలు లభిస్తాయని, యంత్రాలు , పరీక్షల కోసం కొత్త సాంకేతికత అభివృద్ధి అవుతుందని పేర్కొన్నారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 500 మంది ఇంజనీర్లు , సాంకేతిక నిపుణులు నేరుగా ఉపాధి పొందుతారని, అదనంగా, వేలాది మంది నైపుణ్యం కలిగిన, పాక్షిక నైపుణ్యం కలిగిన , సాధారణ కార్మికులకు పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వివరించారు. కాగా బ్రహ్మోస్ ఏరోస్పేస్ అనేది (రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ) , రష్యన్ ఫెడరేషన్ ప్రభుత్వానికి చెందిన మాషినోస్ట్రోయేనియా మధ్య ఒక విజయవంతమైన జాయింట్ వెంచర్. 'బ్రహ్మోస్' అనే పేరు భారతదేశంలోని బ్రహ్మపుత్ర నది (బలానికి ప్రతీక) , రష్యాలోని మోస్క్వా నది (శాంతికి ప్రతీక) పేర్ల కలయికతో ఏర్పడింది. 50.5% భారతీయ , 49.5% రష్యన్ యాజమాన్యంతో ఏర్పాటైన బ్రహ్మోస్ ఏరోస్పేస్, విదేశీ ప్రభుత్వంతో కలిసి భారత ప్రభుత్వం స్థాపించిన మొట్టమొదటి రక్షణ జాయింట్ వెంచర్‌గా చరిత్ర సృష్టించింది.

## కేజీ ఉల్లి రూ.300.. చికెన్ రూ.600 పాక్ లో దారుణ పరిస్థితి



**ఇస్లామాబాద్ :ఢిల్లీ :** భారత్ మీద అనుక్షణం విషాన్ని కక్కుతూ.. ఉగ్రదాడులకు మాస్టర్ మైండ్ గా వ్యవహరించే పాకిస్తాన్ కు తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు మొదలు పెట్టిన ఆపరేషన్ సిందూర్ అనంతరం చోటు చేసుకున్న పరిణామాలు తెలిసిందే. తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్.. ఆ విషయాన్ని వదిలేసి భారత్ తో కయ్యానికి కాలుదువ్వే తీరు మొదట్నించి చూస్తున్నదే. యుద్ధమే వస్తే వారానికి మించి పోరాటం చేయలేదని.. ఆ దేశానికి సీన్ లేదని రక్షణ రంగ నిపుణులు చెబుతున్న పరిస్థితి. యుద్ధం సంగతి తర్వాత ఉద్రిక్త పరిస్థితుల్ని హ్యాండిల్ చేసే సామర్థ్యం ఆ దేశానికి లేదన్న విషయం తాజాగా అర్థమైంది. భారత్ తో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల్లో పాకిస్తాన్ లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి.ఓవైపు భారత్ లో పరిస్థితులు బాగోలేవన్న తప్పుడు ప్రచారాన్ని చేస్తున్న పాక్.. ముందు తన దేశంలోని దారుణ పరిస్థితుల్ని సరిదిద్దుకోవటం లేదు. తాజాగా నెలకొన్న ఉద్రిక్త వాతావరణంలో భారత ఆర్థిక పరిస్థితి బలంగా ఉండటమే కాదు.. దేశ వ్యాప్తంగా ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదు. సరిహద్దు రాష్ట్రాల్లోని పరిమిత సంఖ్యలో మాత్రమే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.ఇదిలా ఉంటే పాకిస్తాన్ పరిస్థితి మాత్రం దారుణంగా మారింది. కేవలం మూడురోజుల ఉద్రిక్త వాతావరణానికే పాకిస్తాన్ లో తీవ్రమైన ఇంధన కొరత చోటు చేసుకోవటం గమనార్హం. ఇస్లామాబాద్ లో 48 గంటల పాటు పెట్రోల్ బంకులకు బంద్ ప్రకటించటం దీనికి నిదర్శనంగా చెప్పాలి. అంతేకాదు.. పెట్రోల్.. డీజిల్ ధరలు భాగా పెరిగాయి. ప్రస్తుతం ఆ దేశంలో పెట్రోల్ లీటరు రూ.279.80 ఉండగా.. డీజిల్ రూ.262కు చేరుకుంది. ఇంత ధర పెట్టేందుకు సిద్ధమవుతున్నా.. పెట్రోల్.. డీజిల్ లభించని దుస్థితి.ఇదిలా ఉండగా.. నిత్యవసర వస్తువుల ధరలు కూడా భారీగా పెరిగి పోయాయి. ఉల్లిపాయిలు కేజీ రూ.330కు చేరుకోగా.. నిమ్మ కాయలు కేజీ రూ.900లకు చేరుకున్నాయి. చికెన్ ధర కేజీ రూ. 600 కాగా.. డజన్ కోడిగుడ్ల ధర రూ.300గా మారింది. దీంతో.. పాకిస్తాన్ ప్రజల జీవన వ్యయం తాజా ఉద్రిక్త పరిస్థితులు మరింతగా పెరిగిపోయింది. సింధు జలాల ఒప్పందం బ్రేక్ తర్వాత పాకిస్తాన్ వ్యవసాయం.. జలవిద్యుత్ ఉత్పత్తి భారీవ్యగా పడిపోయింది. వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోయాయి. ఆహార కొరత సమస్య ఆ దేశాన్ని వెంటాడుతోంది.ఆహార ధరలు పెరగటం ఒక ఎత్తు అయితే.. ఔషధాల కొరత కారణంగా కొన్ని ఆసుపత్రుల్లో నిర్వహించాల్సిన శస్త్రచికిత్సలను వాయిదా వేస్తున్నారు. దీంతో.. పాక్ ప్రజలు హాహాకారాలు చేస్తున్నారు. ఈ ఆర్థిక కష్టాలతో పలువురు పాకిస్తానీయులు అక్రమ రవాణా ద్వారా దేశాన్ని విడిచి పెట్టాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు.

## అమ్మ మీద ప్రేమ వ్యక్తం చేయండిలా హ్యాపీ మదర్స్ డే



**హైదరాబాద్ :** సృష్టికి మూలం అమ్మ. సృష్టికర్త అయిన బ్రహ్మని కూడా సృష్టించింది అమ్మే అని చెబుతారు. అటువంటి అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. అమ్మ ఓ అమృతమయి. సృష్టిలో ఉన్న అన్ని సంబంధాలలోనూ నిష్కల్మషమైనది, ప్రేమకు ప్రతిరూపంగా నిలిచేది తల్లి బిడ్డల బంధమే. కన్న బిడ్డల కోసం ఎండనక, వాననక కష్టించి పనిచేసే వారి జీవితాలకు పూల బాటలు వేసిన తల్లులు ఎందరో.అమ్మల కోసం ప్రత్యేకమైన రోజు మదర్స్ డేఅటువంటి తల్లులను గురించి గుర్తు చేసుకునేది, అమ్మతనాన్ని అపురూపంగా జరుపుకునే ప్రత్యేకమైన రోజు మదర్స్ డే. ఇంటర్నేషనల్ మదర్స్ డే సందర్భంగా వన్ ఇండియా అందిస్తున్న ఈ ప్రత్యేక కథనం. త్యాగమూర్తులు అయిన తల్లుల కోసం, ఆ తల్లులను ప్రేమించే పిల్లల కోసం.ప్రతి తల్లి తన పిల్లల పట్ల అంతులేని ప్రేమను కనబరుస్తుంది. బిడ్డ పుట్టినప్పటినుంచి పెరిగి పెద్దదయ్యే వరకు మాత్రమే కాదు, వాళ్లకు పెళ్లిళ్ళు, వాళ్ల పిల్లలు పెద్దవాళ్లు అవుతున్నా సరే తల్లికి తమ పిల్లలు ఇంకా చిన్నపిల్లలుగానే కనిపిస్తారు. బ్రతికున్నంత కాలం వాళ్ళ మీద పరిపూర్ణమైన ప్రేమను చూపించేది తల్లి మాత్రమే. బిడ్డలకు చిన్నకష్టం వచ్చిందన్నా సరే తల్లి విలవిలలాడుతుంది. అటువంటి తల్లిని ఈరోజు చాలామంది నిర్దాక్షిణ్యంగా నిరాదరణకు గురిచేస్తున్నారు.అమ్మ పట్ల ఉండాల్సింది ఇదేతమను కని, పెంచి పెద్ద చేసిన తల్లిని వృద్ధాప్యం వచ్చిన తర్వాత చూడాలంటే ఇబ్బందిగా ఫీల్ అవుతున్నారు. ఇక అమ్మ గొప్పతనం గురించి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం, మదర్స్ డే వంటి రోజులు వచ్చినప్పుడే గుర్తు చేసుకోవడం కూడా ప్రధానంగా చూస్తున్నాం. అయితే ప్రత్యేకమైన రోజుల్లోనే కాదు ప్రతిరోజు అమ్మ పట్ల కాస్తంత శ్రద్ధ ఉంటే చాలు ఆ తల్లి చాలా సంతోషిస్తుంది.అమ్మకు ఇది ఇవ్వండి చాలువయసు మీద పడిన తర్వాత తల్లి పిల్లలనుంచి కోరుకునేది కాసింత ప్రేమ. ఆ ప్రేమను అందించగలిగితే ఆమె చాలా సంతోషంగా జీవించగలుగుతారు. ఎంతో సాధించాం ఎంతో ఎదిగాం అని చెప్పుకునే ప్రతి ఒక్కరి జీవితంలో అమ్మ పాత్ర గణనీయమైనది. తల్లి పిల్లల విజయంలో కీలక భూమిక పోషిస్తుంది. నిస్వార్థమైన సహకారాన్ని అందిస్తుంది. అటువంటి అమ్మను ఒక్క మదర్స్ డే రోజు మాత్రమే కాదు ప్రతిరోజు ప్రేమగానే చూడాల్సిన అవసరం ఉంది.ప్రతీరోజూ అమ్మ రోజేప్రపంచంలోని అనేక దేశాలలో మనల్ని కని పెంచి పెద్ద చేసిన తల్లికి కృతజ్ఞతలు తెలియజేయడానికి మదర్స్ డే జరుపుకుంటారు. విదేశాలలో మన భారతీయ సంస్కృతిలో ఉండే కుటుంబవ్యవస్థ లాంటి వ్యవస్థ లేదు కాబట్టి మదర్స్ డేని ప్రత్యేకంగా నిర్వహించుకుంటారు. కానీ భారతీయ సంస్కృతి చాలా ప్రత్యేకమైనది. భారతీయ సంస్కృతిలో తల్లి పాత్ర చాలా ముఖ్యమైంది. కనుక మన సంస్కృతిలో ప్రతీరోజూ అమ్మదే.అమ్మ మీద ప్రేమ బహుమతులతో కాదు, ఇలా చూపించాలి ప్రతి సంవత్సరం మే నెలలో వచ్చే రెండో ఆదివారం ప్రపంచవ్యాప్తంగా మదర్స్ దడే జరుపుకుంటారు. మన భారతదేశంలో కూడా మే నెలలో వచ్చే రెండో ఆదివారాన్ని మదర్స్ డే గా జరుపుకుంటాం. ఇక నేడు మదర్స్ డే సందర్భంగా బహుమతులు ఇచ్చి, విలువైన వస్తువులు ఇచ్చి అమ్మ పట్ల ప్రేమ చూపించే వారున్నారు. అయితే వారంతా ఒక్కరోజే కాదు ప్రతీ రోజూ అమ్మదే అనే విషయం గుర్తు పెట్టుకోవాలి.అమ్మను ప్రేమగా పలకరించి,

ఆమె చిన్న చిన్న అవసరాలు తీరిస్తే అదే అమ్మకు పండుగ రోజు. వయసు మీద పడిన తర్వాత వృద్ధాశ్రమాలకు అమ్మలను పరిమితం చెయ్యకుండా అమ్మను ప్రేమగా చూసుకోవాలి. అమ్మకు చిన్న చిన్న పనులలో చేదోడు వాదోడుగా ఉండటం, మీవంతు కాస్త సహనంతో అమ్మతో ప్రవర్తించటంతో పాటు ఆమె అవసరాలు తీరిస్తే చాలు.. అమ్మ చాలా సంతోషంగా ఫీల్ అవుతుంది.అమ్మ సంతోషంగా ఉన్నరోజే నిజమైన మదర్స్ డే.

## వీర జవాన్ శవపేటిక మోసిన నారా లోకేష్ అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు



**గోరంట్ల :** భారత్ పాక్ యుద్ధంలో తెలుగుబిడ్డ వీరమరణం పొందారు మురళీ నాయక్. ఆయన స్వగ్రామమైన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని కల్లి తాండాలో.. అశ్రునయనాల మధ్య అంత్యక్రియలను నిర్వహించారు. మురళీనాయక్ పార్థివ దేహానికి పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం.. మంత్రి లోకేష్ ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతే కాకుండా అంతిమ వీడ్కోలు యాత్రలో సైతం అమర జవాన్ శవపేటికను స్వయంగా తన భుజాలపై మోశారు. మురళీ నాయక్ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా అండగా నిలుస్తాయని హామీ ఇచ్చారు.పాకిస్థాన్‌తో జరిగిన ఎదురుకాల్పుల్లో మురళీనాయక్.. చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించడం అత్యంత బాధాకరమని అన్నారు. సరిహద్దుల్లో మన సైనికులు అహర్నిశలు పోరాడుతున్నందునే దేశ ప్రజలంతా సురక్షితంగా ఉండగలుగుతున్నారని మంత్రి పేర్కొన్నారు. చనిపోతే భారత జెండా కప్పుకుని చనిపోతా ఆయన వ్యాఖ్యానించేవారని మంత్రి గుర్తుచేసుకున్నారు.ఇక మురళీనాయక్ కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.50 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు మంత్రి లోకేశ్ ప్రకటించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి సత్యకుమార్ యాదవ్‌లతో చర్చించిన అనంతరమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు వారి కుటుంబానికి 5 ఎకరాల వ్యవసాయ భూమి, ఇల్లు నిర్మించుకోవడానికి 300 గజాల ఇంటి స్థలం కేటాయించనున్నట్లు వెల్లడించారు. మురళీ నాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కూడా కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు.మరోవైపు మురళీనాయక్ అంత్యక్రియలు వారి సొంత భూమిలోనే నిర్వహిస్తున్నందున, అక్కడే ఆయన జ్ఞాపకార్థం ఒక మెమోరియల్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు అలానే జిల్లా కేంద్రంలో మురళీనాయక్ చేస్తామన్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు



**అమరావతి:** ఏపీలో ఉపాధ్యాయ బదిలీలకు రంగం సిద్ధమైంది. ఈ సారి బదిలీలతో పాటుగా పదోన్నతులను ఒకే సారి చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు తుది కసరత్తు జరుగుతోంది. విద్యా సంవత్సరం ప్రారంభం లోగానే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిగాయి. అనేక సూచనలు వచ్చాయి. వీటిని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం ఇప్పుడు బదిలీలు - పదోన్నతుల మార్గదర్శకాలు సిద్ధం చేసింది. జీవో 117కు ప్రత్యామ్నాయంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ జీవో విడుదల చేయనుంది.ఉపాధ్యాయ బదిలీలకు ఏపీ పాఠశాల విద్యాశాఖ రంగం సిద్ధం చేసింది. సోమ లేదా మంగళవారం బదిలీల షెడ్యూలు విడుదలకు తుది కసరత్తు కొనసాగుతోంది. ఈసారి బదిలీలు, టీచర్ల పదోన్న తులను ఒకేసారి చేపట్టాలని నిర్ణయించారు. ఇందు లో భాగం గా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు నిర్వహించారు. జీవో 117కు ప్రత్యామ్నా యం, పదోన్నతులు, బదిలీలపై సంఘాల నేతల అభిప్రాయాలు తీసుకున్నారు. అలాగే ప్రభుత్వ విధానాన్ని వారికి వివరించారు. సర్వీసు పాయింట్లను ఏడాదికి 0.5 నుంచి 1కి పెంచాలని సంఘాలు కోరగా ఈ ఏడాదికి కుదరదని తేల్చేశారు. అలాగే కొత్తగా ఏర్పాటుచేసే మో డల్ ప్రై మరీ స్కూళ్లలో మిగులు స్కూల్ అసిస్టెంట్లను ప్రధానోపాధ్యాయులుగా నియమిస్తా మని చెప్పారు.కాగా, ఈసారి బదిలీల్లో నెగటివ్ పాయింట్లు కూడా ఉంటాయని, విధులకు అనధికారికంగా గైర్హాజరైతే నెలకు ఒక పాయింట్ చొప్పు న గరిష్ఠంగా పది నెగటివ్ పాయింట్లు కేటాయిస్తారని పేర్కొన్నారు. అయితే.. ఉన్నత పాఠశాలల్లో టీచర్స్ సంఘం నేతలు కోరారు.

# డీఐజీ మరియు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు

**మంత్రాలయంలో ఎస్సై శివాంజల్ తనిఖీలు నిర్వహించారు**





**మంత్రాలయం:**కర్నూలు జిల్లా మంత్రాలయం లో భద్రత దృశ్య కర్నూలు జిల్లా ఇన్చార్జి ఎస్పి ఆదిరాజ్ సింగ్ రానా ఆదేశాల మేరకు ఆదివారం మంత్రాలయం ఎస్సై శివాంజల్ తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్‌లో. టర్మిటరీలో క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితుల ను. ప్రైవేట్ లాడ్జిలలో కూడా ప్రత్యేకంగా తనిఖీ చేశారు మంత్రాలయం పరిసర ప్రాంతాలలో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఎస్ఐ శివాంజల్ సూచించారు

# బాల త్రిపుర సుందరి అమ్మవారికి 160 గ్రాముల వెండి అందజేత...



**భీమవరం :**భీమవరం మెంటేవారి తోటలోని శ్రీవిజయ కనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారి వెండి పీఠానికి దాతలు 160 గ్రాముల వెండిని విరాళాలు అందించారు. భీమవరం కు చెందిన నార్ని రాజా బులిస్వామి, వనజ దంపతులు 110 గ్రాముల వెండి, నార్ని రామకృష్ణ దంపతులు, నార్ని శ్రీనివాస్ దంపతులు 50 గ్రాముల వెండి మొత్తం 160 గ్రాముల వెండిని విరాళంగా ఆలయ ఆలయ అభివృద్ధి కమిటీకి అందించారు. ఆలయ అర్చకులు పూజలు చేసి దాతలకు అమ్మవారి చిత్ర పటాన్ని అందించి సత్కరిం చారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీవారికి సంప్రదాయబద్ధంగా తిరుప్పావడ సేవ....



**భీమవరం :** భీమవరం జెపి రోడ్డులోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా అదివారం సంప్రదాయబద్ధంగా తిరుప్పావడ సేవ నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారి అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేదిక్తంగా వేద మంత్రాలతో తిరుప్పావడ సేవ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, చైర్మన్ మంతెన రామ్ కుమార్ రాజు, భక్తులు పాల్గొన్నారు.

# పాలిష్ చేయబడిన బియ్యాన్ని తింటున్నారా..? ఎన్ని అనర్ధాలు కలుగుతాయంటే..?



ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి బియ్యమే ప్రధాన ఆహారంగా ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఆసియా దేశాల వారు బియ్యాన్ని అధికంగా తింటారు. అయితే బియ్యం పేరు చెబితే అందరికీ తెల్లగా పాలిష్ చేయ బడిన బియ్యమే గుర్తుకు వస్తాయి. చాలా మంది బియ్యం తెల్లగా ఉంటే కానీ తినరు. బియ్యాన్ని యంత్రాల్లో అనేక మార్లు పాలిష్ చేసి మీద ఉండే పొట్టు చాలా వరకు పోయేలా చేస్తారు. దీంతో బియ్యం తెల్లగా మారి మెరుస్తుంది. అయితే వాస్తవానికి ఇలా పాలిష్ చేయబడిన బియ్యాన్ని తినడం మంచిది కాదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పూర్వ కాలంలో చాలా మంది దంపుడు బియ్యాన్నే తినేవారు. కానీ దాని స్థానంలో పాలిష్ బియ్యం వచ్చి చేరింది. ఇది అనేక దుష్పరిణామాలను కలిగిస్తుందని వారు అంటున్నారు. జీర్ణ వ్యవస్థపై ప్రభావం..పాలిష్ చేయబడిన బియ్యంలో ఫైబర్ ఉండదు. బియ్యంపై పొట్టును పూర్తిగా తొలగిస్తారు. కనుక ఫైబర్ కూడా పొట్టుతోపాటే పోతుంది. అలాంటి బియ్యాన్ని తింటే మనకు ఫైబర్ అసలు లభించదు. దీంతో పాలిష్ చేయబడిన బియ్యాన్ని తింటే జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా తిన్న అన్నం సరిగ్గా జీర్ణం కాదు. మలబద్దకం ఏర్పడుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను కలగజేస్తుంది. జీర్ణాశయం ఎల్లప్పుడూ నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. పొట్టలో అసౌకర్యం కూడా ఏర్పడుతుంది. పాలిష్ చేయబడిన బియ్యంలో బి విటమిన్లు ఉండవు. అనేక బి విటమిన్లతోపాటు ఐరన్, మెగ్నిషియం, జింక్ వంటి మినరల్స్‌ను కూడా కోల్పోతాం. అలాగే పాలిష్ చేయబడిన బియ్యంలో యాంటీ ఆక్సిడెంట్లు ఉండవు. బియ్యాన్ని పాలిష్ చేయడం వల్ల పొట్టులో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లను కూడా కోల్పోతాము. రోగ నిరోధక వ్యవస్థపై..పాలిష్ చేయబడిన బియ్యాన్ని తింటే అనేక పోషకాలు లభించవు. కనుక పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా విటమిన్ బి1, బి3లతోపాటు ఐరన్, జింక్ లోపం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. దీని వల్ల రోగ నిరోధక శక్తి సైతం తగ్గుతుంది. వ్యాధులు వచ్చే అవకాశం పెరుగుతుంది. కాబట్టి పాలిష్ చేయబడిన బియ్యం పరోక్షంగా రోగాలకు కారణ మవుతుందని ఈ విషయం ద్వారా స్పష్టమవుతుంది. పాలిష్ చేయబడిన బియ్యం డయాబెటిస్ ఉన్నవారికి అసలు ఏమాత్రం మంచిది కాదు. ఈ బియ్యం గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ అధికంగా ఉంటుంది. దీన్ని అన్నంగా చేసి తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అమాంతం పెరుగుతా యి. ఇది మధుమేహం ఉన్నవారికి కీడు చేస్తుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు పాలిష్ చేయబడిన బియ్యాన్ని ఎట్టి పరిస్థితిలోనూ తినకూడదు. టాక్సిన్లు చేరుతాయి..పాలిష్ చేయబడిన బియ్యాన్ని తింటే అధికంగా బరువు పెరుగుతారు. ఫైబర్ ఉండదు కనుక తిన్న అన్నం మొత్తం మన శరీరంలో కొవ్వుగా మారుతుంది. దీంతో బరువు పెరిగి టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకా శం ఉంటుంది. ఇది గుండె జబ్బులకు కూడా దారి తీస్తుంది. పాలిష్ చేయబడిన బియ్యం లో ఆర్సెనిక్ స్థాయిలు అధికంగా ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఇలాంటి బియ్యాన్ని తింటే శరీరంలో టాక్సిన్లు చేరుతాయి. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను కలగజేస్తుం ది.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని మంగళగిరి గ్రామీణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు మంగళగిరి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్**



**మంగళగిరి:**బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరించారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ, గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆదివారం మంగళగిరి మండలం చిన్న కాకాని గ్రామంలో గల రాజ్ కమల్ రోడ్డు, హాయ్ ల్యాండ్, మరియు నూతనంగా నిర్మించిన బెస్ట్ బైపాస్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న నిర్మానుష్యమైన ప్రదేశాలలో గస్తీ నిర్వహించి బహిరంగ మద్యపానం సేవిస్తున్న వ్యక్తులను మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ మరియు సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రజా జనజీవనానికి వారి స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా బహిరంగ మద్యపానం చేయడం చట్టరీత్యా నేరమని బహిరంగ మద్యపానం చేసేవారిని ఉపేక్షించేది లేదని, అదేవిధంగా మండల రూరల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరిపిన ఇటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ వెంకట్ హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని, బహిరంగ మద్యపానం సేవిస్తే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకట్ హెచ్చరించారు. మద్యం సేవించడంతోనే నేరాలు మొదలవుతాయని కావున మద్యపానానికి దూరంగా ఉండాలని మంగళగిరి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ సూచించారు.

# వేసవిలో చిన్నారులు తగు జాగ్రత్తలు పాటించాలి....

**మధర్ నెస్ హాస్పిటల్లో లిటిల్ వెల్ నెస్ క్యాంప్...**



**,భీమవరం :**వేసవిలో పిల్లలు ఎక్కువగా ఎండలో ఉండడం వల్ల నీరసంగా ఉంటారని, పిల్లల ఆరోగ్యానికి కొన్ని జాగ్రత్తలు పాటించడం అవసరమని మధర్ నెస్ పౌండర్ అండ్ డైరెక్టర్, శిశువు, చిన్నపిల్లల వ్యాధుల సీనియర్ వైద్య నిపుణులు డా వి వంశీ శివరామరాజు అన్నారు. భీమవరం జెపి రోడ్డులోని మధర్ నెస్ ఫెర్టిలిటి ఉమెన్ అండ్ చిల్డ్రన్ హాస్పటల్లో ఆదివారం చిన్నారుల కోసం లిటిల్ వెల్ నెస్ క్యాంప్ ను నిర్వహించారు. డా వంశీ మాట్లాడుతూ వేసవి వేడి పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. అలాంటి వేళ తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. వేసవిలో పిల్లలకు డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్, చర్మ వ్యాధులు వస్తాయని, వైద్యులు సూచించిన జాగ్రత్తలు పాటించడం, పాలు, పండ్ల రసాలు, ద్రవపదార్థాలు ఇవ్వడం అవసరమని అన్నారు. శిశువులు, చిన్న పిల్లలకు వేడిగాలులో ఎంతో జాగ్రత్తలు పాటించాలని, వేడి వాతావరణంలో అనారోగ్య శిశువులు, పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. అనంతరం చిన్నారులకు ప్రాథమిక ఆరోగ్య చెకప్, పోషణ, ఎత్తు, బరువు, సంపూర్ణ ఆరోగ్య తదితర పరీక్షలను నిర్వహించారు. ప్యాన్సీ డ్రెస్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డా వంశీ చైతన్య వర్మ, డా కలిదిండి మానస శ్రవ్య, డా ఏ గోకుల్ నాథ్, డా పి సందీప్ చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మా గ్రామానికి కరెంటు సౌకర్యం కల్పించండి

**దివిటీలు వెలుగులో రాత్రిపూట భోజనాలు.**





**అనంతగిరి :**అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం రొంపల్లి పంచాయతీ పరిధిలో కొండ శిఖర గ్రామ మైన గూడెం గ్రామంలో 20 కుటుంబాలు గ్రామంలో జీవనం సాగిస్తున్నారు. గూడెం అనే రెవెన్యూ గ్రామం. దట్టమైన అడవి మధ్యలో మా గూడెం గ్రామం ఉంది. రాత్రి వేళలో బిక్కు బిక్కు మని ఎప్పుడు తెల్లారుతుందని భావిస్తూ పడుకుంటున్నామన్నారు,

మా గ్రామంలో స్కూల్ చదువుకున్న పిల్లలు ఉన్నారు. దివిటీలు వెలుగులో రాత్రిపూట చదువుకుంటారు. మా గ్రామంలో పండగలో పెళ్లిళ్లు జరిగితే దివిటీలు వెలుగులోనే జరుగుతాయన్నారు, నేటికీ మా గ్రామాల్లో ఫోన్ టీవీలు చూడాలంటే. కనీసం 20 కిలోమీటర్ల దూరం వెళ్లవలసిన పరిస్థితి. స్వతంత్రం వచ్చి నేటికీ 76 సంవత్సరాలు అవుతున్న అభివృద్ధి పేరు మీద కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని ప్రకటనలు గుప్పిస్తున్న పాలకులు,నేటికీ మాకు కరెంటు సౌకర్యం ఇవ్వకుండా చీకట్లోనే మమ్ముల్ని ఇబ్బందులు గురి చేస్తున్నటువంటి క్రూర జంతువులు మధ్య జీవనం సాగించవలసిన పరిస్థితి. ఎన్నికలకు నాయకులు వస్తారు. ఓట్లేస్తే వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇస్తారని నేటికీ మమ్మల్ని బ్రతుకు వెలుగులు లేవని వాపోయారు,


అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన మా గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించడం లేదని డిజిటల్ ఇండియా పేరుతో మా గ్రామం చీకట్లో మగ్గుతున్నామన్నారు, ఇప్పటికైనా మా గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని గూడెం ఆదివాసి గిరిజనులు డిమాండ్ చేసారు.

# మదర్స్ డే సందర్భంగా శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 91 ఏళ్ల వయసు కలిగిన కలిగొట్ల కామేశ్వరమ్మకు సత్కారం...

**,భీమవరం:** సృష్టిలో తల్లి ప్రేమ ఎంతో గొప్పదని, అమృతం ఉందో లేదో అది ఆయుష్షు పోస్తుందో లేదో తెలియదు కానీ "అమ్మ" మాత్రం తన ఆయుష్షును సైతం మనకే పోస్తుందని కాళ్ల మండల వ్యవసాయ శాఖ అధికారిణి చామర్తి వాసుకి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆదివారం మాతృ దినోత్సవాన్ని భీమవరం పట్టణం రామ్ లక్ష్మణ్ నగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా 91 ఏళ్ల వయసు కలిగిన కలిగొట్ల కామేశ్వరమ్మకు పాద పూజ చేసి సత్కరించారు. వాసుకి మాట్లాడుతూ జీవితాంతం పిల్లలే తన సర్వస్వం గా భావించే అమ్మ ప్రేమను మించిన ప్రేమ ప్రపంచంలో మరొకటి లేదని అన్నారు. జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కే.సత్య నారాయణ రాజు, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ నవమాసాలు మోసి కని పెంచి మనల్ని ప్రయోజకుల్ని చేసిన అమ్మ ముఖంలో సంతోషం ఉండేలా చూసుకుంటే కొంతైనా అమ్మ రుణం తీరుతుందనిన్నారు. సర్వస్వాన్నీ బిడ్డల కోసం అర్పించే తల్లిని మించిన దైవం మరొకటి లేదన్నారు. అనంతరం కామేశ్వ రమ్మను సత్కరించారు. కార్యక్రమంలో సుబ్బ రాజు,అరసవల్లి సుబ్రమణ్యం,లైబ్రేరియన్

# శ్రీ యోగానంద లక్ష్మి నర్సింహా స్వామి అధ్యయనోత్సవ - కళ్యాణ బ్రహ్మోత్సవాలు



**నర్సింహులపేట:**మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట మండల కేంద్రంలో కపిల గిరి పై వేంచేసి యున్న శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయం కాకతీయుల కాలానికి ముందే వెలసి ఉందని, నర్సింహా స్వామి పేరు మీదుగానే గ్రామానికి నర్సింహులపేట అనేపేరు వచ్చిందని,ఈ ప్రాంత ప్రజల ప్రగాఢ విశ్వాసం, స్వామివారు భక్తులుమొక్కితే కోరికలు తీర్చే యోగానంద లక్ష్మి నర్సింహా స్వామిగా ఖ్యాతి గడించారు,ఈ పురాతన దేవాలయం ఉమ్మడి వరంగల్ జిల్లాలోఎంతో ప్రసిద్ధి గాంచింది, స్వామివారికి సంతానం లేని దంపతులు సంతానం కలిగితే స్వామివారి పేరు పెట్టుకుంటామని మొక్కితే సంతనం కలిగించే మహిమగల స్వామిగా, ఈ ప్రాంత ప్రజల ప్రగాఢ విశ్వాసం, చుట్టు ప్రక్కల ప్రాంతాలవాసులు సంతానం కలగగానే వారి పిల్లలకుస్వామి వారి పేరు పెట్టుకునేవారు. అంతటి ప్రసిద్ధి చెందిన స్వామి వారి కళ్యాణ ఉత్సవాలు, శ్రీ యోగానంద లక్ష్మి నర్సింహా సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివారి తిరు కళ్యాణోత్స వాలు ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల త్రయోదశి నుండి వైశాఖ తదియ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయి. స్వామి వారి కల్యాణోత్సవం వైశాఖ పూర్ణిమనాడు కనుల పండుగగా కళ్యాణ ఘట్టాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించబడతాయి. తేదీ 12 మే 2025 సోమవారం ఉదయం 9 గంటలకు జతః స్థానార్చనము, అగ్ని ప్రతిష్ట, మూల మంత్రహవనములు సాయంత్రం 7 గంటలకు ఎదురు కోలు, స్వామివారి తిరు కల్యాణోత్సవము తేదీ 13 మే 2025 మంగళవారం ఉదయం 9 గంటలకు వేద విన్నపం, చమస్థానార్చనములు, నిత్య హూమ బలిహారణము, సుదర్శన హూమము. తేదీ 14 మే 2025 బుధవారం సాయంత్రం 5 గంటలకు పారువేట, దోపుఉత్సవం, బండ్లు తిరుగుట, తేదీ 15 మే 2025 గురువారం చక్రస్నానాలు, ఏకాంత సేవలు, చేసి వేద పండితులు కళ్యాణ ఉత్సవాలకు ముగింపు పలుకుతారు కావున భక్తులందరూ స్వామివారి తిరు కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని, ట్రస్ట్ చైర్మన్ నూకల గౌతం రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు కుమారాచార్యులు తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కుప్పం రైల్వే స్టేషన్ పట్టాలపై గుర్తుతెలియని మృతదేహం



**కుప్పం :** కుప్పం రైల్వే స్టేషన్ లో రైలు పట్టాలపై ఆదివారం ఉదయం ఓ గుర్తు తేలి యని మృతదేహం లభ్యమయింది. శేషాద్రి ఎక్స్ ప్రెస్ రైలు రైలు కిందపడి కుప్పం రైల్వే స్టేషన్ లో మృతి చెందాడు.ఆత్మహత్య చేసుకు న్నాడా? లేదా శేషాద్రి ఎక్స్ ప్రెస్ రైలు ఎక్కే క్రమంలో కాలు జారి కింద పడ్డాడా అనేది రైల్వే పోలీసు దర్యాప్తులో తెలియాల్సిఉంది.కుప్పం రైల్వే పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆర్మీ జవాన్ కు ఘన నివాళులు



**కుప్పం :** కుప్పం నియో జకవర్గం రామకుప్పం మండలం లో కూటమి నేతలు వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళి నాయక్‌కు ఆదివారం ఘన నివాళులుఅర్పించారు. అనంతరం వారు ఆర్మీ జవాన్ చిత్రపటంతో జైహింద్ జై భారత్ అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, జనసేన నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెగళ్లపాడులో టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ



**,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి ప్రోత్సాహంతో, ఆయన మార్గదర్శకత్వంలో కూడిన ఆశీస్సులతో మర్రిపాడు మండల టీడీపీ అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ టీడీపీ అధ్యక్షులు శాఖమూరి నారాయణనాయుడు ఆదేశాల మేరకు మర్రిపాడు మండలం, పెగల్లపాడు పంచాయతీ గ్రామ టీడీపీ అధ్యక్షులు, డబ్బుగొట్టు తిరుపతయ్య ఆధ్వర్యంలో శనివారం టీడీపీ సభ్యత్వ ఐడి కార్డుల పంపిణీ కోలాహలంగా నిర్వహించారు. టిడిపి సభ్యత్వాలు నమోదు చేసుకోవడం వల్ల ప్రతి ఒక్కరికి భీమా లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పుచకట్ల శ్రీనివాసులు, దుద్దుకూరు శేఖర్, పుచకట్ల సుధాకర్, మనం హనుమయ్య, డబ్బుగొట్టు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డబ్బుగొట్టు తిరుపతయ్య మాట్లాడుతూ ,ఇది కేవలం సభ్యత్వం మాత్రమే కాదు రాష్ట్ర అభివృద్ధికి, నైతిక రాజకీయాలకు, ప్రజాస్వామ్యానికి చేసిన ప్రతిజ్ఞ అని ఆయన పేర్కొన్నారు.

# కల్యాణం .. కమనీయం... ..

**సాంప్రదాయ బద్ధంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం .. పట్టు వస్త్రాలను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు....**





**,భీమవరం :** కళ్యాణం.. కమనీయం .. శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. భీమ వరం జెపి రోడ్డులోని శ్రీపద్మా వతి వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి స్వామివారి కళ్యాణ మహోత్స వాన్ని నిర్వహించారు.రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) స్వామి వారి కళ్యాణ మహో త్సవానికి పట్టు వస్త్రాలను ముత్యాల తలంబ్రాలను అందించారు. అనంతరం వేద మంత్రాలతో కళ్యాణ మహోత్స వాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు కళ్యాణాన్ని తిలకించారు.కార్యక్రమంలో ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, చైర్మన్ మంతెన రామ్ కుమార్ రాజు, కూటమి నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని తుద ముట్టించడమే మన లక్ష్యం....



**భీమవరం :**పాకిస్తాన్ వంకర బుద్ధిని తరిమికొట్టాలని, ఉగ్రవాదాన్ని తుద ముట్టించడమే మన లక్ష్యమని యూత్ హాస్టల్స్ సభ్యులు నందమూరి రాజేష్, ఆటో యూనియన్ ఓనర్స్ అండ్ వర్కర్స్ జిల్లా అధ్య క్షులు యింటి సత్యనారాయణ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం వెంకట్రామ థియేటర్ వద్ద ఆదివారం జయహో భారత్ అంటూ నినాదాలు చేస్తూ శాంతి ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ పెహల్గామ్ దాడిలో 22 మంది పర్యాటకులను విచక్షణారహితంగా కాల్చి చంపిన వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించకూడదన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, ప్రజా నాట్య మండలి సభ్యులు ఎస్ కే చాన్ భాషా, మెగా ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షులు చల్లా రాము, కొప్పినిడి బాబీ, కోయ రాంబాబు మాట్లాడుతూ సీజ్ ఫైర్ అని చెల్లిన పాకిస్తాన్ వంకర బుద్ధితో మళ్ళీ కాల్పులు జరపడం సిగ్గు చేటని, ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదులను అంతమొందించాలని అన్నారు. యావత్ ప్రపంచం భారత్ సైన్యానికి పూర్తి మద్దతు తెలియజే స్తుంద న్నారు. భారత సైన్యానికి మనోధైర్యం కల్పించడానికి శాంతియుత ర్యాలీలు చేపడుతున్నామని అన్నారు.

# శివుని రమణమ్మ" గారి మొదటి వర్ధంతి సందర్భంగా అన్నదానం

**ఆత్మకూరు:**శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆత్మ కూరు పట్టణంలోని బ్రాహ్మణ వీధికి చెందిన "శివుని రమణమ్మ" మొదటి వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు చల్లా రవీంద్ర రెడ్డి(%ఖూూ%) సౌజన్యంతో ఆత్మకూరు పట్టణ సమీపంలోని వెంకట్రావుపల్లి గిరిజనకాలనీలో నివాసముంటున్న గిరిజనులకు "ఐక్య ఫౌండేషన్" ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐక్య ఫౌండేషన్ చైర్మన్ పయ్యావుల రామకృష్ణ చౌదరి మాట్లాడుతూ శివుని రమణమ్మ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్న దానం నిర్వహించారని "అన్నిదానాలకన్నా అన్నదానం గొప్పదని" ఈ కార్యక్రమంలో సుమారు 230 మందికి పైగా భోజనం అందజేసామని నిరుపేదల ఆకలిబాధ తీర్చేందుకు ముందుకొ





చ్చిన చల్లా రవీంద్ర రెడ్డికి(USA) వారి కుటుంబ సభ్యులకు ఐక్య ఫౌండేషన్ తరపున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐక్య ఫౌండేషన్ చైర్మన్ పయ్యావుల రామకృష్ణ చౌదరి,యడ్ల విష్ణువర్ధన్ రెడ్డి,తుమాటి శ్రీధర్ రెడ్డి,కార్తీక్ చౌదరి,అంగన్వాడి కార్యకర్త పెంచలమ్మ మరియు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు మరియు ఎల్లారెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న టిటిడి పాలకమండలి సభ్యులు వై. సీతారామరెడ్డి. భీమ రెడ్డి

**మంత్రాలయం:**కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్న టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి . అనంతరం వేద పండితులు తీర్థ ప్రసాదాలను అందజేయగా పెద్దాయన కు నర్సిరెడ్డి. శాలువ కప్పి సన్మానించారు. మరియు. చిలకలడోన ఎల్లారెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమానికి మంత్రాలయం లో జరిగిన కళ్యాణ మండపము నందు నూతన వధూవరులను ఆశీర్వదించిన. టిటిడి పాలక మండలి సభ్యులు వై .సీతారామరెడ్డి .. ఇ కార్యక్రమంలో





వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, రిటైర్డ్ తహసీల్దార్ వర్మ , హరి నారాయణ రెడ్డి. మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ భీమయ్య. తదితరులు ఉన్నారు.

# భారత సైన్యానికి మనమంతా సంఘటితంగా మద్దతు ప్రకటిద్దాం....

**యుద్ధం ముఖ్యం కాదు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించడమే మన లక్ష్యం....**
**ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ నాగరాణి....**

**భీమవరం :** భారత సైన్యానికి మనమంతా సంఘటితం గా మద్దతు ప్రకటిద్దామంటూ శనివారం భీమవరం అడ్డ వంతెన మూర్తి రాజు విగ్రహం నుండి నుండి టాటా విగ్రహం వరకు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా అధికారులు, విద్యార్థులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రజలతో ర్యాలీ నిర్వహిం చారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా ఉగ్రవాదులు సామాన్య ప్రజలను, మిలటరీ అధికారులను పొట్టన పెట్టుకున్నారని ఎంతో శాంతియుతంగా ఉన్నా దాన్ని అలుసుగా తీసుకొని ఇటీవల జరిగిన పెహల్గామ్ దాడిలో మతం పేరుతో 22 మంది పర్యాటకులను విచక్షణా రహితంగా కాల్చి చంపా





రన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదులను అంతమొం దించడం జరిగిందన్నారు.రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ యావత్ ప్రపంచం మనకు మద్దతుగా నిలిచిందన్నారు. మనకు యుద్ధం ముఖ్యం కాదని సమస్యను శాంతి యుతంగా పరిష్కరించ డమే మన ఉద్దేశం అన్నారు.భారత సైన్యానికి మనోధైర్యం కల్పించడానికి భీమవరం, ఉండి నియోజకవర్గాల స్థాయిలో పెద్ద ఎత్తున సమైక్యత ర్యాలీ నిర్వహించుకోవడం జరిగింద న్నారు.జిల్లా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ మనమందరం భారతీయులం, భారత దేశంపై ఎటువంటి దాడులు జరిగిన ఉపేక్షించేది లేదని అన్నా రు. అడిషనల్ ఎస్పీ వి భీమరావు, ఎక్సైజ్, అగ్నిమాపక శాఖ, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు, వివిధశాఖల జిల్లా అధికారులు,విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

# మాత్రృ దినోత్సవం సందర్భంగా అమ్మకు గౌరవం

**గోపాలపట్నం::** అమ్మ.. వేలు పట్టి నడకనే కాదు, మనసుపెట్టి నడతను నేర్పుతుంది పిల్లలకు! ముద్దు చేస్తూ గోరుముద్దలను.. ప్రేమతో కలిపి పెట్టి పెంచుతుంది,ఇంతింతై వటుడింతై అన్నట్టు బిడ్డ ఎదుగుతుంటే లోలోన సంబర పడుతుంది,అందుకే సృష్టిలో అమ్మతనం కన్నా కమ్మదనం మరెందులోనూ లేదంటారు,అందుకే అమ్మల కోసం ప్రత్యేకంగా ఈ లోకంలో ఓ దినోత్సవం అంటూ జరుపుకుంటాం,అలాంటి ఓ అమ్మ గురించి... అమ్మల దినోత్సవం రోజున స్మరించుకొని.. అమ్మతనాన్ని గుండెల నిండా నింపుకుందాం,అని కళా సేవా పీఠం వ్యవస్థాపకులు నందవరపు సోములు అన్నారు,గ్రేటర్ విశాఖ 92 వ వార్డు గోపాలపట్నం ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రి వద్దగల మాతృమూర్తి విగ్రహం వద్ద కళా సేవా పీఠం ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మాతృమూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి నమస్సు మాంజలి ఘటించారు,ఈ సందర్భంగా నందవరపు సోములు ప్రసంగిస్తూ మాతృమూల సేవా సంస్థ వ్యవస్థాపకులు కీర్తిశేషులు కోన వెంకట్రావు కు ఈ సందర్భంగా నివాళులర్పించారు,పీఠం గౌరవ అధ్యక్షులు చందు సుబ్బారావు ప్రసంగిస్తూ సృష్టిలో ప్రతి మనిషిని నవ మాసాలు మోసి కని పెంచిన 'అమ్మ' ఆప్యాయత,



అనురాగం, మమకారం వెలకట్టలేనిది అని అన్నారు,అధ్యక్షులు గోరపల్లి బంగారాజు మాట్లాడుతూ అనురాగమూర్తి అమ్మ. అమ్మ మంచితనం, స్ఫూర్తి ఎంత చెప్పినా తక్కువే. కనిపించని దైవం కన్నా కనిపించే దైవం అమ్మ అన్నారు,మాజీ అధ్యక్షులు గోరకల రామదాసు ప్రసంగిస్తూ అమ్మఅనే పిలుపులోనే ఆత్మీయత ఉంది, తాను తినకున్నా తన పిల్లలకు తినిపించి తృప్తి పడుతుంది,అని అన్నారు,ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాసరావు ప్రసంగిస్తూ నేటి యువతకు తల్లి యొక్క విశిష్టతను తెలియజేయు కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని అన్నారు, కమిటీ సభ్యులు ఎం. ఎన్. వి శ్రీనివాస్ ప్రసంగిస్తూ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులలో అవగాహన కల్పించడమే కాకుండా వారి తల్లులను పూజించడం వారికి పాదాభివందనం చేయించడం మొదలగు కార్యక్రమాలు చేపట్టడం స్వర్గీయ కోన వెంకట్రావు నేతృత్వంలో అనేక కార్యక్రమాలు జరిగేవి,అనేక పాఠశాలలో 'అమ్మ' పై విద్యార్థులకు వ్యాసరచనలు నిర్వహించి వారికి బహుమతులను అందజేయడం జరిగేదని అన్నారు,ఈ సందర్భంగా మాజీ గౌరవ అధ్యక్షులు తాండ్రంగి రామారావు మాట్లాడుతూ "మనం మన తల్లిదండ్రుల ను ప్రేమించడం, వారిని గౌరవించడం, పూజించు విధానం మన పిల్లలు అలవర్చుకునేలా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని" అన్నారు,అనంతరం కేతు నాగలక్ష్మి కు మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా సత్కరించరి,ఈ కార్యక్రమంలో స్వర్గీయ కోన వెంకట్రావు కుటుంబ సభ్యులు పాల్గొని మాతృమూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు,కంపర కనకరాజు, మిద్ది అప్పారావు, వై. రమణారావు, నవీన్ మాస్టారు, టి. రామచంద్ర రావు, బల్ల రమణ, ఏ. ఎస్. ఆర్. కిషోర్, విశ్వేశ్వరరావు, సాలాపు శ్రీనివాసరావు, వానపల్లి విజయలక్ష్మి, కృష్ణవేణి ,గంట్యాడ పద్మ, కోన కామేశ్వరి, కోన కిషోర్, కోన శ్రావణి ,కోన పి. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తిని విడనాడాలి సత్ప్రవర్తన తో మెలగాలి

**రౌడీ షీటర్లు భూ దందాలు, సెటిల్మెంట్లు, గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటాం**
**ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం**
**రౌడీ షీటర్ లో ఆయా గ్రామాలలో రౌడీయిజానికి దిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**
**పిడియాక్ట్ లు, కేసులు నమోదు చేయడం జరుగుతుంది**
**మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్**

**మంగళగిరి.:**రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగా లని,ఎలాంటి గొడవలకు, భూదందాలకు పాల్పడకూ డదని మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. ఆదివారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి



ఉండాలని, ఎలాంటి గొడవలకు, భూదందాలకు, ప్రజలను భయ భ్రాంతులకు గురి చేయడం,దౌర్జన్యాలకు, అ సాంఘిక కార్యకలాపాలకు, గ్రామీణ ప్రాంతాల లో విద్వేషాలు సృష్టించకుండా ఉండాలని, అన్ని వివాదాలకు దూరంగా ఉండాలనిరూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. అలా కాకుం డా గొడవలు సృష్టించి ప్రజలను భయాందోళనకు గురిచేస్తే పిడి యాక్టు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన రౌడీ షీటర్లను హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా రౌడీషీటర్లు, రౌడీయిజానికి పాల్పడినట్లయితే గ్రామీణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# డా బిఆర్ అంబేడ్కర్ భవన కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక....



**భీమవరం :** భీమవరం డా బిఆర్ అంబేద్కర్ భవన కమిటీ ట్రస్ట్ నూతన కార్యవర్గం సభ్యులను వీరమ్మ పార్క్ సమీపంలోని అంబేద్కర్ భవనంలో ఎన్నుకున్నారు. ట్రస్ట్ ఫౌండర్ గా కేసి రాజు, గౌరవాధ్యక్షులు కోనా జోసెఫ్, డా గూడపాటి శాంతరావు, అధ్యక్షులు ముచ్చల ఎస్తేర్ రాణి, కార్యదర్శి గంటా సుందర్ కుమార్, ఉపాధ్యక్షులు ఈది రవి, చిగురుపాటి సందీప్ లను ఎన్నుకున్నారు. వీరితోపాటు ట్రస్ట్ సహాయ కార్యదర్శి పిల్లి ముసలయ్య, ట్రెజరర్ కందికట్ల వినయ్ దేవ్, సలహాదారులు కందికట్ల జోషి, పిల్లా డైమండ్ రాజు, ఎద్దు ఏసుపాదం, జంగం మాణిక్యాలరావు, పాలపర్తి ప్రియదర్శిని, లీగల్ ఎడ్వయిజర్ టీఈ ప్రశాంత్, సభ్యులు మతా సురేష్ బాబు, గొల్ల రాజ్ కుమార్, ఆలమూరి బాబ్జీ, యాళ్ల వెంకటేశ్వరరావు, గెడ్డం జార్జ్ లను ఎన్నుకున్నారు. ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని, డా బిఆర్ అంబేద్కర్ ఆశయాల కు అనుగుణంగా పని చేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు అన్నారు.
భవన కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

## కందిమళ్ళ జయంతి కుమార్ ఉపనయనం వేడుకలకు హాజరై బ్రహ్మయ్య

**/ నేలకొండపల్లి :**నేలకొండపల్లి మండల కేంద్రంలో మాజీ ఉపసర్పంచి కందిమళ్ళ హరిబాబు కుమారుడు జయంతి కుమార్ ఉపనయనం వేడుకలకు నేలకొండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య డీసీఎంఎస్ డైరెక్టర్ నాగబండి శ్రీనివాసరావు, అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు మరికంటి రేణుబాబు, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్.కె హుస్సేన్,కమదన ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారుదు

## మంగాపురం తండా లో పలు వివాహ వేడుకలకు హాజరైన మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**నేలకొండపల్లి మే 11:** నేలకొండ పల్లి మండలం మంగాపురం తండాలో దీరావత్ బాలాజీ-శాంతి,శ్యామల కుమారుడు గోపి-నందిని ల వివాహ వేడుకకు హాజరై వధూవరులకు నూతన వస్త్రాలు బహుకరించి అక్షింతలు వేసి ఆశీర్వదించిన రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవింద రావు,నల్లాని మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు

## పెబ్బేరు పట్టణ విద్యార్థికి మెడికల్ ఎంట్రెన్స్ లో రాష్ట్రస్థాయి ర్యాంకు



**-అభినందనలు తెలిపిన పట్టణ వాసులు.**

**,పెబ్బేరు:-**వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సి పల్ పట్టణానికి చెందిన కాటమోని బస్వరాజ్ గౌడ్ చిన్న కుమారుడు కాటమోని సిద్ధార్థ తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం వెలువడిన ఇంజనీరింగ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ఎంట్రెన్స్ టెస్ట్ మెడికల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 159 వ ర్యాంకు సాధించాడు.ఈ విద్యార్థి ఇంటర్ విద్య హైదరాబాదులోని శ్రీ చైతన్య అకాడమీలో చదివినట్లు విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు. మెడికల్ విభాగంలో ఈ విధమైన ర్యాంకును పెబ్బేరు పట్టణానికి చెందిన విద్యార్థి సాధించడం గర్వకారణంగా ఉందని పట్టణ వాసులు అభినం దనలు తెలుపుతున్నారు.జీవితంలో వైద్య ఆరోగ్య విభాగంలో ఇంకా ఉన్నతమైన చదువులు చదివి పెబ్బేరు పట్టణ మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యంగా భావిస్తున్నట్లు విద్యార్థి సిద్ధార్థ తెలిపారు.

## రెండవ రోజు ఘనంగా చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు



**,పెబ్బేరు:-**పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో భూ సమేత చెన్నకేశవ స్వామి మూడు రోజుల ఉత్సవాలలో భాగంగా ఆదివారం రెండవ రోజు స్వామివార్ల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉత్సవాలలో గ్రామస్తులు,బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మది

**-తల్లిదండ్రులను గౌరవిద్దాంబిఅమ్మను కాపాడుకుందాం.**
**-మాతృ దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి.**



**,పెబ్బేరు:-**సాక్షాత్తు పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మదని అలాంటి అమ్మను గౌరవించుకుని పూజించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.తన ప్రాణం పణంగా పెట్టి మనకు ప్రాణం పోసి ప్రయోజకులను చేసిన అమ్మలను అనాథలుగా వదిలేయరాదని,ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించి వారి ఆఖరి రోజుల్లో అండగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఉరుకుల పరుగుల జీవితంలో కన్న తల్లిదండ్రులను కనుక్కున్న బిడ్డలను నిర్లక్ష్యం చేయరాదన్నారు.పిల్లలకు చిన్ననాటి నుంచి తల్లిదండ్రుల పట్ల భక్తి శ్రద్ధలతో,వినయ విధేయతలతో ఉండేలా చూడాలన్నారు.

## గన్ని వీరాంజనేయులుకు హృదయపూర్వక శుభాకాంక్షలు

**ములిశెట్టి నాగన్న.**



**కుక్కునూరు మండలం ఏలూరు జిల్లా.**
**మే 11:**. ఏలూరు డిసిసిబి చైర్మన్, రాష్ట్ర ఏపీ సి ఓ బి చైర్మన్ గా నియమితులైన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేసిన కుక్కునూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు.

# నెల నెలా వైద్య శిబిరంలో భాగంగా 29 వ వైద్య శిబిరంలో 138 మంది రోగులకు వైద్య సేవలు

**నేలకొండపల్లి మే 11:**నేరకొండపల్లి మండల కేంద్రం లో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 29వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 138మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. శరత్ మాక్సివిజన్ ఖమ్మం వారిచే 25 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ షుగర్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు.ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతి నెల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండీ జనరల్ మెడిసిన్, డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్ ఎంబీబీఎస్ , వాలంటీర్లకు ఆయన



ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీపీ చెక్ చేసి,మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత,,ప్రభుత్వాసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్ ,వసుంధర ఒకేషనల్ విద్యార్థులకు,ఎన్టీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి గెల్లా జగన్మోహన్ రావు దంపతులు అల్పాహార వితరణ చేశారు.ఈ



కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కోశాధికారి గొడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు కట్టెకోల వెంకటేశ్వర్లు,దండా సూర్య నారాయణ, కొంగర నారాయణరావు,ఎస్.కె జమాల్ పాషా, మరియు వాలంటీర్ సేవలు అందించినవారు వల్లంచెట్ల భాస్కరరావు , ఏలూరి కోదండ రామారావు , దండా సైదారావు, అబ్దుల్ రహీం ఈగ వసుంధర, బి హారిక సామాల మల్లికార్జున్, డి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.ఏటుకూరి రామారావు చైర్మన్ నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ నేలకొండపల్లి

# పార్టీ అభ్యున్నతికి రాజీలేని పోరాటం







**అధిష్టానం ఆదేశం మేరకు కార్యక్రమాలు**
**ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు కొలుకురి నరసింహా రెడ్డి**

**పటాన్ చెరు :**కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి రాజులేని పోరాటం కొనసాగిస్తామని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రమ శక్తి అవార్డు గ్రహీత కొలుకూరి నరసింహారెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ముందుకు సాగుతామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శక్తి అవార్డు గ్రహీత, సంగారెడ్డి జిల్లా ఐ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి సన్మాన కార్యక్రమం టి జి ఐ ఐ సి కార్యాలయం లో ఆదివారం జరిగింది. కారిక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేం ౕ న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ సురేష్ కుమార్ షెట్కర్, తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ డి సి సి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి హాజరు అయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి కష్టపడి కార్మిక సంఘానికి కార్మికులకు వారి హక్కుల కొరకు నిరంతరం కృషి చేస్తున్న సంగారెడ్డి జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కోల్కురి నరసింహారెడ్డి శ్రమను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నరసింహారెడ్డి కార్మికులకు అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడం జరిగింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పక్షపాతి అని అన్నారు. అనంతరము శ్రమశక్తి అవార్డు గ్రహీత కొలుకూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పారిశ్రామికవాడలోని కార్మికులకు అందిస్తున్న నిరంతర సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం తనకు శ్రమశక్తి అవార్డు అందించడం సంతోషించదగిన తగిన విషయం అన్నారు. ప్రభుత్వాధి నేతలు అన్నపై నమ్మకాన్ని అమలు చేయకుండా వారి ఆదేశానుసారం భవిష్యత్తులో కార్మికుల శ్రేయస్సు కోసమే కాల్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా కార్యక్రమంలో రామచంద్ర పురం కార్పొరేటర్ శ్రీ పుష్ప నగేష్ యాదవ్, ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ డి చంద్రశేఖర్, హెచ్ ఎం ఎస్ జాతీయ కార్యదర్శి సుదర్శన్ రావ్, ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయిలు ప్రసాద్,ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ యాదవ్, జనార్దన్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు కార్యవర్గం రాజేందర్ రెడ్డి, సుందర్ శ్రీదర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మెన్ డా ఆదిత్య రెడ్డి మహేంద్ర ఏం ఆర్ ఎఫ్ ఆర్డినెన్స్ తొషిబా ఏసియన్ పెయింట్స్ కిరిబి పలు ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమల నాయకులు కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతీన్, అతిక్, చిన్న ముదిరాజ్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# “”మాతృత్వం....”” ఒక గొప్ప వరం

**,పెబ్బేరు:-**మాతృత్వం...ఆడపిల్లగా జన్మించి కొన్ని సంవత్సరాలు తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండి ఆచారం మరియు శాస్త్ర అనుగుణంగా ఒక ఇంటి ఆడపిల్లను మరొక ఇంటికి కోడలు పిల్లగా పంపుతూ పుట్టింటి లక్ష్మీదేవిగా భావించే ఆడపిల్ల పెళ్లి అనంతరం వివాహ జీవితంలో ఆలుమగల మధ్య సంసారవాహికంలో ఆ ఇద్దరి జంట జీవితానికి ఒక కొత్త మలుపును సృష్టించి సమాజానికి కొత్త ప్రాణాన్ని ఇవ్వడం మాతృత్వంగా ఆ తల్లి జీవితంలో మరిచిపోలేని సంఘటనతో పుట్టిన బిడ్డకు లేదా కుమారుడికి తల్లిగా భావించే మాతృత్వ దినోత్సవంను భారతదేశంతో పాటు ప్రపంచంలోని ఆస్ట్రేలియా, కనడా,స్పెయిన్, ఫ్రాన్స్, మెక్సికో, యునైటెడ్ స్టేట్స్ లాంటి




దేశాలలో మాతృత్వ దినోత్సవాన్ని జరుపుకుంటారు. మాతృత్వ దినోత్సవాన్ని నిశితంగా పరిశీలించినట్లయితే ప్రతి సంవత్సరం మే నెల రెండవ ఆదివారాన్ని మాతృత్వ దినోత్సవం గా జరుపుకోవడం మనం చూడవచ్చు.ఈ రెండవ ఆదివారం తేదీలు వేరైనప్పటికీ ఆదివారం మాత్రమే గుర్తించదగ్గ విషయము.ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుమారులు లేదా కూతుళ్లు తల్లులకు గుర్తుండిపోయే విధంగా గ్రీటింగ్ కార్డులు ఇవ్వడం మరియు పూల బొకేలు, కేకులు కట్ చేయడం లాంటివి, కుటుంబం మొత్తం గుమి కూడడం,ఇదే సందర్భాన తల్లులకి ఆభరణాలు, బట్టలు, చేతితో చేసిన అల్లికలు బహుమతిగా ఇవ్వడం కొన్ని దేశాలలో జరుగుతున్న కార్యక్రమాలు.ఈ సందర్భంగా మాతృమూర్తులందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు.

# ఖమ్మంలో ఘనంగా జరిగిన తెలంగాణ జన సమితి పార్టీ సదస్సు

**తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయం ప్రారంభం ప్రారంభించిన వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**

**ఖమ్మం:**ఖమ్మం లో ఆదివారం ప్రశాంతి నగర్ లో తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ప్రారంభించారు. కొలిపాక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని మాట్లాడారు .ఉద్యమకారులు ఎవ్వరు అధైర్య పడొద్దు.కేసీఆర్ చెప్పిన మోసపూరిత మాటల వల్లే ఈ రోజు ప్రతిపక్షం లో ఉండటానికి కారణం అయిందని,ఖమ్మం జిల్లా లో క్రియాశీలక పాత్ర పోషించడమే మన పార్టీ లక్ష్యం అని కోదండరాం కార్యకర్తలకు పిలుపునిచ్చారు.విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న నాయకులకు ఎప్పుడు ప్రాధన్యత ఉంటుందన్నారు.కోట్లాడి తెలంగాణ తెచ్చిన మనం ముందు వరసలో ఉన్నామని,ఇపుడు చివరి వరుసలోకి నెట్టివేయబడ్డడానికి కారణం గతపాలకుల కుట్ర కారణం అన్నారు.జై తెలంగాణ అంటే ఆనాడు నవ్విన వాళ్ళు ఎంతోమంది ఉన్నారని,కొందరు ఆంధ్ర నాయకులు హేళన చేసి అవమానిస్తే రక్తం మరిగిపోతుందని గుర్తుచేశారు.ఎంత అవమానించినా దీక్షతో పోరాడమని,ఎంతోమంది ప్రాణత్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం సాధ్యం అయిందన్నారు.నిప్పు కొరకాసు లాగా మండి బలిదానాలు చేసుకున్న విద్యార్థులు ఎందరో ఈ రాష్ట్రం కోసం పోరాడితే,ఈనాడు ఏదో పదవులు ఆశించి ఆనాడు పోరాడలేదని ప్రచారాలు చేయడం కేసీఆర్



కుటుంబం పనిగా పెట్టుకుందన్నారు.తెలంగాణ వస్తె బ్రతుకుతో పాటు బ్రతుకుదెరువు ఉంటదనుకున్నాం,కానీ తెలంగాణ వచ్చినాక మనల్ని పక్కకు నెట్టేశారని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ ను పక్కకు పెట్టి బిఆర్ఎస్ పార్టీ పెట్టుకున్నారు.ఇంత పోరాడినందుకు కనీసం ఇల్లు అయినా ఇస్తారనుకున్నాం,కానీ ఇవ్వలేదని అన్నారు.ఈ ప్రభుత్వంలో కాస్త గుర్తింపు వచ్చిందని, కౌన్సిల్ లో కూడా ఉద్యమ కారులు గురించి లేవనెత్తలేదన్నారు. ప్రతి ఉద్యమ కారుడికి 250 గజాల జాగా ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఉద్యమ కారుల మిగిలిన దానికి కూడా పోరాడాల్సిన అవసరమే ఉన్నది.మన ఆకాంక్ష ను ప్రభుత్వానికి తెలిజేస్తా,హామీ అమలు అయ్యేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఉద్యమ రికార్డు ను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.దాన్ని మనం మార్చాలని కేవలం కేసీఆర్ మాత్రమే తెలంగాణ సాధకుడని,ఉద్యామకారులను హేళన చేసి బలవంతంగా పక్కకు నెట్టివేశారని వివరించారు.పార్టీ ఐతే పెట్టాం కానీ,డబ్బుల తో నిండిపోయిన ఈ రోజుల్లో ముందుకు రాలేకపోతున్నామని రాజకీయాలు డబ్బు చుట్టూ కాకుండా ప్రజల చుట్టూ తిరగాలని కోరుతున్నట్లు ప్రకటించారు.ఖచ్చితంగా రాజకీయాలు మారాలని జిల్లాలో,రాష్ట్రం లో మా బలం తక్కువే అయినా 7 ఏళ్లు గడిచినా కూడా దుకాణం బంధు మాత్రం చేయలేదన్నారు.కాళేశ్వరం వద్దు అన్నా కేసీఆర్ వినలేదన్నారు.కరెంట్ కొనుగోలులో కూడా



లోపాలున్నాయన్నాం.ఇపుడు మేము చెప్పింది నిజం అయిందని స్పష్టం చేశారు.పని చేసుకుంటూ పోతే ఫలితం అదే వస్తుందని 100 ఏళ్ళు పోరాడితే గాని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, మనషులుగా మిగలాలి డబ్బులుగా ,భూములుగా కాదన్నారు.ఈ 7 ఏళ్లలో చాలా నిస్పృహకు గురయ్యాం.కానీ మూత వేసుకోలేదని ఎక్కడో ఒక దగ్గర లక్ష్యాన్ని చేరుకుంటామని కార్యకర్తల్లో మనోధైర్యం కల్పించాలని నాయకులకు సూచించారు.త్వరలో విస్తుత స్థాయి సమావేశం ఉంటుందని నిరుద్యోగం ఈ జిల్లాలో బాగా ఉందని,ఉపాధి అవకాశాలు లేక యువత మాదక ద్రవ్యాలకు,డ్రగ్స్ కు అలవాటు పడుతున్నారన్నారు.కుల గణన గొప్ప విషయం అని కష్టం లేకపోతే ఫలితం ఉండదు.మా కష్టానికి ప్రతిఫలమే తెలంగాణ రాష్ట్రం మేమే,మాకే అంటే కుదరదు మానవీయ మార్చేందుకు మీరందరూ కలసి రావాలి.వారం రోజుల్లో జిల్లా కమిటీ ప్రకటిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు,తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్,తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్,రాష్ట్ర యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలీం పాషా,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ కృష్ణారావు,ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటిన ఆసరయ్య,ఖమ్మం నగర నాయకులు ఎస్కే మహబూబ్ బాషా,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రసాద్,వైరా నియోజకవర్గ నాయకులు ఎస్కే అక్బర్,డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## అమరవీరులకు నివాళులుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన కూటమి నాయకులు. కుక్కునూరు



మండలం ఏలూరు జిల్లా. మే 11: కుక్కునూరు లో ఆపరేషన్ సింధుర్ లో అమరులైన తెలుగు జవాన్ లు మురళి నాయక్ మరియుసచిన్ యాదవ్ రావు లకు అశ్రు నివాళిని తెలియజేస్తూ వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోట్లాదిమంది ప్రార్థనలో భాగంగా కుకునూర్ ఓటమి నాయకులు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నర్వహించారు ..కుకునూరు ప్రధాన రహదారి వద్ద నుండి అమరవీరుల నివాళులర్పిస్తూ మౌనం పాటించారు జై జవాన్ జై జై జవాన్ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ మన కోసం దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు మనం ఎంతో రుణపడి ఉన్నామని జాతి కోసం కుటుంబాన్ని వదిలి అమరలైన వీర జవాన్లకు నా నవాళ్ళని తెలియజేశారు దేశం కోసం ప్రాణాలర్పించిన యుద్ధభూమిలో మృతి చెందిన జవాన్లు ఎప్పటికీ మన హృదయాల్లో నిలిచి ఉంటారని జనసేన పార్టీ మండల అధ్యక్షులు యుగంధర్ అన్నారు ఈ కార్యక్రమంలో కుక్కునూరు ఉప సర్పంచ్ పిచ్చుక రాజు , రమారాజు, నరేంద్ర రాజు, జనసేన ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, కోశాధికారి లక్ష్మణ్ , ములిసేట్టి నరేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అమృత ఫలం.. ఐస్ ఆపిల్!



తాటి ముంజలు.. ఎండకాలంలో మాత్రమేలభించే అమృత ఫలాలు. చూసేందుకు తెల్లని మంచు ముద్దలా నోట్లో వేసుకుంటే కరిగిపోయే వీటిని 'ఐస్ యాపిల్' అని పిలుస్తారు. ఎన్నో పోషకాలు, విటమిన్లతో నిండిన ఈ పండ్లు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందిస్తాయి.తాటి ముంజల్లో యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి బ్యాక్టీరియల్, యాంటి క్యాన్సర్, యాంటి డయాబెటిక్ లక్షణాలు అధికం.ఇవి.. వివిధ వ్యాధులను దరిచేరనీయకుండా.. మన ఆరోగ్యానికి భరోసా కల్పిస్తాయి. తాటిముంజల్లో నీటి శాతం ఎక్కువ. కాబట్టి, వేసవిలో డీహైడ్రేషన్‌ను సమర్థంగా నివారిస్తాయి. వడదెబ్బకు గురైనవారికి తక్షణ ఉపశమనం అందిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెర పదార్థాలను సమతుల్యం చేస్తాయి. శరీరాన్ని చల్లబరచడంతోపాటు రోగ నిరోధక శక్తిని పెంచడంలోనూ సహాయపడతాయి. ఇందులో అధికంగా లభించే ఫైబర్.. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.ఇక తక్కువ కేలరీలతో కూడిన తాటిముంజలు బరువు తగ్గడంలోనూ సాయపడతాయి. ముంజల్లో లభించే యాంటి ఆక్సిడెంట్లు.. చర్మ ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. ఫైటోకెమికల్స్, ఆంథోసయనిన్ లాంటివి శరీరంలో వివిధ రకాల ట్యూమర్స్, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేస్తాయి. వీటిని తాటి ముంజలు నిర్మూలిస్తాయని పలు పరిశోధనల్లో తేలింది. అందుకే, ఐస్ యాపిల్స్‌ను రెగ్యులర్‌గా తినేవారు.. వివిధ క్యాన్సర్ల బారిన పడకుండా ఉంటారని పరిశోధకులు చెబుతున్నారు. ఇక ఇందులోని పొటాషియం.. కాలేయ సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది.ఇక చాలామంది గర్భిణులు మలబద్ధకం, అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. అలాంటివాళ్లు తాటిముంజలను తీసుకుంటే.. వారి జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అసిడిటీ, మలబద్ధకం తగ్గుముఖం పడతాయి. ఎండల్లో తిరగడం వల్ల ముఖంపై వచ్చే చిన్నచిన్న మొటిమల్లాంటి పొక్కులను తాటి ముంజలు సమర్థంగా అడ్డుకుంటాయి. అయితే, కొందరు ముంజలపై గోధుమ రంగులో ఉండే పొట్టును తీసేసి.. కేవలం తెల్లటి పదార్థాన్ని మాత్రమే తింటారు. కానీ, ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయని, అది ఆరోగ్యానికి మరింత మంచిదంటున్నారు నిపుణులు.

## రోజూ కొర్రలను ఆహారంలో భాగం చేసుకుంటే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే..!



ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరుగు తున్న చాలా మంది పోషకాలు కలిగే ఉండే ఆహారాలను తినేందుకు ఆసక్తిని చూపి స్తున్నారు. అందులో భాగంగా నే చాలా మంది మిల్లెట్లను ఆహారంలో భాగం చేసుకుం టున్నారు. వీటినే చిరు ధాన్యాలు లేదా సిరి ధాన్యాలు అని కూడా పిలుస్తారు. మిల్లెట్లను తినడం వల్ల ఎంతగానో ప్రయోజనం ఉంటుందని పోషకాహార నిపుణులు, ప్రకృతి వైద్య నిపుణులు చెబుతుండడంతో మిల్లెట్లకు డిమాండ్ బాగానే పెరిగింది. మిల్లెట్లతో చేసిన అనేక ఆహారాలు, తినుబండారు, బిస్కెట్లు వంటివి కూడా మనకు అందుబాటులో ఉంటున్నాయి. అయితే మిల్లెట్లలో వేటికవే అనేక ప్రత్యేకతలను కలిగి ఉన్నా చాలా మంది తింటున్న వాటిలో కొర్రలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. మన పూర్వీకులు కొర్రలను అధికంగా తినేవారు. కొర్రలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.అనేక పోషకాలు..కొర్రలలో అనేక పోషకాలు ఉంటాయి. వీటిల్లో ఉండే కార్బోహైడ్రేట్లు మన శరీరానికి శక్తిని అందిస్తాయి. కొర్రలలో ఉండే ప్రోటీన్లు కండరాలకు శక్తిని అందించి కండరాలు నిర్మాణం అయ్యేలా చూస్తాయి. కొర్రల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆకలిని నియంత్రిస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కొర్రలలో నియాసిన్, థయామిన్, రైబోఫ్లేవిన్ అనే పలు రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఐరన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం, క్యాల్షియం, జింక్, మాంగనీస్ వంటి మినరల్స్ కూడా కొర్రల్లో సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ మన శరీరంలో జీవక్రియలు సరిగ్గా నిర్వహించేందుకు దోహదం చేస్తాయి.డయాబెటిస్, గుండె జబ్బులకు..కొర్రల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల కొర్రలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కొర్రలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. కొర్రలలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్డీఎల్)ను పెంచుతుంది. దీంతో బీపీ, కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది. కొర్రలలో అధికంగా ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.ఎముకల దృఢత్వానికి..కొర్రలలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. మలబద్ధకం ఉన్నవారు రాత్రి పూట కొర్రలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. కొర్రలలో ఫినోలిక్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్స్, టానిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ ప్రతినిధి:**-పిఏ పల్లిమండలంలోని అంగడి పేట గ్రామ పంచాయతీ ప్రాంగణంలో BigTV ఆధ్వర్యం లో యశోద ఆస్పత్రి మలక్ పేట్ వారి సౌజన్యంతో పిఏ పల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిం చడానికి ఉప కేంద్రాలను నిర్మిస్తున్నాం.కార్పొరేట్ ఆసుపత్రులకి ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించే దుకు కృషి చేస్తున్నానమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయక త్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధే లక్ష్యంగా దూసుకుపోతోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి కోట్ల రూపాయల నిధులను కేటాయించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తుందన్నారు.యశోద ఆస్పత్రి వారు కల్పిస్తున్న వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. అనంతరం వైద్య శిబిరంలో వైద్యులు చేస్తున్న పరీక్షలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడియా నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాప్ రెడ్డి,తెర సత్యం రెడ్డి, ఏడ్పుల గోవింద్ యాదవ్,సీనియర్ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సతీష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి,యువ నాయకులు ముత్యాలు,శివ,వైద్య సిబ్బంది, బిగ్ టివి

## ముగ్గురు మంత్రులు సమీక్ష సమావేశాల్లో

# ఒరిగింది ఏమీ లేదు

### సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పాలేరు రిజర్వాయర్ అనుసంధానం అడుగు ముందుకు పడడం లేదు





**ఖమ్మం :**తెలంగాణ రైతు సంఘం సమావేశం ఖమ్మంలో జరిగింది.రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ మాట్లాడుతూ...రబీ సీజన్ ధాన్యం దిగుమతి విషయం లో ప్రభుత్వం కి మిల్లర్ల మధ్య వివాదం పరిష్కారం చేసి ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ...ఉమ్మడి ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు తో కలిపి ఆరున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించే దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు ముగ్గురు మంత్రులు ఉన్న అడుగు ముందుకు పడడం లేదు అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు అన్నారు.ఆదివారం ఖమ్మం సుందరయ్య భవన్ లో మాది నేని రమేష్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో సుదర్శన్ మాట్లాడుతూ మంత్రులు సమీక్ష సమావేశాలు నిర్వహించడం తప్ప బడ్జెట్ లో నిధులు కేటాయింపులు మాత్రం చాలా తక్కువగా ఉన్నాయి అన్నారు .ప్రాజెక్ట్ ప్రధాన కెనాల్ పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్ అనుసంధానం పనులు నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఖమ్మం జిల్లా లో సాగు నీరు సమస్యలు మరింత వచ్చే అవకాశం ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు,తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లాగా రబీ సీజన్ ధాన్యం క్వింటాక 67 కేజీ ల బియ్యం ప్రభుత్వం కి మిల్లర్ల అందించాలనే నిభందనలు వల మిల్లర్ల రబీ సీజన్ ధాన్యం నూకలు శాతం ఎక్కువ గా వస్తాయి గిట్టుబాటు కావడం లేదు అంటే ప్రభుత్వం మొండి గా వ్యవహరించడం తో మిల్లర్ల రైతులు ధాన్యం క్వింటాళ్ల కు ఐదు నుంచి పది కేజీలు తరుగు పేరుతో కట్టింగ్ చేస్తున్నారు అని రబీ సీజన్ ధాన్యం నుంచి ప్రభుత్వం రిటన్ బియ్యం ఖరీఫ్ సీజన్ కంటే తక్కువ తీసుకోవాలి అని డిమాండ్ చేశారు తరుగు పేరుతో రైతులు నుంచి కట్టింగ్ చేయుటకు ప్రభుత్వం అవకాశం ఇవ్వకుండా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు,అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా లో ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా,గోదవర్తి నాగేశ్వరరావు,దుగ్గి కృష్ణ,సహా కార్యదర్శులు రచ్చా నరసింహారావు,బిక్కసాని గంగాధర్,మహిళా రైతు జిల్లా కో కన్వీనర్లు బొంతు సమత,గూడూరి ఉమా,తుళ్ళూరు రమేష్, మల్లెంపాటి రామారావు దొండపాటి నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు,కుసుపూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## 3 రోజులలో మస్తానీకుంటకు నీరు విడుదల

### రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళీ శాఖల మంత్రి తుమ్మల
### మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం:** మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మూడు రోజులలో మస్తానీ కుంటకు నీరు విడుదల చేయాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహ కార,చేనేత,జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఆదివారంమంత్రి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా వద్ద గల గ్రావిటీ 5 కేనాల్, బావోజితండా వద్ద గల రేగులకుంట చెరువు సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... మంచుకొండ ఎత్తిపోత ల పథకం ట్రయల్ రన్ ద్వారా చెరువులకు నీటి విడుదల చేపడుతున్నామని తెలిపారు.రేగుల కుంట చెరువు నుండి నీరు సర్ ప్లస్ అయి నల్లకుంట చెరువు,మల్లెపల్లికు చేరుకుంటు న్నాయని అన్నారు.3 రోజుల వ్యవధిలో మస్తానీకుంట, మంచుకొండకు నీరు విడుదల చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రూ.66.33 కోట్ల ఖర్చుతో మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు.తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తూ,మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధప్రాతి పదికన పూర్తికి చర్యలు తీసుకున్నా మన్నారు.ఈ ప్రాజెక్ట్ తో 2400 పైగా ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంద న్నారు.కొత్త పనులను చేపట్టి,ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.రైతుల సహకారంతో పైప్ లైన్ వేయడం పూర్తిచేస్తు న్నట్లు,రాబోయే వానాకాలం పంట సీజన్ నుండి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు.ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య,ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు,ఇరిగేషన్ ఇఇ అనన్య,డిఇ ఝాన్సీ,ఏడిఏ వెంకటేశ్వర రావు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు



**దేవరకొండ ప్రతినిధి:**-స్థానిక మహాలక్ష్మి మహిళ వృద్ధాశ్రమంలో ఈరోజు అధ్యక్షుడు NVT, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు కొండ్ర శ్రీశైలం యాదవ్, అధ్యక్షురాలు సంధ్యారెడ్డి సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం అధ్యక్షుడు NVT మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఉన్న అమ్మలందరికీ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని,వారికి చేతనైనంత వరకు సహాయ సహ కారాలు చేస్తామని.వృద్ధాశ్రమంలో అమ్మలను వదిలేసిన కొడుకు లు బిడ్డలు అనాథలని అన్నారు. ఇకనైనా ఈ వృద్ధాశ్రమంలో ఉన్న తల్లులని కొడుకులు బిడ్డలు వచ్చి వారిని తీసుకపోయి వారి చివరి దశలో వారికి కావలసిన తెచ్చిపెట్టి వారిని సంతోషంగా ఉంచుకోవాలని అన్నారు. తల్లి తన బిడ్డల కోసం కొవ్వొత్తిలా కరిగిపోతూ బిడ్డలకు వెలుగునిస్తుంది,అలాంటి తల్లిని గౌరవించాలని వారిని ఎప్పుడు బాధ పెట్టరాదని ఈ సందర్భంగా వారు అన్నారు.అనంతరం వారికి పండ్లు బ్రెడ్డు అందజేసి భోజన సౌకర్యం కల్పించి నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్ ,రాపోలు నిరంజన్, బత్తుల అమర్, తాళ్ల సురేష్, కె సుజిత్, విజయలక్ష్మి,చిలువేరు సన్నీ,ముత్యాల రవి,శేఖర్, శ్రీని వాస్ యాదవ్ ,డాన్స్ మాస్టర్ క్రాంతి,వల్ల మల్ల ఆంజనేయులు, ఖాజా, బత్తుల సురేష్, రిషికేష్, గుండాల వెంకటేష్, సన్నీ, జబ్బులు అంజయ్య, రుద్ర, కృష్ణ, జానకి ,మురళి, రాజ్ కుమా ర్ ,ప్రవీణ్ ,క్రీడాకారులు కళాకారులు పాల్గొన్నారు.

## కాఫీని రోజూ అతిగా సేవిస్తున్నారా..?

# మోతాదుకు మించితే ఏం జరుగుతుంది..?

రోజూ ఉదయం నిద్ర లేచిన వెంటనే చాలా మంది కాఫీని సేవిస్తుంటారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసిన తరువాత నుంచి మొదలుకొని రోజంతా నాలుగైదు కప్పుల కాఫీ తాగనిదే చాలా మందికి తృప్తిగా అనిపించదు. అయితే కాఫీని తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ కాఫీని మరీ మోతాదుకు మించి తాగకూడదు.కాఫీని అతిగా సేవించడం వల్ల మన ఆరోగ్యానికి హాని కలుగుతుంది.కాఫీ సేవిస్తే టైప్ 2 డయాబెటిస్, పార్కిన్సన్స్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. కానీ మోతాదుకు మించి కాఫీని తాగడం వల్ల అనేక దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాఫీ మన నాడీ మండల వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపిస్తుంది. దీంతో ఆందోళన, కంగారు, ఒత్తిడి వంటి సమస్యలు వస్తాయి.గుండె ఆరోగ్యం దెబ్బ తినే అవకాశం..కాఫీని మోతాదుకు మించి సేవి స్తే అది నిద్రపై ప్రభావాన్ని చూపిస్తుంది. రాత్రి పూట త్వరగా నిద్ర పట్టదు. నిద్రలేమి సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. మన శరీరంలో కెఫీన్ మోతాదు అధికమైతే గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది.ఇది గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుం ది.కాఫీ మోతాదుకు మించితే జీర్ణాశయంలో యాసిడ్ల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో గుండెల్లో మంట,పొట్టలో అసౌకర్యం వంటి సమస్యలు ఏర్పడుతాయి. అలాగే కాఫీ సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది.ఇది సున్నితమైన జీర్ణాశయం ఉన్నవారి లో విరేచనాలను కలగజేస్తుంది. కాఫీలో ఉండె కెఫీన్ మన శరీరంలో అధికంగా చేరితే బీపీ పెరుగుతుంది. ఇది దీర్ఘకాలం లో హైబీపీ సమస్యకు దారి తీస్తుంది. దీంతో గుండె ఆరోగ్యం దెబ్బ తిని హార్ట్ ఎటాక్ కూడా వచ్చే ప్రమాదం ఉంటుంది. డీహైడ్రేషనకు అవకాశం..కాఫీ డైయురెటిక్‌గా పనిచేస్తుంది. ఇది మూత్రం ఉత్పత్తిని పెంచుతుంది.దీంతో శరీరంని నీరు త్వరగా బయటకు పోతుంది. ఫలితంగా డీహైడ్రేషన్ బారిన పడతారు. కనుక కాఫీని అధికంగా తాగకూడదు. కాఫీ తాగడం వల్ల మూడ్ మారుతుంది. ఉత్తేజంగా మారుతారు.అయితే కేవలం ఒక కప్పు కాఫీతాగితేనే ఈ ప్రయోజనాలు కలుగుతాయి.మోతాదుకు మించి కాఫీ సేవిస్తే దీనికి శరీరం రివర్స్‌లో పనిచేస్తుంది.అంటే శక్తి మొత్తం కోల్పోయినట్లు అవుతారు. నీరసం, అలసట వస్తాయి.

# భారత-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు ప్రస్తుతానికి చల్లారినట్టే కనిపిస్తున్నాయి

భారత-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు ప్రస్తుతానికి చల్లారినట్టే కనిపిస్తున్నాయి. అయితే ఇవి పూర్తిగా సమసిపోవాలంటే మరికొంత సమయం పడుతుంది. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి ఇంకా కొనసాగుతూనే ఉంది. డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ భయాలు అలానే ఉన్నాయి. అమెరికా సుంకాలను తాత్కాలికంగా వాయిదా వేయటంతో కొన్ని రోజులు దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో సాగాయి. అయితే భారత్-పాక్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతలతో మరోసారి మార్కెట్లు ఆటుపోట్లలో సాగుతున్నాయి. పరిస్థితులు మరింత సంక్లిష్టంగా మారుతుండటంతో మదుపరుల్లో ఇంకా ఆందోళనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మదుపరులు తమ పెట్టుబడుల రక్షణకు ఎలాంటి వ్యూహాలు అనుసరిస్తే మంచిదో తెలుసుకుందాం.మల్టీ అసెట్ విధానంగుడ్లన్నీ ఒకే బుట్టలో పెట్టకూడదంటారు. పెట్టుబడులకు ఈ సూత్రం చక్కగా వర్తిస్తుంది. అనిశ్చిత పరిస్థితులు, యుద్ధ సమయాల్లో ఇది మరింతగా వర్తిస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో మదుపరులు తమ పెట్టుబడులను ఏదో ఒక ఆస్తికే పరిమితం చేయకుండా ఈక్విటీ, బంగారం, రియల్ ఎస్టేట్, స్థిర ఆదాయాన్ని ఇచ్చే మంచి పరపతి రేటింగ్ ఉన్న రుణ పత్రాల వంటి వివిధ ఆస్తులకు (మల్టీ అసెట్) విస్తరించడం మంచిది. అందులో ఒక ఆస్తి నష్టపోయినా.. మిగతా వాటిలో ఏదో ఒకటి ఆదుకుని పెట్టుబడులకు రక్షణగా ఉంటుంది. వీటిని ఒక్కొక్కటి విడిగా కొనలేమనుకుంటే మంచి పనితీరు కనబరుస్తున్న మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్) అందించే మల్టీ అసెట్ ఫండ్స్‌ను ఎంచుకోవటం మంచిది.ఒకవేళ ఈక్విటీకే



పరిమితం కావాలనుకుంటే మీ పోర్టుఫోలియో నుంచి స్మాల్ అండ్ మిడ్ క్యాప్ కంపెనీల షేర్లను తప్పించటం మంచిదని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ఈ కంపెనీల షేర్లు ఇటీవలి కాలంలో బాగా దిద్దుబాటుకు లోనయ్యాయి. అయినా వీటి వాల్యుయేషన్స్ ఇంకా ఎక్కువగానే ఉన్నాయి. వీటికి బదులు దేశీయ వినియోగ ఆధారిత లార్జ్‌క్యాప్ ఎఫ్ఎంసీజీ కంపెనీల షేర్ల లో మదుపు చేయడం మంచిది. మార్కెట్ ప్రతి పతనంలోనూ మదుపరులు ఈ షేర్లలో పొజిషన్లు తీసుకోవచ్చని మార్కెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు. యుద్ధం వచ్చినా, ఎలాంటి అనిశ్చిత పరిస్థితులున్నా ఈ కంపెనీల వ్యాపార వృద్ధి మెరుగ్గానే ఉంటుంది. ఈ కంపెనీల షేర్లు భారీ లాభాలు ఇవ్వకపోయినా పెట్టుబడులకు మాత్రం రక్షణ ఉంటుంది. ఇదే సమయంలో ఐటీ, బ్యాంకింగ్ రంగంలోని స్టాక్స్ పైనా మదుపరులు కన్నేయవచ్చంటున్నారు.బులియన్‌జిఅంతర్జాతీయంగా, దేశీయంగా ఎలాంటి పరిస్థితులున్నా పెద్దగా రిస్క్ లేకుండా పెట్టుబడుల రక్షణ కోరుకునే మదుపరులు బంగారాన్ని ఆశ్రయించవచ్చు. గత ఏడాది పసిడి మదుపరులకు 30 శాతం వరకు లాభాలు పంచింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు చూసినా 20 శాతంపైనే పెరిగింది. దేశీయ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి పసిడి ధర ఒక దశలో రూ.లక్ష దాటింది. ప్రస్తుతం రూ.లక్ష దిగువన ఉన్నా త్వరలోనే మళ్లీ ఆ స్థాయిని మించిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రస్తుతం ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం 3,350 డాలర్లకు చేరువలో ఉంది. ఈ ఏడాది చివరి నాటికి 4,000 డాలర్లకు చేరే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. అదే జరిగితే పసిడి ధర మరింత భగ్గుమనే అవకాశం ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పెద్దగా రిస్క్ తీసుకోలేని మదుపరులు తమ పెట్టుబడుల రక్షణ కోసం నేరుగా బంగారం, వెండి కొనిపెట్టుకోవచ్చు. లేదంటే డిజిటల్ రూపంలో లభించే సావరిన్ గోల్డ్ బాండ్స్, గోల్డ్ ఈటీఎఫలు లేదా గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్‌ల్లో ఇన్వెస్టర్లు మదుపు చేయడం మంచిది.స్థిర ఆదాయ పథకాలుఏ మాత్రం నష్టభయం (రిస్క్) భరించలేని మదుపరులు ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు స్థిరమైన ఆదాయాన్ని అందించే బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, 'ట్రిపుల్ ఏ' పరపతి రేటింగ్ ఉన్న కంపెనీల రుణ పత్రాలు, ప్రభుత్వ సెక్యూరిటీల్లో మదుపు చే య డం మంచిది. వీటిపై రాబడులు తక్కువగా ఉన్నా, అసలు, వడ్డీ చెల్లింపులకు ఢోకా ఉండదు. కంపెనీల కంటే.. ప్రభుత్వ రుణ పత్రాలు మేలు. ఇవన్నీ ఎందుకనుకుంటే చేయడం బెటర్.


# ఐపీఎల్ రీ స్టార్ట్.. ఇదిగో ఈ తేదీ నుంచే



ఏకధాటిగా 57 మ్యాచ్ ల పాటు సాగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ సీజన్ పై భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతల ప్రభావం పడింది. యుద్ధ వాతావరణంలో లీగ్ నిర్వహణ సరికాదని భావించి వాయిదా వేశారు. దీంతో అభిమానులంతా తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. ఇలాంటి సమయంలో అనూహ్యంగా శనివారం భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించడంతో పరిస్థితులు చల్లబడ్డాయి. ఆ వెంటనే ఐపీఎల్ నిర్వహణకు అడ్డంకులు తొలగినట్లు స్పష్టమైంది.గత గురువారం పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాలలో జరుగుతున్న 58వ మ్యాచ్ ను అర్థంతరంగా నిలిపివేశారు. ప్రేక్షకులను పంపించేసి.. మ్యాచ్ ను ఆపివేశారు. సహజంగా మ్యాచ్ రద్దయితే రెండు జట్లకు చెరో పాయింట్ ఇస్తారు. ఇక్కడ అది కూడా చేయలేదు. శుక్రవారం లక్నోలో లక్నో సూపర్ జెయింట్స్-రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ నుంచి లీగ్ ఆగిపోయింది. శనివారం హైదరాబాద్ ఉప్పల్ మైదానంలో సన్ రైజర్స్ హైదరాబాద్-కోల్ కతా నైట్ రైడర్స్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. శుక్రవారమే లీగ్ ను వారం పాటు వాయిదా వేస్తున్నట్లు కథనాలు వచ్చాయి.భారత్-పాక్ ఉద్రిక్తతలు చల్లారడంతో తాజాగా తెలుస్తున్న సమాచారం ప్రకారం ఐపీఎల్ పున:ప్రారంభం ఎప్పుడో తేలిపోయింది. ఈ నెల 15 నుంచి లీగ్ మళ్లీ మొదలు కానుంది.అసలు షెడ్యూల్ ప్రకారం మే 15న ముంబై ఇండియన్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మధ్యన ముంబైలో మ్యాచ్ జరగాల్సి ఉంది. మరి ఈ మ్యాచ్ నుంచి నిర్వహణ మొదలుపడతారా? లేక మే 8న ఆగిపోయిన ఢిల్లీ-పంజాబ్ మ్యాచ్ నుంచి మొదలుపెడతారా? అనేది చూడాలి.లీగ్ లో 12 లీగ్ మ్యాచ్ లు, మూడు ప్లేఆఫ్స్, ఫైనల్ మిగిలి ఉంది. ఐపీఎల్ వాయిదాతో కొందరు విదేశీ ఆటగాళ్లు తిరుగు ప్రయాణమయ్యారు. వారందరినీ వెనక్కు పిలిచే చాన్సుంది. ఇక అహ్మదాబాద్ లో మూడు, లక్నో, బెంగళూరులో 2, చెన్నై, ఢిల్లీ, జైపూర్, హైదరాబాద్, ధర్మశాలలో ఒక్కో మ్యాచ్ జరగాల్సి ఉంది. భద్రతా కారణాల రీత్యా ధర్మశాలలో మ్యాచ్ ను నిర్వహించడం కష్టమే. మిగతా వేదికల్లో నిర్వహణకు అభ్యంతరాలు లేవు.8వ తేదీ నుంచి ఆరు రోజుల పాటు మ్యాచ్ లు ఆగిపోయాయి. వీటిని నిర్వహిస్తే లీగ్ మరికొన్ని రోజులు పొడిగించాల్సి ఉంటుంది. షెడ్యూల్ ప్రకారం మే 25న ఫైనల్ జరగాల్సి ఉంది. ఇప్పుడు అది జూన్ 1కి మారుతుందేమో? అంతా బీసీసీఐ నుంచి అప్ డేట్ పై ఆధారపడి ఉంది.

# 84 ఏళ్ళ వయసులో కన్నుమూసిన ట్రిపుల్ సెంచరీ హీరో

ఆస్ట్రేలియా క్రికెట్‌కు తళుక్కుమన్న పేరుగా నిలిచిన మాజీ టెస్ట్ క్రికెటర్, ట్రిపుల్ సెంచూరియన్ బాబ్ కౌపర్ 84 ఏళ్ళ వయసులో కన్నుమూశారు. ఎడమచేతి బ్యాట్స్‌మన్, ఆఫ్ స్పిన్నర్‌గా ఆస్ట్రేలియా తరపున 1964 నుండి 1968 మధ్య కాలంలో 27 టెస్టులు ఆడిన కౌపర్, తన కెరీర్‌లో 46.84 సగటుతో 2,061 పరుగులు చేసి, 36 వికెట్లు కూడా తీసుకున్నారు. క్రికెట్‌లో తన ప్రతిభను మాత్రమే కాకుండా, ఆ తర్వాతి జీవితంలోనూ ఆర్థిక రంగంలో మైలురాళ్లను సాధించిన కౌపర్, 28 ఏళ్ళకే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి స్టాక్ బ్రోకర్‌గా, మర్చంట్ బ్యాంకర్‌గా తన రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. విక్టోరియా తరపున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 10,595 పరుగులు, 183 వికెట్లతో శక్తివంతమైన స్థాయిలో రాణించిన ఆయన, ఆ తర్వాత ఐసిసి మ్యాచ్ రిఫరీగా తిరిగి వచ్చి క్రీడాపట్ల తన నిబద్ధతను మరోసారి చూపించారు.కౌపర్, టెస్ట్ కెరీర్‌లో అద్భుత ఘట్టంగా నిలిచింది 1966లో మెల్‌బోర్న్‌లో



ఇంగ్లాండ్‌పై చేసిన 307 పరుగుల మహాసెంచరీ. ఆ ఇన్నింగ్స్, 2003-04లో మాథ్యూ హేడెన్ దాన్ని అధిగమించేవరకు ఆస్ట్రేలియన్ గడ్డపై అత్యధిక వ్యక్తిగత స్కోర్‌గా నిలిచింది. ఆ ఇన్నింగ్స్ కేవలం పరస్పర పోటీకి పరిమితమైనదేగాక, క్రీజులో ఓపిక, కౌపర్ స్ట్రోక్‌ప్లే కౌశల్యం, పరుగులు కూడగట్టే సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేసింది. ఆటను ప్రేమించినవాడిగా, ఆస్ట్రేలియన్ క్రికెట్ వ్యవస్థపట్ల నిరాశకు లోనయ్యే మనస్సును కలిగిన కౌపర్, తన తరం క్రికెటర్లకే కాక, తరువాతి తరం ఆటగాళ్లకు, ముఖ్యంగా ఆటగాళ్ల హక్కుల కోసం పోరాడిన ఇయాన్ చాపెల్ వంటి వారికి శాశ్వత ప్రభావం చూపాడు.ఆయన మరణంపై క్రికెట్ ఆస్ట్రేలియా తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ, "బాబ్ కౌపర్ ఒక ప్రతిభావంతుడైన ఎడమచేతి బ్యాట్స్‌మన్, అతని సొగసైన షాట్లు, క్రీజులో ఓపికతో పాటు, పెద్ద స్కోర్లు చేసే సామర్థ్యం కోసం గుర్తుండిపోతారు" అని నివాళులు అర్పించింది. క్రికెట్ ఆస్ట్రేలియా చైర్మన్ మైక్ బైర్డ్ మాట్లాడుతూ, "ఆస్ట్రేలియన్ క్రికెట్‌లో అత్యంత గౌరవనీయమైన వ్యక్తులలో ఒకరైన బాబ్ మరణవార్త విని మేము దిగ్భ్రాంతికి గురయ్యాము. ఈ బాధాకర సమయంలో ఆయన కుటుంబానికి, స్నేహితులకు, మాజీ సహచరులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము" అన్నారు.

# ఈ సీజన్ అయితే అయిపోని.. ఆ ముగ్గురికి గుడ్‌బై



ఐపీఎల్ 2025 సీజన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ కు పూర్తిగా నిరాశతో సాగుతుంది. గత సీజన్‌లో వారి అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాలని ఆశించిన ఫ్రాంచైజీ, ఈసారి తమ దూకుడు విధానాన్ని నిలబెట్టుకోలేకపోయింది. 2024 ఎడిషన్ లో ఫైనల్‌కు చేరిన తర్వాత 2025లోకి అడుగుపెట్టింది. అయితే, సస్పెన్షన్‌కు ముందు జరిగిన 11 మ్యాచ్‌లలో కేవలం మూడు గెలవడం, వారి ఘోర వైఫల్యాన్ని బట్టబెడుతుంది. ఈ విఫలతకు ప్రధాన కారణం వారి హై-ప్రొఫైల్ ఆటగాళ్లు తగిన స్థాయిలో రాణించకపోవడమే.2025 మెగా వేలంలో భారీ మొత్తానికి కొన్న ఈ స్టార్ క్రికెటర్లు తమ ఖరీదుకు తగ్గతను చూపలేకపోయారు. అందువల్ల, వచ్చే సీజన్‌కు ముందుగా ఈ ముగ్గురు ప్రముఖులను విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది.మొదటగా, మహ్మద్ షమీ. ఈ భారత అనుభవజ్ఞుడిని 10 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. గతంలో గుజరాత్ టైటాన్స్ తరపున అద్భుత ఫలితాలను ఇచ్చిన షమీ, పవర్‌ప్లే స్పెషలిస్టుగా ఎప్పుడూ గుర్తింపు పొందాడు. కానీ ఈ సీజన్‌లో తన స్థాయిని నిలబెట్టుకోలేకపోయాడు. తొమ్మిది ఇన్నింగ్స్‌లలో కేవలం 6 వికెట్లు మాత్రమే సాధించడంతో పాటు, అతని ఎకానమీ రేట్ 11.23గా ఉండటం తీవ్ర నిరాశను కలిగించింది. అంతేకాక, గాయాలు అతనిని తరచూ వెంటాడటం, వయసు పెరగడంతో యాజమాన్యం ఇప్పుడు ఒక యువ బౌలర్‌ను ఎంపిక చేసేందుకు మొగ్గు చూపే అవకాశం ఉంది.ఇక లిస్టులో రెండో ప్లేయర్, ఇషాన్ కిషన్. అతను గన్ టీ20 బ్యాట్స్‌మన్‌గా గుర్తింపు పొందాడు.అతనిని 11.25 కోట్లకు సంతకం చేసింది. ప్రారంభ మ్యాచ్‌లో పై అద్భుత సెంచరీతో చెలరేగిన ఇషాన్, మిగిలిన సీజన్‌లో పూర్తిగా నిరాశపరిచాడు. మొత్తం 10 ఇన్నింగ్స్‌లలో 196 పరుగులు మాత్రమే చేసి, 24.50 సగటుతో, 144.11 స్ట్రైక్‌రేట్‌తో రాణించాడు. కానీ స్ట్రైక్‌రేట్ మునుపటిలా లేకపోవడం, 3వ స్థానంలో స్థిరంగా నిలబడలేకపోవడం టాప్ ఆర్డర్‌ను కుదిపేసింది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, అతన్ని విడుదల చేసి ఆ మొత్తానికి మరొక స్టార్ బ్యాట్స్‌మన్‌ను తీసుకునే అవకాశం ఉంది.చివరగా, రాహుల్ చాహర్. అతన్ని 3.20 కోట్లకు తీసుకుంది. అంతర్జాతీయ అనుభవం ఉన్న లెగ్ స్పిన్నర్‌గా అతనిపై ఆశలు పెట్టుకున్నారు. కానీ ఈ సీజన్‌లో అతనికి తగిన అవకాశాలు కూడా రాలేదు. కేవలం ఆరు బంతులు మాత్రమే బౌలింగ్ చేసిన చాహర్‌ను యాజమాన్యం తప్పనిసరిగా వచ్చే సీజన్‌లో విడుదల చేసే అవకాశముంది. యువ లెగ్ స్పిన్నర్ జీషన్ అన్సారీ అద్భుతంగా రాణించడంతో పాటు జట్టులో ఇప్పటికే ఆడమ్ జంపా ఉండటంతో, కొత్తగా ఓ ఆఫ్ స్పిన్నర్ లేదా ఎడమచేతి స్పిన్నర్ వైపు మొగ్గు చూపవచ్చు.ఈ ముగ్గురు ఆటగాళ్లు జట్టులో నిరాశ చెందింది.

# రూ.1500కే 365 రోజులు.. వ్యాలిడిటీ మరింత పెంపు

బిఎస్ఎన్ఎల్ తన రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచాలని నిర్ణయించింది. మదర్స్ డే సందర్భంగా ప్రభుత్వ టెలికాం కంపెనీ రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును 29 రోజులు పెంచింది. దీనితో పాటు, వినియోగదారులకు రూ.120 వరకు చౌకగా మూడు రీఛార్జ్ ప్లాన్లను అందిస్తున్నారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది.మే 7వ తేదీ నుండి మే 14వ తేదీ వరకు వెబ్‌సైట్ లేదా సెల్ఫ్ కేర్ యాప్ నుండి రీఛార్జ్ చేసుకుంటే ఈ రెండు ప్రీపెయిడ్ ప్లాన్‌లలో మునుపటి కంటే ఎక్కువ వాలిడిటీని వినియోగదారులు పొందుతారు. మే 11వ తేదీ ఆదివారం మదర్స్ డే సందర్భంగా ఈ ఆఫర్ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించింది.రూ.1499 ప్లాన్‌భారత్




సంచార్ నిగమ్ లిమిటెడ్ ఈ రీఛార్జ్ ప్లాన్ రూ.1,499 కు వస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు 336 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. అయితే మదర్స్ డే ఆఫర్ కింద, వినియోగదారులు ఈ ప్లాన్‌లో 365 రోజులు అంటే పూర్తి సం వత్సరం చెల్లుబాటును పొందుతారు. వినియోగదారులు అపరిమిత కాలింగ్, ఉచిత జాతీయ రోమింగ్ ప్రయోజనాన్ని పొందుతారు.ఈ ప్లాన్ లో మొత్తం హై స్పీడ్ డేటాను అందిస్తోంది. అలాగే, వినియోగదారులు రోజుకు 100 ఉచిత ప్రయోజనాన్ని పొందుతారు. ప్రతి రీఛార్జ్ ప్లాన్ పై యాక్సెస్ అందిస్తుంది. వినియోగదారులు బీఎస్ఎన్ఎల్ ప్లాన్‌తో దీనికి యాక్సెస్ పొందుతారు. దీనిలో వినియోగదారులు తమ ఫోన్లలో 350 కంటే ఎక్కువ లైవ్ టీవీ ఛానెల్‌లను వస్తుంది.

## పసిడి ప్రియులకు అలర్ట్.. నిలకడగా బంగారం ధరలు



భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం ముగిసింది. యుద్ధం ముందు వరకు బంగారం ధరలు పరుగులు తీశాయి. యుద్ధం నేపథ్యంలో మార్కెట్‌పై ప్రభావం పడింది. బంగారం కొనాలనుకునేవారికి ఊరట నిచ్చేలా బంగారం ధరలు తగ్గాయి. మే 9వ తేదీన 18, 22, 24 క్యారెట్ల బంగారంపై 100 రూపాయల నుంచి 150 రూపాయల వరకు తగ్గింది. నిన్న కూడా 18,22,24 క్యారెట్ల బంగారంపై గ్రాముకు 10 రూపాయలు తగ్గింది. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర లక్ష దగ్గరే ఆగిపోయింది.బంగారం ధరలు ఇలా..నిన్న 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 98680 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90450 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 74010 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, ఈ రోజు 18,22,24 క్యారెట్ల బంగారం ధరలు నిలకడగా ఉన్నాయి. పెరగలేదు.. తగ్గలేదు. ఈ రోజు 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 98680 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90450 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 74010 దగ్గర ట్రేడ్ అవుతోంది.ఈ రోజు వెండి ధరలు ఇలా..బంగారంతో సంబంధం లేకుండా వెండి ధరలు గత కొద్దిరోజులనుంచి తగ్గుతూనే వస్తున్నాయి. నిన్న 100 గ్రాముల వెండి ధర 11100 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,11,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు వెండి ధరలు నిలకడగా ఉన్నాయి. పెరగ లేదు.. తగ్గలేదు. ఈ రోజు 100 గ్రాముల వెండి ధర 11100 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ బంగారం ధర 1,11,000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## ఐపీఓకు రవి ఇన్‌ఫ్రాబిల్డ్ ప్రాజెక్ట్స్ దరఖాస్తు




**ముంబయి:** పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ. 1,100 కోట్లు సమీకరించడానికి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సివిల్ కన్‌స్ట్రక్షన్ సేవల సంస్థ రవి ఇన్‌ఫ్రాబిల్డ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ డ్రాఫ్ట్ ప్రాస్పెక్టస్‌ను సమర్పించింది. ఈ ఐపీఓ ద్వారా ఒక్కో షేరు రూ.10 ముఖ విలువతో కొత్త షేంర్లను జారీ చేయడం ద్వారా దాదాపు రూ. 1,100 కోట్లు సేకరించాలని కంపెనీ భావిస్తోంది. ఈ ఇష్యూలో ప్రస్తుతం ఉన్న షేర్ల విక్రయం (ఓఎఫ్ఎస్) ఉండదు. సేకరించిన నిధులను కొత్త యంత్రాలు కొనడానికి, అనుబంధ సంస్థల రుణాల చెల్లింపునకు వాటిలో పెట్టుబడి పెట్టడానికి, ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది.2024 డిసెంబర్ 31 నాటికి కంపెనీ ఆర్డర్ బుక్ విలువ రూ. 3,092 కోట్లు. ఈ సంస్థ ప్రభుత్వ రంగ క్లయింట్ల కోసం రోడ్లు, హైవేలు, వంతెనలు, ఫ్లైఓవర్లు, టన్నెల్స్ వంటి వాటి నిర్మాణ సేవలు అందిస్తోంది. ఇది రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఇరవై ఏళ్లకు పైగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. డీఅండ్‌బీ నివేదిక ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఆర్డర్ బుక్,

లాభాల పరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈపీసీ సంస్థల్లో ఇది ఒకటి. మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్, యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్ ఈ ఇష్యూకి ప్రధాన నిర్వాహకులుగా వ్యవహరిస్తున్నాయి.

## ఫ్రాంచైజీలకు బీసీసీఐ హుకుం ఆ రోజే కచ్చితంగా



భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతుండటంతో ఐపీఎల్‌ను రీస్టార్ట్ చేయడంపై ఫోకస్ చేస్తోంది భారత క్రికెట్ బోర్డు. ఇండో-పాక్ వార్ వల్ల క్యాష్ రిచ్ లీగ్‌ను తొలుత నిరవధికంగా వాయిదా వేసిన బోర్డు.. ఆ తర్వాత ఆ గ్యాప్‌ను వారానికి తగ్గించింది. ఇప్పుడు ఇరు దేశాలు సీజ్‌ఫైర్‌కు ఒప్పుకోవడంతో ఐపీఎల్‌లోని మిగిలిన మ్యాచుల్ని నిర్వహించడంపై దృష్టి సారిస్తోంది బీసీసీఐ. ఇందులో భాగంగానే అన్ని ఫ్రాంచైజీలకు హుకుం జారీ చేసిందట. మరి.. 10 జట్లకు బోర్డు జారీ చేసిన హుకుం ఏంటి.. అనేది ఇప్పుడు చూద్దాం..
రప్పించాల్సిందే..ఐపీఎల్-2025 రీస్టార్ట్ చేయాలని చూస్తున్న బీసీసీఐ.. ఫారిన్ ప్లేయర్లతో సంప్రదింపులు జరపాలని ఫ్రాంచైజీలను ఆదేశించిందట. ఓవర్సీస్ ఆటగాళ్లను తిరిగి తీసుకురావడంపై ఫోకస్ చేయాలని సూచించిందట. విదేశీ ప్లేయర్లు రాకపోతే ఐపీఎల్ కళ తగ్గే ప్రమాదం ఉంది. అందుకే వాళ్లను తిరిగి తీసుకురావడంపై సీరియస్‌గా ఉందట బోర్డు. ఫారిన్ ప్లేయర్లను మే 13లోగా రప్పించాలని ఫ్రాంచైజీలకు ఆదేశించిందట. అందుబాటులో ఉన్న ఆటగాళ్లతో జట్లు తమ హోమ్ వెన్యూస్‌లో మంగళవారం నాడు కచ్చితంగా రిపోర్ట్ చేయాలని స్పష్టం చేసిందట. పంజాబ్ కింగ్స్ ఎక్కడ ఆడాలనేది మాత్రం బీసీసీఐ డిసైడ్ చేయనుందని తెలుస్తోంది. వరుసగా డబుల్ హెడర్స్ నిర్వహిస్తూ టోర్నీని తర్వగా ఫినిష్ చేయాలని భావిస్తున్నారట బోర్డు పెద్దలు. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోనూ చర్చలు జరపాలని అనుకుంటున్నారట. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇస్తే టోర్నమెంట్ వెంటనే స్టార్ట్ అవ్వొచ్చు.

## ఐపీఎల్ రీస్టార్ట్.. అరుణ్ ధుమాల్ క్లారిటీ



ఇండో-పాక్ సీజ్‌ఫైర్‌కు అంగీకరించడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్నాయి. కాల్పుల విరమణ వల్ల పరిస్థితులు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. దీంతో అర్ధంతరంగా నిలిచిపోయిన క్యాష్ రిచ్ లీగ్‌ను రీస్టార్ట్ చేయడంపై దృష్టిసారించింది భారత క్రికెట్ బోర్డు. అయితే భారత్-పాక్ ఉద్రిక్తతల వల్ల చాలా మంది ఓవర్సీస్ ప్లేయర్లు, కోచింగ్ స్టాఫ్ స్వదేశానికి వెళ్లారు. దీంతో టోర్నమెంట్ రీస్టార్ట్ అయితే వాళ్లు తిరిగొస్తారా.. లేదా.. అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. దీనిపై ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ క్లారిటీ ఇచ్చారు. ఇంతకీ ఆయనేం అన్నారంటే.ఐపీఎల్-2025 తిరిగి ప్రారంభమైతే ఫారిన్ ప్లేయర్లు కచ్చితంగా భారత్‌కు వస్తారని అరుణ్ ధుమాల్ చెప్పారు. ఓవర్సీస్ ఆటగాళ్లు తిరిగొచ్చి టోర్నీలోని మిగిలిన మ్యాచుల్లో ఆడతారనే నమ్మకం తనకు ఉందన్నారు. క్యాష్ రిచ్ లీగ్ వారం పాటు వాయిదా పడినందున అంతా తమ ఫ్యామిలీస్ దగ్గరకు వెళ్లాలని కోరుకున్నారని ధుమాల్ చెప్పుకొచ్చారు. సిచ్యువేషన్‌ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వస్తున్నామని, దీనికి అనుగుణంగా ఫ్రాంచైజీల ఓనర్స్, వాటాదారులకు సమాచారం ఇస్తామని వివరించారు. ఐపీఎల్‌లోని మిగిలిన మ్యాచుల్ని నిర్వహించేందుకు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు సిద్ధంగా ఉన్నామని చెప్పడం మీదా ఐపీఎల్ చైర్మన్ రియాక్ట్ అయ్యారు. ఈ న్యూస్ తన దాకా వచ్చిందన్నారు. క్యాష్ రిచ్ లీగ్‌ను నిర్వహించడానికి రెడీగా ఉన్నామని ఈసీబీ చెప్పడం సంతోషించాల్సిన విషయమని అరుణ్ ధుమాల్ పేర్కొన్నారు. అయితే దీనిపై ఇప్పటిదాకా తాము ఎవరితోనూ డిస్కషన్స్ చేయలేదన్నారు.

## ఆధార్‌లో మొబైల్ నంబర్‌ను ఎలా అప్‌డేట్ చేయాలి




నేడు భారతదేశంలో ఆధార్ కార్డు అత్యంత ముఖ్యమైన పత్రంగా మారింది. బ్యాంకింగ్, మొబైల్ కనెక్టివిటీ, డిజిటల్ చెల్లింపులు, ప్రభుత్వ పథకాలను పొం దటానికి ఆధార్ అవసరం. ఆధార్ కార్డు కు లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయడం చాలా ముఖ్యం. మీరు మొబైల్ నంబర్‌ను మార్చినా లేదా రిజిస్టర్డ్ నంబర్‌ను పోగొట్టుకున్నా, మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇప్పుడు మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేసుకునే సౌకర్యం వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంది. దీనితో మీరు ఆధారిత ధృవీకరణ, యూపీఐ లావాదేవీలు, ఇతర డిజిటల్ సేవల ప్రయోజనాలను సులభంగా పొందవచ్చు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మృణాల్ ఠాకూర్‌తో త్వరలో పెళ్లి స్పష్టత ఇచ్చిన సుమంత్



కథానాయకుడు సుమంత్, కథానాయిక మృణాల్ ఠాకూర్ డేటింగ్ లో ఉన్నారని, వీరిద్దరూ త్వరలోనే వివాహం చేసుకోబోతున్నారంటూ కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో వార్త వైరల వుతోంది. వారిద్దరి ఫొటో చూసినవారు కూడా అదే నిజమని నమ్మారు. దీనిపై నెటిజన్లు చర్చ పెట్టారు. దీనిపై మౌనంగా ఉన్న సుమంత్ ఎట్టకే లకు దీనిపై స్పష్టత ఇచ్చారు. ఎన్టీవీకిచ్చిన ఇంట ర్వ్యూలో ఆయన మాట్లాడారు. మృణాల్ ఠాకూర్ తో తనకెటువంటి వ్యక్తిగత సంబంధం లేదని, సీతారామం సినిమాలో ఇద్దరం కలిసిచేశామని, ఆ సమయంలో ఇద్దరం తీసుకున్న ఫొటో అది అని చెప్పారు.తన జీవితం సెట్ అయి ంది..సీతారామం షూటింగ్ సమయంలో తీసిన ఫొటోను ఇప్పుడు వైరల్ చేస్తూ వారిద్దరూ ప్రేమలో ఉన్నారంటున్నారని, ప్రమోషన్స్ లో భాగంగా ఆ ఫొటో తీశారని, వాస్తవానికి ఆ సినిమా షూటింగ్ పూర్తయిన తర్వాత తాను ఇంతవరకు మృణాల్ తో కనీసం టచ్ లో కూడా లేనని, ఇంతవరకు మాట్లాడలేదన్నారు. అటువంటప్పుడు ఇటువంటి వార్తలన్నీ ఎలా పుట్టుకొస్తాయన్నారు. తన జీవితంలో వివాహానికి తావులేదని, ఆ ఆలోచన కూడా తనకు లేదన్నారు. సినిమాలు చూడటం, జిమ్ కు వెళ్లడం, స్పోర్ట్స్ ఆడటంతో తన జీవితం సరిపోతోందన్నారు.ప్రస్తుతం అనగనగా అనే కొత్త సినిమా ప్రమోషన్స్ లో సుమంత్ బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం ఎన్టీవీ కిచ్చిన ఇంటర్వ్యూను పరిశీలిస్తే జీవితాంతం ఒంటరిగా ఉండాలనే నిర్ణయాన్ని సుమంత్ తీసుకున్నట్లు అర్థమవుతోంది. కీర్తిరెడ్డిని ప్రేమించి పెళ్లి చేసుకున్న తర్వాత వ్యక్తిగత కారణాలతో ఇద్దరూ విడిపోయారు. ఆ తర్వాత సుమంత్ ఇంతవరకు పెళ్లి ఆలోచన చేయలేదు. నాగార్జున బలవంతం చేస్తున్నప్పటికీ సుమంత్ మాత్రం ససేమిరా అంటున్నాడు. అఖిల్ వివాహం కూడా అయిపోయిన తర్వాత సుమంత్ కు పెళ్లిచేయాలనే యోచనలో నాగ్ ఉన్నాడు. అయితే సుమంత్ చెప్పిన మాటల ప్రకారం అతను జీవితంలోనే పెళ్లికి దూరం అంటున్నట్లుగా ఉన్నాయి.

మరి అక్కినేని కుటుంబ సభ్యులు ఏం చేస్తారో చూడాలి. నాగచైతన్యకు శోభితతో వివాహం జరిగింది. ఆ తర్వాత అఖిల్ కు జైనబ్ రబ్జీతో నిశ్చితార్థం జరిగింది. సుమంత్ సోదరి కి కూడా వివాహం చేయాలని నాగార్జున ప్రయత్నిస్తున్నారు.

## గర్ల్ ఫ్రెండ్ తో కలిసి మరోసారి అడ్డంగా బుక్కైన స్టార్ హీరో



కోలీవుడ్‌లో తనదైన శైలిలో నటిస్తూ ప్రేక్షకుల మన్ననలు పొందిన హీరో జయం రవి. అయితే ఇటీవలే తన పేరును రవి మోహన్ గా పిలవాలంటూ లేఖ కూడా రిలీజ్ చేశారు. తని ఒరువన్, బోగన్, అదంగ మారు, పోన్మగళ్ వందాల్, పొన్నియన్ సెల్వన్ హిట్ చిత్రాలతో నటుడిగా తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న ఈ హీరో.. ప్రస్తుతం తన సినిమాలకన్నా వ్యక్తిగత జీవితంతోనే ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు.ముఖ్యంగా తెలుగులో తని ఒరువన్ సినిమాను రామ్ చరణ్ ధృవ పేరుతో చేయడంతో ఆయనకు తెలుగులోను మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. తెలుగులో మాస్-క్లాస్ ప్రేక్షకులకు ఆయన పాత్రలు బాగా కనెక్ట్ అయ్యాయి. అయితే తన భార్య ఆర్తితో విడాకులు తీసుకుంటున్నట్టు అధికారికంగా ప్రకటించిన నాటి నుంచి ఆయనపై విమర్శలు వస్తున్నాయి. వారిద్దరికీ ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ ఈ దంపతులు విడిపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.కానీ గత కొంతకాలంగా రవి మోహన్.. సింగర్ కేనిషాతో రిలేషన్ లో ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

తాజాగా డైరెక్టర్ గణేష్ కుమార్తె పెళ్లికి ఇద్దరూ కలిసి హాజరవ్వడం, సోషల్ మీడియాలో ఫోటోలు వైరల్ కావడంతో వీరి రిలేషన్‌పై మరింత స్పష్టత వచ్చిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. మరి ఈ విషయంపై వారిద్దరిలో ఎవరో ఒకరు ఓపెన్ అయ్యి అసలు విషయం రివీల్ చేసే వరకు వీరి రిలేషన్ పై ఓ క్లారిటీ రాదని అంటున్నారు.

## అప్పుడు లేవని నోరు ఇప్పుడు లేస్తుందే భారత్ పాక్ సీజ్ ఫైర్‌పై సల్మాన్ పోస్ట్..




భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఇంకా కొనసాగుతున్నాయి. పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గామ్‌పై దాడి చేయడం, ఆ తర్వాత భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ ప్రారంభించడంతో రెండు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు ఎక్కు వయ్యాయి. అయితే శనివారం (మే11) సాయంత్రం అనూహ్యంగా భారత్, పాక్ దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కాస్త తగ్గాయి. భారత్– పాక్ కాల్పుల విరమణ ఒప్పందంపై సోషల్ మీడియాలో భిన్న రకాల స్పందనలు వినిపిస్తున్నాయి. దీనిపై సినీ, క్రీడా ప్రముఖులు కూడా తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ఈ క్రమంలోనే సల్మాన్ కూడా భారత్ పాక్ కాల్పుల విరమణ ఒప్పందంపై సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. ఇది క్షణాల్లోనే వైరల్ గా మారింది. దీనిని చూసిన నెటిజన్లలో కొందరు సల్మాన్ ను విపరీతంగా ట్రోల్ చేశారు. కాల్పుల విరమణపై స్పందించిన సల్మాన్ ఖాన్, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఏం చేస్తున్నాడంటూ నెటిజన్లు సల్లూ భాయ్ ను ఏకిపారేశారు.పహల్గామ్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దారుణమైన చర్యకు ప్రతిస్పందనగా, భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదులను ఏరిపారేసింది. భారత సైనికుల ధైర్యసాహసాలను చాలామంది ప్రశంసించారు. కానీ కొందరు మాత్రం మౌనంగా ఉండిపోయారు. వారిలో సల్మాన్ ఖాన్ కూడా ప్రముఖుడు. అతను ఆపరేషన్ సిందూర్ గురించి ఎలాంటి పోస్ట్‌లు చేయలేదు. కానీ ఇప్పులు సీజ్ ఫైర్ పై స్పందించిన సల్మాన్ ఖాన్ తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో.. 'కాల్పుల విరమణ దేవుడికి ధన్యవాదాలు' అని పోస్ట్ చేశాడు. ఇది చూసిన వెంటనే నెటిజన్లు సల్మాన్ పై మండిపడ్డారు. 'మరి ఆపరేషన్ సింధూర్ గురించి నువ్వు ఎందుకు మాట్లాడలేదు?' అంటూ హీరోను ట్రోల్ చేశారు.

# ఇదేం నడుము రా బాబు..మొహమాటం లేకుండా చూపించేస్తున్న అనసూయ



యాంకర్ అనసూయ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. న్యూస్ రీడర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అనసూయ తర్వాత యాంకర్‌గా అవతారం ఎత్తింది. ముఖ్యంగా జబర్దస్త్ షో ద్వారా ఫుల్ పాపులారిటీని సంపాదించుకున్న అనసూయ ..తద్వారా పలు సినిమాల్లో కూడా ఛాన్స్‌లు కొట్టేసి ంది. క్షణం, రంగస్థలం,కథనం, విమానం , పుష్ప, కిలాడి మొదలగు సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. ముఖ్యంగా రంగస్థలం సినిమాలో రంగమ్మత్తగా అనసూయ నటనకు మంచి గుర్తింపు లభించింది.అందం, నటనతో అనసూయ చాలా మంది అభిమానులను సంపాదించుకుంది. సోషల్ మీడియాలో చెక్కు చెదరని అభిమాన గణం ఆమె సొంతం. అనసూయకు సోషల్ మీడియాలో మిలియన్ల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్నారు. ఈ హాట్ బ్యూటీ 40 ఏళ్ల వయస్సులో కూడా యంగ్ స్టార్స్‌కు గట్టి పోటినిస్తోంది. ఫిజిక్ మెయిన్‌టైన్ చేసే విషయంలో ఆమె చూపించే శ్రద్ధకు ఎవరైనా ఫిదా అవాల్సిందే. చీరకట్టిన, మోడ్రన్ డ్రెస్ వేసిన తన చూపులతోనే గుచ్చేసే అనసూయ.. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫొటోస్ షేర్ చేసి కుర్రాళ్ళ మతి పోగొట్టింది. అనసూయ తన లేటెస్ట్ ఫొటోలోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.మోడ్రన్ దుస్తుల్లో ఉన్న ఫొటో షూట్‌ను అనసూయ షేర్ చేసింది. ఈ ఫొటోల్లో గతంలో ఎప్పుడూ లేనంత అందంగా అనసూయ కనిపించింది. టెంప్టింగ్ అందాల షోతో కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టించింది. సోకులన్నీ ప్రదర్శించేస్తూ.. రెచ్చిపోతుంది. భామ హాట్ షోకు అభిమానులు ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా నాభి అందాలు చూపిస్తూ దిగిన ఫొటోలు అయితే హైలెట్‌గా నిలిచాయనే చెప్పాలి. అనసూయ తనదైనశైలిలో అందాలు ఆరబోసింది. వయ్యారాలన్నీ ఒలకబోస్తూ అనసూయ కుర్రాళ్లకు కనువిందు చేసింది.రోజు రోజుకు అందాల డోస్ రెట్టింపు చేస్తూ హీరోయిన్స్‌కే అసూయ పుట్టేలా అందాలన్నీ ప్రదర్శిస్తోంది. తాజాగా సోషల్ మీడియా వేదికగా పంచుకున్న అనసూయ ఫొటోలపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. నా కళ్లకు ఇంకా చిన్నపిల్లలాగే కనిపిస్తున్నావు డార్లింగ్ అంటూ కొందరు కామెంట్ చేస్తుంటే ...అనసూయలో ఏదో తెలియని కిక్కు ఉందబ్బా అంటూ మరికొందరు స్పందిస్తున్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన హీరోయిన్ తండ్రి ఎవరో తెలుసా..? దారుణంగా ఉగ్రవాదుల చేతిలో హతం



దేశం రక్షణ కోసం సైనికులు చాలామంది ప్రాణాలు అర్పించారు, అర్పిస్తున్నారు కూడా. ముఖ్యంగా ఆర్మీ సైనికులు దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేయడానికి ఏమాత్రం వెనుకాడటం లేదు. తాజాగా ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇరు దేశాల మధ్య రెండు రోజుల పాటు చిన్నపాటి యుద్ధం కూడా సాగింది. ఈ యుద్ధంలో కొందరు సైనికులు మరణించారు. ఇలా దేశం కోసం చాలామంది మరణించారు. అయితే సినీ ఇండస్ట్రీకి చెందిన చాలామంది కుటుంబీకులు ఆర్మీల్లో పని చేస్తున్నారు.

ప్రియాంక తల్లిదండ్రులు ఇద్దరూ భారత సైన్యంలో వైద్యులుగా పనిచేశారు. అనుష్క శర్మ తండ్రి కల్నల్ అజయ్ కుమార్ శర్మ, కార్గిల్ యుద్ధంలో పాల్గొన్నారు. అక్షయ్ కుమార్ తండ్రి హరి ఓం భాటియా ఆర్మీ అధికారిగా పని చేశారు.హీరోయిన్ లారా దత్తా తండ్రి వింగ్ కమాండర్ ఎల్.కె. దత్తా భారత వైమానిక దళంలో పనిచేశారు. సుష్మితా సేన్ తండ్రి వింగ్ కమాండర్ షుబీర్ సేన్ భారత వైమానిక దళంలో పనిచేశారు. ప్రీతి జింటా తండ్రి దుర్గానంద్ జింటా ఆర్మీ అధికారి.రకుల్ ప్రీత్ సింగ్ తండ్రి రాజేందర్ సింగ్ ఆర్మీ అధికారిగా పని చేశారు.గుల్ పనాగ్ తండ్రి లెఫ్టినెంట్ జనరల్ హర్చరణ్‌జిత్ సింగ్ పనాగ్, నేహా ధూపియా తండ్రి కమాండర్ ప్రదీప్ సింగ్ ధూపియా భారత నావికా దళంలో పనిచేశారు. అర్జున్ రాంపాల్ తాత బ్రిగేడియర్ గుర్దయాల్ సింగ్ ఆర్మీ అధికారిగా కొనసాగారు. అయితే ఓ బాలీవుడ్ హీరోయిన్ తండ్రి ఆర్మీలో పని చేస్తూ వీర మరణం పొందారు. ఆ హీరోయిన్ మరెవరో కాదు..నిమ్రత్ కౌర్. బాలీవుడ్ నటి నిమ్రత్ కౌర్ తండ్రి, మేజర్ భూపేందర్ సింగ్, భారత సైన్యంలో ఒక ధైర్యవంతుడైన అధికారి. ఆయన దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన విధానం నిజంగా హృదయ విదారకమైనది , స్ఫూర్తిదాయకమైనది.కాశ్మీర్‌లోని వెరినాగ్‌లో మేజర్ భూపేందర్ సింగ్ అక్కడ ఆర్మీ బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్‌లో ఇంజనీర్‌గా విధులు నిర్వర్తించేవారు. జనవరి 17, 1994న, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాదులు మేజర్ భూపేందర్ సింగ్‌ను ఆయన కార్యాలయం నుండి కిడ్నాప్ చేశారు. ఏడు రోజుల పాటు నిర్బంధించిన తర్వాత, వారు ఆయన్ని దారుణంగా హత్య చేశారు. ఉగ్రవాదులు కొందరు ఖైదీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు, కానీ దేశభక్తుడైన మేజర్ భూపేందర్ సింగ్ వారి డిమాండ్లకు తలొగ్గలేదు. తన కర్తవ్యానికి కట్టుబడి ఉంటూ, ఆయన తన ప్రాణాలను అర్పించారు. అప్పుడు ఆయన వయస్సు కేవలం 44 సంవత్సరాలు.నిమ్రత్ కౌర్ తన తండ్రి మరణ వార్త విని తీవ్రంగా కుంగిపోయారు. ఆమె తన తండ్రి భౌతికకాయాన్ని మొదటిసారి ఢిల్లీలో చూశారు. ఆ తర్వాత వారి కుటుంబం నోయిడాకు మారింది. మేజర్ భూపేందర్ సింగ్ యొక్క ధైర్యానికి ,దేశానికి చేసిన సేవకు గుర్తింపుగా, ఆయనకు మరణానంతరం అత్యున్నత గ్యాలంటరీ అవార్డులలో ఒకటైన శౌర్య చక్ర లభించింది. నిమ్రత్ కౌర్ తన తండ్రిని తలుచుకుంటూ తరచుగా గర్వంగా ఫీల్ అవుతారు. ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ, తన తండ్రి మరణం తన జీవితాన్ని శాశ్వతంగా మార్చిందని, అయితే హింస ఎప్పటికీ పరిష్కారం కాదని తాను నమ్ముతానని చెప్పారు. నిమ్రత్ కౌర్ ఒక గొప్ప నటిగానే స్ఫూర్తినిస్తున్నారు.

## హొంబలే 'మహావతార్ నరసింహ'.. రిలీజ్ డేట్ వచ్చేసింది



కేజీఎఫ్, సలార్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు అందించిన నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ కాస్త రూట్ మార్చి నిర్మించిన చిత్రం మహావతార్ నరసింహా అయితే ఇది పూర్తిగా యానిమేషన్ చిత్రం కావడం గమనార్హం.

ఇప్పటివరకు క్లాస్, మాస్ అంటూ భారీ బడ్జెట్ సినిమాలతో సౌత్ ఇండస్ట్రీని షేక్ చేస్తున్న హొంబలే ఫిలింస్ ఇప్పుడు మన సనాతన హిందూ పురాణ గాథలను రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు సిద్ధమైంది.ఈక్రమంలో మొదటి చాప్టర్‌గా విష్ణు ఉగ్రావతారం నరసింహస్వామి గాథను 'మహావతార్ నరసింహ'గా తెరకెక్కించారు. ఆరు నెలల క్రితం ఈ మూవీ మోషన్ పోస్టర్ వీడియోని రిలీజ్ చేయగా మంచి బజ్ క్రియేట్ చేసింది. ఆడియన్స్‌లో అంచనాలు సైతం క్రియేట్ చేశారు.అయితే తాజాగా ఈమూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ తాజాగా మరో వీడియో రిలీజ్ చేశారు. జూలై25 ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో మహావతార్ నరసింహా రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. తాజాగా విడుదల చేసిన గ్లిమ్ప్స్‌ను చూస్తే గూస్‌బమ్స్ వచ్చేలా తీర్చిదిద్దినట్లు అర్థమవుతోంది.

# లండన్‌లో రామ్‌చరణ్ మైనపు విగ్రహావిష్కరణ

లండన్‌లోని పేరొందిన మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ (%ఖుఎ ఎష్ఖుతీఖుఅ%) మైనపు విగ్రహం కొలువుదీరింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో రామ్ చరణ్‌తో పాటు భార్య ఉపాసన, తల్లిదండ్రులు చిరంజీవి - సురేఖ, కుమార్తె క్లీంకార పాల్గొన్నారు. ఈ చరణ్ మైనపు విగ్రహంలో

ఆయనతో పాటు తన పెంపుడు కుక్క రైమ్ కూడా ఉండటం విశేషం. ఇలా పెంపుడు జంతువుతో కలిసి ఉన్న మైనపు విగ్రహం కలిగిన రెండో సెలబ్రిటీ రామ్ చరణ్ కావడం విశేషం. తొలి స్థానం రాణి ఎలిజబెత్ దక్కించుకుంది.

ఈ వేడుకలో చరణ్ తన పెంపుడు కుక్క రైమ్‌తో కలిసి తమ మైనపు విగ్రహంతో ఫొటోలు దిగారు.

ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి.

త్వరలో ఈ ప్రతిమను సింగపూర్లోని మేడమ్ టుస్సాడ్స్‌కు తరలించనున్నారు. ఆ తర్వాత అది అక్కడే శాశ్వతంగా కొలువుదీరనుంది.



## విజయ్ మిల్టన్ దర్శకత్వంలో రాజ్‌తరుణ్



రాజ్‌తరుణ్ తమిళ పరిశ్రమలో కూడా అడుగుపెడుతున్నాడు. ఆదివారం రాజ్‌తరుణ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన నూతన చిత్రం విశేషాలను ప్రకటించారు. రాజ్ తరుణ్ కథానాయకుడిగా తమిళ, తెలుగు, భాషల్లో ద్విభాషా చిత్రంగా ఏకకాలంలో ఈ చిత్రం రూపొందనుంది. తమిళంలో టాప్ హీరోలు విజయ్, అజిత్ వంటి హీరోలు నటించిన చిత్రాలతో పాటు సుమారుగా నలభై మూడుకి పైగా సుప్రసిద్ధ చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేయడంతో పాటు విక్రమ్, విజయ్ ఆంటోని, శివరాజ్‌కుమార్‌లు నటించిన చిత్రాలతో పాటు గోలీసోడా, గోలీసోడా2, గోలీసోడా రైజింగ్, భైరాగి, కడుగు వంటి చిత్రాలతో దర్శకుడిగా కూడా తన ప్రతిభను నిరూపించుకున్న పాపులర్ సినిమాటోగ్రఫర్, దర్శకుడు విజయ్ మిల్టన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.రాజ్ తరుణ్‌ను కోలీవుడ్‌కు హీరోగా పరిచయం చేస్తున్నాడు. గోలీసోడా ఫ్రాంఛైజీలో భాగంగా రాజ్‌తరుణ్‌తో ఈ చిత్రాన్ని ఆయన తెరకెక్కించబోతున్నాడు. రఫ్‌నోట్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమా నిర్మాణం కానుంది. ఈ చిత్రంలో రాజ్ తరుణ్ పూర్తిగా కొత్త అవతార్‌లో ఆడియన్స్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చే విధంగా పూర్తి వైవిధ్యమపాత్రలో కనిపిస్తాడని, న్యూ షేడ్ యాక్షన్ ప్యాక్‌డ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం ఓ విభిన్నమైన కథతో, స్ట్రాంగ్ స్క్రీన్‌ప్లేతో ఉంటుందని, ఈ చిత్రంలో కోలీవుడ్‌లోకి రాజ్ తరుణ్ ఎంట్రీ ఎంతో గ్రాండ్‌గా, పవర్‌ఫుల్‌గా ఉంటుందని చెబుతున్నారు మేకర్స్.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861